మాయిల్ గత వారం రోజుల్లో మనోభావాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ f: fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
4-9-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 216 పేజీలు : 10+4 వెల : 6.50

వన్ ఎలక్షన్ కమిటీకి న్యాయశాఖ సిఫారసులు 5లో

అస్వస్థతతో ఆసుపత్రిలో చేరిన సోనియా



# 'జమిలి'పై గజిబిజి!

## 'ఒకే ఎన్నికలు' వస్తే సిఎం కెసిఆర్ వ్యూహంలో మార్పు తప్పదా?

కేంద్రం విధానంపై ముఖ్యమంత్రి ఆరా?

'అసెంబ్లీ' ఆలస్యమైతే పెరగనున్న ఖర్చు

జి-20 సమావేశాల తర్వాత స్పష్టతకు అవకాశం

'జమిలి' వెనుక పెద్ద కుట్ర ఉందన్న రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్3:** జమిలి ఎన్నికల అంశాన్ని కేంద్ర సర్కార్ సీరియస్‌గా తీసుకుంది. లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలని ప్రతిపాదించేందుకు సిద్దమైంది. కొద్దిరోజుల్లో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు మొదలుకానున్న నేపథ్యంలో 'ఒకే దేశం-ఒకే ఎన్నికలు'(జమిలి ఎన్నికలు) సాధాసాధ్యాల పరిశీలన నిమిత్తం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుత పరిస్థితుల్లో జమిలి ఎన్నికల అంశం దేశ రాజకీయాల్లోనే కాదు రాష్ట్ర రాజకీయ వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. వాస్తవానికి దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ కొత్తదేమీ కాదు. 1952 తొలి సాధారణ ఎన్నికలు మొదలుకొని,1967 వరకు లోక్‌సభకు,రాష్ట్రాల అసెంబ్లీకిలకు చాలా వరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. తర్వాత సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే ≫2

# మళ్లీ వర్షాలతో తెప్పరిల్లిన తెలుగు రాష్ట్రాలు

## బంగాళాఖాతంలో అల్పపీడనం

తెలంగాణలో 23 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

మరో రెండు రోజులు అధిక వర్షాలకు అవకాశం

హైదరాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, నల్లగొండ, వనపర్తి తదితర ప్రాంతాల్లో భారీగా నమోదైన వర్షపాతం



**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** గత కొన్ని రోజులుగా మండే ఎండలు, ఉక్కపోతతో ఇబ్బంది పడ్డ ప్రజలకు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం పుణ్యమా అని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలకు ఒక్కసారిగా ఉపశమనం లభించింది. ప్రధానంగా వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రస్తుతం పడుతున్న వర్షాలు నెర్రెలు తీసిన భూములకు, ఎండిపోతున్న వివిధ పంటలకు జీవం పోసినట్లయింది. శనివారం రాత్రి నుండి తెలంగాణతో పాటు, ఆంధ్రప్రదేశ్‌లో ఆకాశం మేఘావృతమై ఉంది. రెండు రాష్ట్రాల్లోనూ ఆదివారం తెల్లవారు జాము నుండి వివిధ జిల్లాల్లో వర్షం కురిసింది. ఎపిలోని విశాఖపట్నం, ఏలూరు, రాజమండ్రి తదితర జిల్లాల్లో వర్షం పడింది. హైదరాబాద్‌తో సహా తెలంగాణలోని రంగారెడ్డి, వికారాబాద్, నల్లగొండ, వనపర్తి, నారాయణ్‌పేట్, సూర్యాపేట్ తదితర జిల్లాల్లో ఆదివారం తెల్లవారు జాము నుండి ఒక భారీ వర్షం కురిసింది. అలాగే జగిత్యాల, నిర్మల్, హైదరాబాద్ తదితర జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో జోరుగా వర్షాలు పడ్డాయి. ఈ వర్షాలకు వాగులు, వంకల్లో నీరు చేరుతోంది. నిర్మల్ జిల్లాలో అయితే భారీగా కమ్ముకున్న కారుమబ్బులతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక, పట్టపగలే వాహనదారులు లైట్లు వేసుకుని ప్రయాణించారు.
జగిత్యాల జిల్లా వెల్గటూరు మండల కేంద్రంలో ఇళ్లలోకి వర్షపు, మురుగు నీరు చేరి ప్రజలు ≫2

# కెసిఆర్ నిర్లక్ష్యంతో స్తంభించిన రైల్వే పనులు

## కేంద్రం నిధులు విడుదల చేసినా సహకరించని రాష్ట్రం..

నిలిచిపోయిన 700 కి.మీ. పనులు

రాష్ట్రంలో 40 రైల్వే స్టేషన్ల అభివృద్ధికి రూ.2300కోట్లు విడుదల: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



ఆదివారం హైదరాబాద్‌లో మీడియాతో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కెసిఆర్ కుటుంబం సహకరించని కారణంగా తెలంగాణాలో ఇప్పటికే 700 కిలోమీరట్ల మేర పనులు నిలిచిపోయాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడి వెల్లడించారు. ఆదివారం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న నూతన రైల్వే ప్రాజెక్టులపై కవాడీగూడలోని సిజిఒ టవర్స్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో అభివృద్ధి ఆగకూడదన్న సంకల్పంతో కేంద్ర ప్రభుత్వమే భూసేకరణ మొదలుకుని ప్రాజెక్టు పూర్యేంత వరకు కావాల్సిన ఖర్చులు భరించేందుకు సిద్దమైందన్నారు. అందుకే రూ.83 వేల కోట్లతో మెగా డెవలప్‌మెంట్ ప్రాజెక్టు పనులకు పచ్చజెండా ఊపిందన్నారు. దేశ వ్యాప్తంగా ఈశాన్య రాష్ట్రాలు, హిమాలయ రాష్ట్రాలు మినహా మైదాన ప్రాంతాలలో అతి తక్కువ రైల్వే నెట్ వర్క్ ఉన్న రాష్ట్రం తెలంగాణ అన్నారు. స్వాతంత్ర్య వచ్చిన ఈ 75 సంవత్సరాలలో తెలంగాణ రైల్వే వ్యవస్థను అభివృద్ధి చేసే ప్రయత్నం చిత్తశుద్దితో, పూర్తిస్థాయిలో జరగలేదన్నారు. తెలంగాణలో పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. నరేంద్రమోడి ప్రభుత్వం తెలంగాణలో రహదారులకు సంబంధించిన మౌలిక వసతులకు పెద్ద పీట వేస్తూనే, రైల్వే వ్యవస్తను అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయించడంతో పాటుగా వెంటవెంటనే ప్రాజెక్టులను పూర్తిచేసేందుకు సంపూర్ణంగా కృషి చేస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ దిశగా అందచాల్సిన తమవంతు సహకారాన్ని అందించడం లేదన్నారు. 2022లో తెలంగాణ ప్రభుత్వం, నిర్లక్ష్యం సహాయ నిరాకరణ కారణంగా దాదాపు 700 కిలోమీటర్ల మేర రైల్వే పనులు నిలిచిపోయాయన్నారు. ప్రధానంగా ప్రభుత్వం అందించాల్సిన సహకారం, తన వంతు వాటా నిధులు, భూసేకరణలో పూర్తిగా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తుందన్నారు. కానీ మోడి ప్రభుత్వం మాత్రం ఈ విషయంలో వెనకడుగు వేయడం లేదన్నారు. 2014 ముందు యేడాదికి 17.4 కిలోమీటర్ల రైల్వే నిర్మాణం జరిగాయి. నరేంద్రమోడి బాధ్యతలు తీసుకున్న తరువాత 55కిలోమీటర్ల రైల్లే లైన్ నిర్మాణం జరుగుతుందన్నారు. తెలంగానలో 40 రైల్వే స్టేషన్ల ఆధునీకరణకు సంబంధించిన రైల్వే శాఖ ఆమోద ముద్ర వేసిందన్నారు. ఇందులో 21 స్టేషన్‌లకు ఆధునీకరణకు సంబంధించి ప్రధాని వర్చువల్ ఇప్పటికే శంకుస్థాపన చేశారన్నారు. 40 స్టేషన్‌లకు సంబంధించి రూ.2300కోట్లను విడుదల చేసిందన్నారు. అంతేకాకుండా తెలంగాణలో పెండింగ్ ప్రాజెక్టులకు కూడా పర్చజెండా ఊపారన్నారు. 15 కొత్త ప్రాజెక్టులకు న్యూలైన్ కోసం ఫైనల్ లోకేషన్ సర్వే(ఎఫ్ఎల్ఎస్)కు కేంద్ర ప్రభుత్వం ఒకే చెప్పింది. దీంతో పాటు 8 డబ్లింగ్ లైన్లకు, 3 ట్రిప్లింగ్ లైన్లు, 4క్వాడ్రప్లింగ్ లైన్లకు పచ్చజెండా ఊపింది. ఈమొత్తం ప్రాజెక్టులకు ఫైనల్ లోకేషన్ సర్వే కోసం నిధులు మంజూరు అయ్యాయి. సర్వే పూర్తవ్వగానే డిపిఆర్‌ల పనులు ప్రారంభిస్తారన్నారు. ఈ ఫైనల్ లోకేషన్ సర్వేలో 15 కొత్త ప్రాజెక్టులు, ≫2

# కాంగ్రెస్ జాబితాలో బిసిలకు పెద్దపీట

## పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్3:** తెలంగాణలో త్వరలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగుతోంది. ఈ క్రమంలోనే గాంధీభవన్‌లో ఆదివారం ప్రదేశ్ ఎన్నికల కమిటీ సమావేశమైంది. పిఏసీ చైర్మన్ రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఆశావాహుల వ్యక్తిగత పూర్తి సమాచారాన్ని పిఈసీ సభ్యులకు అందజేశారు. ఈ మేరకు పీఈసీ సభ్యులు దరాఖస్తులను స్క్రూట్నీ చేశారు. ఒక్కో నియోజకవర్గానికి మూడు పేర్లు చొప్పిన జాబితాను సిద్ధం చేసి, అందులో కీలకమైన అభ్యర్థి పేరు వద్ద టిక్ కొట్టినట్లు సమాచారం. ఇప్పటికే 25 నియోజకవర్గాల్లో అభ్యర్థులపై క్లారిటీ వచ్చింది. మిగతా 94 ననియోజకవర్గాల్లో అభ్యర్థుల ఎంపికపై కసరత్తు కొనసాగుతోంది. ఇక,సీఈసీ ఇచ్చే నివేదికను రేవంత్‌రెడ్డి... స్క్రీనింగ్ కమిటీ ముందు పెట్టనున్నారు. కాగా, సోమవారం నుంచి మూడు రోజుల పాటు సీఈసీ సభ్యులు, డిసిసి అధ్యక్షులు,పార్టీ సీనియర్లతో స్క్రినింగ్ కమిటీ చైర్మన్ మురళీధరన్, సభ్యులు విడివిడిగా చర్చలు జరుపనున్నారు. ఇదిలా ఉండగా, సీఈసీ ఎంపిక చేసిన అభ్యర్థుల జాబితాను సీల్డ్ కవర్‌లో స్క్రీనింగ్ కమిటీకి ≫2

# జోడోయాత్రకు యేడాది..

## అన్ని జిల్లాల్లో పాదయాత్రలకు కాంగ్రెస్ నిర్ణయం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** కాంగ్రెస్ పార్టీ ఎంపి రాహుల్‌గాంధీ నిర్వహించిన భారత్‌జోడోయాత్ర తొలివార్షికోత్సవం సందర్భంగా ఈనెల ఏడవ తేదీ గురువారం దేశవ్యాప్తంగా అన్ని జిల్లాకేంద్రాల్లోను ర్యాలీలు నిర్వహించాలనిహైకమాండ్ నిర్ణయించింది. రెండోవిడత జోడోయాత్రను ప్రారంభించనున్న తరుణంలో తొలిజోడోయాత్ర వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలని పార్టీ నిర్ణయించింది. మొదటి విడత యాత్రలో రాహుల్ విభిన్న రాష్ట్రాల్లోపర్యటించారు. సెప్టెంబరు ఏడవ తేదీన కన్యాకుమారినుంచి ప్రారంభించిన ఈ యాత్ర 4080కిలోమీటర్లు కొనసాగింది. 12 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలితప్రాంతాలమీదుగా 150 రోజులపాటు కొనసాగింది. అన్ని జిల్లాల్లోను పాదయాత్రలు నిర్వహించాలని హైకమాండ్‌నిర్ణయించిందని సంస్థాగత వ్యవహారాల కార్యదర్శి కెసి వేణుగోపాల్ తెలిపారు. సాయంత్రం ఐదు గంటలు, ఆరుగ ంటల ప్రాంతాల్లో అన్ని ≫7

'ఇండియా' కూటమిలో మరో

# నాలుగు కమిటీలు

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 3:** ప్రతిపక్ష పార్టీల మహాకూటమి ఇండియాకు మరికొన్ని నియామకాలు జరిగాయి. ఇప్పటికే 14 మంది సభ్యులతోకూడిన ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటుచేసిన ఇండియా కూటమి ఆదివారం తాజాగా మరికొందరి పేర్లను నియామకాలు చేసింది. ప్రచారకమిటీ, మీడియా వర్కింగ్ గ్రూప్, సోషల్‌మీడియా పర్యవేక్షణ గ్రూపు వంటి వాటికి నియామకాలు జరిపారు. ప్రచారకమిటీలో కాంగ్రెస్‌కు చెందిన గుర్‌దీప్‌సింగ్ సప్పాల్, జెడియుకు ≫7

# టీచర్ల బదలీలు ఆరంభం

## 1262 కొత్త దరఖాస్తులు

10 వేల మందికి పదోన్నతులు

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభమైంది. రాష్ట్రంలో కొత్తగా ఆదివారం సాయంత్రం వరకు 1262 మంది బదలీల కోసం దరఖాస్తు చేసుకోగా.. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారిలో 27,929 మంది ఎడిట్ ఆప్షన్‌ను వినియోగించుకున్నట్లు పాఠశాల విద్య శాఖ అధికారులు ప్రకటించారు. రాష్ట్రంలో 9,979 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు లభించే అవకాశం ఉంది. అలాగే సుమారు 60వేల మంది ఉపాధ్యాయులు బదలీలు పొందనున్నారు. అయితే ఇప్పటికే వీటికి సంబంధించిన దరఖాస్తుల ప్రక్రియను ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి మాసంలోనే తీసుకున్నప్పటికీ ఉపాధ్యాయ సంఘాల నేతలకు అదనపు పాయింట్లు కేటాయించడంపై కోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో ప్రక్రియ నిలిచిపోయింది. కొద్ది రోజుల క్రితం హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల నేపథ్యంలో ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల ప్రక్రియ ఆదివారం నుంచి ప్రారంభమైంది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను పాఠశాల విద్య శాఖ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. హైకోర్టు ఉపాధ్యాయ సంఘాల నేతలకు అదనపు పాయింట్లు ఇవ్వొద్దని నిర్ధారించిన నేపథ్యంలో కొత్తగా దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. అయితే ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారికి ఎడిట్ చేసుకుంటే సరిపోతుందని.. ఇపుడు అదనంగా అవకాశం వచ్చిన వారు మాత్రమే కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు మార్గదర్శకాల్లో స్పష్టం చేశారు. 6, 7 తేదిల్లో ఆన్‌లైన్ అప్లికేషన్ కాపీలను డీఈవో కార్యాలయంలో ఇవ్వాల్సి ఉంటుంది.8, 9 తేదిల్లో దరఖాస్తు చేసిన వారి పేర్ల జాబితాను ప్రకటిస్తారు. ఈ నెల 10, 11 తేదిల్లో అభ్యంతరాలను స్వీకరిస్తారు. 12, 13 తేదిల్లో సీనియారిటీ జాబితాను ప్రకటిస్తారు.14న ఎడిట్ ఆప్షన్‌ను కల్పించారు. సెప్టెంబర్ 15న ఆన్‌లైన్‌లో ప్రధానోపాధ్యాయుల బదలీలు జరుపుతారు. గతంలో బదలీలకు అవకాశం కల్పించినపుడు 59వేలకుపైగా దరఖాస్తులు వచ్చాయి. కోర్టు మధ్యంతర తీర్పు నేపథ్యంలో అదనంగా మరో 15వేల మంది కొత్తగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని అధికారులు ≫2




ఆదివారం బట్టి విక్రమార్కను శాలువాతో సత్కరించిన తుమ్మల

# తుమ్మలతో భట్టి భేటీ

## కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానం

**దమ్మపేటరూరల్,సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ రాజకీయాలలో మార్పులు చేర్పులు సర్వసాధారణంగా మారిన ఈ రోజుల్లో తాజా గాగత కొన్నిరోజులుగా హాట్ టాపిక్ గా మారింది తుమ్మల రాజకీయ భవిష్యత్తు. ఇప్పటివరకు తిరుగులేని మహా రాజకీయ యోధుడుగా ఉన్న తుమ్మలకు ఆయన ఉన్న పార్టీ బిఆర్ఎస్ లో టిక్కెట్ కేటాయించకపోవడం నుండి తన అనుచర వర్గాలు, అనూహ్యయులు గందరగోళంలో పడ్డ సంగతి పాఠకులకు తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తుమ్మల రాజకీయ ప్రస్థానం గురించి అంతర్మథనంలో పడ్డారు. హైదరాబాద్ నుండి ఖమ్మంకు వచ్చిన తుమ్మలకు గత కొన్ని రోజుల క్రితం అభిమానులు సందడి చేశారు. ఆ క్రమంలో ఎక్కడా కూడా బిఆర్ఎస్ జెండాలు గానీ, కేసీఆర్ ఫ్లెక్సీలు గానీ కానరావకపోవడంతో అక్కడే తుమ్మల రాజకీయ రూటు మార్చారనే వార్తలు దావానంలా వ్యాపించాయి. అటు తర్వాత తుమ్మల ప్రసంగంలో కూడా కనిపించిన భావోద్వేగం పలువురి తుమ్మల అభిమానులను కలవర పరిచింది. నాటినుండి నేటి వరకు మండలంలో ఉన్న తుమ్మల స్వగృహం గండుగులపల్లికి అథిరథ మహారథులు క్యూలు కడుతున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ పెద్దలు తుమ్మల వైపు చూస్తున్నారని మండలంలో చర్చలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ లోని తుమ్మల నివాసంలో ఆగష్టులో కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బేటీ కావడంతో బిఆర్ఎస్ కు కంటి మీద కునుకులేకుండా పోయిందనే చర్చలు వినిపిస్తున్నాయి. అటుపిమ్మట కాంగ్రెస్ రాష్ట్ర ప్రచారకమిటీ కో కన్వీనర్, మాజీ యంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం లోని తుమ్మల నివాసంలో కలిసి కాంగ్రెస్ ≫2




# 2 రోజుల ముందే ప్రజ్ఞాన్‌కు విశ్రాంతి

14 రోజుల తర్వాత మళ్లీ పరిశోధనలోకి

ఇప్పుడు ఇస్రో దృష్టి పూర్తిగా 'ఆదిత్య'పైనే

చంద్రుని దక్షిణ ధ్రువంపై బిలాలు, చిన్నచిన్న కొండలను సైతం గుర్తించిన రోవర్

**శ్రీహారికోట (తడ), సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** అంతరిక్షంలో భారత్ ఇప్పుడు రెండు పరిశోధనలు చేస్తోంది. ఒకటి చంద్రునిపై ప్రజ్ఞాన్ రోవర్, రెండు సూర్యుని వైపు దూసుకెళుతున్న ఆదిత్య ఎల్1. ఒకేసారి రెండు గ్రహాల మీద పరిశోధనలు చేస్తున్న ఇస్రో శాస్త్రవేత్తలు అలుపెరగని సాహసం చేస్తున్నారు. భూకేంద్రాలకు తీరిక లేకుండా పోయింది. ఇక్కడ రాకెట్లు, ఉపగ్రహాల తయారీ కన్నా అంతరిక్షానికి పంపించిన గ్రహాల అన్వేషణలో విరామం లేని ఉపగ్రహాల నియంత్రణకు శాస్త్రవేత్తలు నడుంకట్టారు. ఈ నేపథ్యంలో శనివారం ఆదిత్య ఎల్1 సూర్యుడి కక్ష్య వైపు ఖచ్చితంగా వెళతానని అంతరిక్ష ≫2



## ఆదిత్య ఎల్1 మొదటి రైజింగ్ ఆపరేషన్ సక్సెస్

**శ్రీహారికోట (తడ), సెప్టెంబర్ 3 ప్రభాత వార్త:** శ్రీహరికోట నుంచి శనివారం ప్రయోగించిన ఆదిత్య ఎల్1 మొదటి రైజింగ్ ఆపరేషన్ ఆదివారం విజయవంతంగా నిర్వహించారు. బెంగళూరులోని ఇస్ట్రాక్ కేంద్రం నుంచి శాస్త్రవేత్తలు ఆదిత్య ≫2

# ప్రేమోన్మాది ఘాతుకం

అక్క, తమ్ముడిపై దాడి

మరణించిన తమ్ముడు 3లో



జమ్మూలోని 'తల్ సేన క్యాంపు'లో గన్ ట్రైనింగ్ తీసుకుంటున్న ఎన్‌సిసి కేడెట్లు

# తెప్పరిల్లిన తెలుగు రాష్ట్రాలు

≫ అవస్థలు పడ్డారు. పెద్దపల్లి జిల్లాలోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాల్లో వర్షం దంచి కొట్టింది. వరద నీరు భారీగా చేరి మంథని బస్‌స్టాండ్ స్విమ్మింగ్ పూల్‌ని తలపిస్తోంది. మంచిర్యాలలోని వెల్గటూర్ సొసైటీ కార్యాలయం ముందు చెట్టు విరిగి పడటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రంగారెడ్డి జిల్లా మణికొండ, పుప్పాలగూడ, నార్సింగి, గండిపేట్, బండ్లగూడలో భారీ వర్షం పడింది. నార్సింగ్‌లో భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. నార్సింగ్ మున్సిపాల్టీ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఇండ్లలోకి వరద నీరు చేరింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షం, ఈదురు గాలలుకు జనగామ హన్మకొండ రహదారికి ఇరువైపుల ఉన్న చెట్లు కూలిపోయాయి. విద్యుత్ వైర్లపై చెట్లు పడటంతో జనగామలో రాత్రి నుండి పలు కాలనీల్లో విద్యుత్ నిలిచిపోయింది. ఉమ్మడి మెదక్ జిల్లాలో అర్థరాత్రి నుండి భారీ వర్షం పడుతోంది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలతో గంటల వ్యవధిలోనే వాగులు, వంకలు పొంగిపొర్లాయి. ఇక హైదరాబాద్‌లోని షేక్‌పేట్, మణికొండ, రాయదుర్గం, గచ్చిబౌలి, మాదాపూర్, హైటెక్‌సిటీ, సికింద్రాబాద్, విద్యానగర్ తదితర ప్రాంతాల్లో ఒక మోస్తరు వర్షాలు కురిశాయి. గడచిన 24 గంటల్లో రాష్ట్రంలోనే అత్యధికంగా వికారాబాద్ జిల్లాలో 55.9 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. అలాగే మహబూబ్‌నగర్‌లో 55.5 మిల్లీ మీటర్లు, వనపర్తిలో 49.9 మిల్లీ మీటర్లు, నల్లగొండలో 46 మిల్లీ మీటర్లు,నారాయణ్‌పేట్‌లో 35.5 మిల్లీ మీటర్లు, సూర్యాపేట్‌లో 24.2 మిల్లీ మీటర్లు, నాగర్‌కర్నూల్‌లో 337.9 మిల్లీ మీటర్లు, రంగారెడ్డిలో 35.5 మిల్లీ మీటర్లు, హైదరాబాద్‌లో 26.8 మిల్లీ మీటర్లు, కరీంనగర్‌లో 17,3 మిల్లీ మీటర్లు, జగిత్యాలలో 20.9 మిల్లీ మీటర్లు, నిర్మల్ జిల్లాలో 21.9 మిల్లీ మీటర్ల వర్షపాతం రికార్డయింది. మిగిలిన జిల్లాల్లో చెదురుమదురు నుండి ఒక మోస్తరు వర్షాలు పడ్డాయి.

**బంగాళాఖాతంలో నేడు అల్పపీడనం**

కాగా ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తన ప్రభావంతో సోమవారం అల్పపీడనం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది. దీని ప్రభావంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రెండు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇప్పటికే ఈశాన్య బంగాళాఖాతంలో ఒక ఆవర్తనం కేంద్రీకృతమైం ఉంది. విదర్భ నుండి అంతర్గత కర్నాటక వరకూ ఒక ద్రోణి కొనసాగుతోంది. ముఖ్యంగా ఉత్తర, దక్షిణ తెలంగాణలో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు పడే వీలుందని పేర్కొంది. ఈ నెల 4, 5 తేదీల్లో అతి భారీ వర్షాలకు అవకాశం ఉందని స్పష్టం చేసింది. అంతేకాకుండా గంటకు 30 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే వీలుందని తెలిపింది. అల్పపీడనం నేపథ్యంలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వివిధ జిల్లాలకు హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ప్రజలంతా అప్రమతంగా ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో తెలంగాణలోని 23 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది.

# టీచర్ల బదలీలు ఆరంభం

≫ అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం పాఠశాల విద్య శాఖలో 1.03 లక్షల మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వారిలో సుమారు 60వేల మందికి బదలీలు జరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. 1947 మంది స్కూల్ అసిస్టెంట్స్‌కి గెజిటెడ్ హెడ్మాష్టర్లుగా, 2,162 మందికి ఎస్‌జీటీలకు ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులుగా, 5,870 మంది ఎస్‌జీటీలకు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు లభించే అవకాశం ఉంటుందని పాఠశాల విద్య శాఖ అధికారులు తెలిపారు. మొత్తంగా 9,979 మందికి పదోన్నతులు లభించనున్నాయి.

# రైజింగ్ ఆపరేషన్ సక్సెస్

≫ ఎల్1ను నియంత్రిస్తున్నారు. సూర్య పరిశోధనల కోసం సుమారు 125 రోజుల సుదీర్ఘ ప్రయాణం చేసే ఆదిత్య ఎల్1ను కనీసం ఐదుసార్లు భూకక్ష్యను పెంచుతూ ఈ ఆపరేషన్లు నిర్వహిస్తారు. ఆదివారం భూమికి దగ్గర దూరం 245 కిలోమీటర్లు, భూమికి ఎక్కువ దూరం 22 వేల 459 కిలోమీటర్ల కక్ష్యలో ఉపగ్రహం తిరుగుతోందని శాస్త్రవేత్తలు తెలిపారు. ప్రస్తుతం అది ఆరోగ్యంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ 5న మధ్యాహ్నం 3 గంటలకు మరోసారి ఈ ఎర్త్ బౌండ్ ఆపరేషన్ నిర్వహిస్తామన్నారు.

# కాంగ్రెస్ జాబితాలో బిసిలకు పెద్దపీట

≫ అందజేస్తామని,మూడు రోజుల పాటు స్క్రీనింగ్ కమిటీ హైదరాబాద్‌లోనే ఉంటుంని తెలిపారు. వీలైనంత త్వరలో మొదటి విడత జాబితాను విడుదల చేసేందుకు కసరత్తు చేస్తున్నామని, కేంద్ర ఎన్నికల కమిటీ ప్రకటించే జాబితానే ఫైనల్ అవుతుందని తెలిపారు. అభ్యర్థుల ఎంపిక పూర్తి పారదర్శకంగా జరుగుతుందని, అద్యక్షుడిగా ఉన్న నాకు కూడా సమాచారం ఉండదన్నారు. ఈసారి అభ్యర్థులలో బీసీ సామాజిక వర్గానికి పెద్దపీట వేయబోతున్నామని, అభ్యర్థుల ఎంపికలో ఎవ్వరూ అపోహాలకు గురి కావాల్సిన అవసరం లేదన్నారు. కాగా, ఎలక్షన్ కమిటీ సమావేశానికి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే సీతక్క, మాజీ మంత్రి గీతారెడ్డి హాజరు కాలేదు.

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:03/09/23

DAY - SINGAM SERIES Dr No:202
1st Prize Rs.100000/- 422174
2nd Prize Rs.7000/- 73936
3rd Prize Rs.3500/-
06494 14964 34823 40880 63427
76235 82214 82393 88976 90621
4th Prize Rs.200/-
1209 2860 4789 5253 5644 5751 7823
7977 9007 9353
5th Prize Rs.100/-
1138 2254 3085 4323 5270 5849 6339
7462 8365 8393
6th Prize Rs.50/-
0190 1561 2776 4224 5773 8103 9063
0462 1675 2787 4275 5871 8105 9098
0602 1820 2866 4367 5991 8188 9404
0609 1867 3139 4585 6024 8262 9416
0626 1879 3189 4740 6081 8285 9456
0786 2060 3206 4869 6285 8417 9557
0858 2196 3287 4887 6325 8427 9620
0988 2238 3288 4898 6397 8564 9839
1003 2302 3422 4901 7039 8652 9841
1077 2374 3710 5148 7463 8666 9920
1083 2387 3724 5199 7626 8805
1091 2427 3960 5331 7634 8831
1160 2595 4017 5475 7695 8882
1183 2669 4121 5659 7757 8933
1550 2708 4141 5747 7909 9022

DAY - KUIL SERIES Dr No:202
1st Prize Rs.100000/- 756860
2nd Prize Rs.7000/- 16511
3rd Prize Rs.3500/-
00646 06616 07683 18166 28209
38095 73411 87375 95742 97583
4th Prize Rs.200/-
0900 1252 2175 3424 5173 5245 6002
6416 7937 8818
5th Prize Rs.100/-
1195 2352 2618 3602 3905 4728 5240
5248 5734 9139
6th Prize Rs.50/-
0072 1965 3277 4403 5482 6811 8692
0110 2029 3315 4596 5662 6907 9057
0588 2577 3333 4803 5787 6929 9165
0772 2639 3537 4938 5825 7114 9218
0802 2701 3587 5058 5863 7212 9296
0888 2714 3596 5099 6069 7286 9300
1121 2822 3669 5159 6086 7301 9368
1396 2868 3855 5263 6379 7503 9463
1404 2893 3890 5294 6429 7549 9684
1496 2934 4037 5328 6518 7765 9985
1506 3085 4081 5357 6575 8022
1510 3163 4105 5368 6624 8094
1545 3184 4200 5403 6640 8395
1771 3199 4352 5466 6791 8487
1797 3233 4392 5470 6800 8507

**ROSA DEAR SILVER SUNDAY**
DrawDate on:03/09/23

DAY - ROSA SERIES Dr No:202
1st Prize Rs.100000/- 287996
2nd Prize Rs.7000/- 86486
3rd Prize Rs.3500/-
02015 04274 34832 41372 58810
64797 68257 69820 72110 95973
4th Prize Rs.200/-
1168 1402 1594 1700 2627 5180 6274
6316 9039 9049
5th Prize Rs.100/-
1439 2701 2931 3550 5052 5906 7753
8360 9495 9869
6th Prize Rs.50/-
0110 1581 2886 4722 5920 7503 8499
0163 1618 3157 4762 5965 7667 8547
0206 1688 3215 4799 6066 7676 8616
0220 1787 3601 4859 6156 7698 8693
0270 1796 3780 5068 6278 7806 9020
0278 1990 3785 5151 6295 7862 9308
0486 1994 3914 5167 6331 7883 9373
0514 2029 4061 5283 6485 7999 9425
0593 2168 4188 5296 6621 8031 9935
0741 2197 4256 5416 6721 8095 9999
0890 2272 4290 5420 7085 8207
1114 2315 4386 5424 7139 8220
1123 2444 4503 5438 7217 8324
1170 2472 4563 5727 7488 8327
1398 2871 4709 5899 7498 8404

DAY - DEAR SERIES Dr No:202
1st Prize Rs.100000/- 173231
2nd Prize Rs.7000/- 67217
3rd Prize Rs.3500/-
01912 14271 67474 70997 73606
78782 89523 89890 93440 94914
4th Prize Rs.200/-
0564 2072 2195 2207 3041 3531 4835
5754 6538 9269
5th Prize Rs.100/-
2505 4927 5723 5763 6218 6364 6798
7535 7726 7791
6th Prize Rs.50/-
0075 1761 3298 4417 5735 7271 8843
0132 1796 3325 4526 5948 7299 9078
0329 1824 3332 4742 5955 7327 9359
0551 1834 3623 4747 6238 7404 9618
0580 1939 3669 4875 6413 7533 9718
0583 2276 3767 4921 6484 7806 9799
0690 2316 3801 4943 6591 8245 9808
0849 2509 3810 4970 6657 8247 9874
0885 2646 3912 5022 6675 8265 9957
1017 2840 4054 5183 6812 8590 9985
1149 2981 4159 5224 6831 8685
1189 3051 4170 5441 6872 8717
1505 3123 4311 5468 6917 8751
1563 3248 4367 5598 7092 8799
1753 3273 4410 5712 7099 8837

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:03/09/23

DAY - THANGAM SERIES Dr No:202
1st Prize Rs.100000/- 942399
2nd Prize Rs.7000/- 35792
3rd Prize Rs.3500/-
02868 18447 20698 24237 27188
63885 69032 86189 87018 92205
4th Prize Rs.200/-
1323 1918 2148 2162 2432 2448 5038
5737 7081 8837
5th Prize Rs.100/-
0350 0653 1188 1955 3269 4179 4227
5278 6492 9736
6th Prize Rs.50/-
0126 1855 3200 4973 6217 8207 9346
0205 1897 3382 5431 6356 8275 9354
0387 1967 3494 5461 6727 8285 9390
0562 2135 3534 5580 6730 8348 9445
0700 2247 3610 5633 6819 8445 9524
0705 2333 3831 5636 6842 8460 9577
0799 2474 3901 5745 6955 8524 9585
0843 2558 4372 5761 7497 8527 9819
0917 2606 4394 5768 7592 8561 9956
1100 2716 4697 5839 7600 8640 9980
1117 2897 4707 5848 7604 8661
1211 2901 4718 5945 7680 8715
1411 2926 4724 6078 7725 8750
1683 3046 4823 6135 7824 8833
1723 3120 4848 6198 8081 8919

DAY - VAIRAM SERIES Dr No:61
1st Prize Rs.50000/- 371812
2nd Prize Rs.7000/- 20383
3rd Prize Rs.3500/-
01750 17290 17459 26503 31769
36526 65657 80109 80511 88471
4th Prize Rs.200/-
0531 0987 2680 2905 3365 5848 6236
7217 8014 9198
5th Prize Rs.100/-
0260 1460 1793 4447 7416 7899 8669
8886 9482 9528
6th Prize Rs.50/-
0068 1530 2582 4276 5615 7365 9209
0108 1561 2872 4321 5703 7510 9326
0203 1682 3025 4357 5756 7674 9426
0485 1801 3356 4423 5812 7690 9427
0547 1846 3368 4457 5945 7741 9829
0704 1894 3441 4676 6002 8118 9943
0918 1917 3541 4677 6007 8145 9949
1064 2018 3641 4683 6260 8159 9956
1097 2112 3662 4732 6272 8253 9984
1295 2209 3759 4764 6324 8344 9988
1322 2293 3793 4806 6543 8354
1409 2358 3925 5126 6576 8386
1419 2389 3932 5169 6783 8406
1463 2426 3998 5217 6941 8670
1510 2555 4018 5268 7190 8963

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:03/09/23

DAY - NALLANERAM SERIES Dr No:202
1st Prize Rs.50000/- 618743
2nd Prize Rs.7000/- 35888
3rd Prize Rs.3500/-
01273 06279 07429 25568 27056
43689 56017 67364 71465 98895
4th Prize Rs.200/-
2308 2329 3275 3491 4886 6745 7511
7720 7809 9505
5th Prize Rs.100/-
0467 1658 2062 4977 6132 6474 6651
8179 8773 9017
6th Prize Rs.50/-
0080 1879 3314 4433 5582 6991 8613
0279 1885 3390 4469 5726 7068 8818
0284 1888 3434 4475 5926 7090 8881
0288 1897 3472 4519 6225 7110 9033
0686 1978 3663 4688 6322 7353 9135
0877 1996 3696 4696 6329 7465 9290
1081 2115 3844 4705 6353 7533 9327
1089 2169 3845 4710 6462 7541 9419
1112 2596 3976 5118 6510 7593 9534
1208 2655 4031 5274 6562 7700 9585
1227 2660 4110 5279 6570 7708
1358 2798 4112 5409 6634 7867
1383 3033 4136 5423 6644 7977
1616 3183 4189 5453 6889 8021
1713 3262 4299 5535 6971 8482

DAY - MANI SERIES Dr No:61
1st Prize Rs.50000/- 514835
2nd Prize Rs.7000/- 19178
3rd Prize Rs.3500/-
06493 15328 25173 30669 34548
36696 40578 42400 52639 53089
4th Prize Rs.200/-
1024 2812 4745 4887 4944 7177 7780
8964 9550 9663
5th Prize Rs.100/-
2336 4190 4642 4871 5254 6720 6825
7008 7465 7906
6th Prize Rs.50/-
0127 1290 2588 3941 5652 6974 8775
0346 1301 2621 3963 5705 7296 9102
0354 1432 2752 4284 5790 7300 9159
0420 1504 2772 4444 6052 7326 9197
0487 1832 2854 4636 6181 7369 9229
0523 1895 3006 4667 6205 7430 9285
0615 2035 3032 4736 6289 7833 9725
0628 2051 3154 5229 6460 7839 9878
0755 2057 3449 5240 6540 7909 9923
0764 2149 3491 5244 6549 8133 9930
0816 2167 3512 5284 6680 8296
0845 2277 3764 5321 6692 8342
0934 2357 3810 5331 6813 8365
1148 2563 3853 5460 6828 8429
1247 2581 3882 5584 6888 8719

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:03/09/23

DAY - KUMARAN SERIES Dr No:202
1st Prize Rs.50000/- 826607
2nd Prize Rs.7000/- 49310
3rd Prize Rs.3500/-
26493 30236 36899 48011 48164
54476 65686 77835 87183 94410
4th Prize Rs.200/-
2797 2921 3606 4127 4361 4880 5516
5849 8713 9218
5th Prize Rs.100/-
1270 5173 6091 7354 7373 7606 7643
7797 8238 9539
6th Prize Rs.50/-
0114 1563 3280 4885 6250 7520 8862
0306 1739 3351 4904 6327 7861 8873
0362 1850 3399 4910 6426 7933 8948
0396 1909 3429 4990 6458 8031 9483
0431 1979 3430 5061 6595 8064 9573
0516 2127 3650 5068 6596 8101 9603
0518 2384 3976 5121 6623 8182 9657
0670 2403 3997 5146 6761 8287 9750
0686 2404 4285 5255 6840 8329 9776
0855 2617 4374 5264 7063 8365 9876
0888 2934 4586 5510 7154 8375
1039 2941 4627 5609 7237 8380
1343 3056 4638 5651 7274 8406
1450 3185 4678 6028 7393 8533
1474 3244 4742 6036 7486 8539

DAY - VISHNU SERIES Dr No:202
1st Prize Rs.50000/- 543515
2nd Prize Rs.7000/- 72437
3rd Prize Rs.3500/-
29977 39352 45150 62950 66958
70503 82237 93078 99022 99753
4th Prize Rs.200/-
0027 2906 5122 5223 6289 7091 7565
8483 9419 9602
5th Prize Rs.100/-
0823 1131 1558 3402 3605 4827 5267
6043 6883 9611
6th Prize Rs.50/-
0158 1723 2976 5337 6218 7559 8937
0323 1809 3056 5353 6250 7695 9070
0364 1961 3172 5406 6420 7741 9126
0489 2205 3369 5516 6460 7873 9183
0566 2259 3680 5625 6501 7885 9255
0660 2304 4113 5632 6582 7964 9350
0972 2368 4129 5709 6693 7973 9356
0983 2463 4172 5813 6807 7983 9535
1054 2533 4377 5827 6831 8163 9637
1130 2548 4387 5843 6914 8351 9778
1428 2686 4419 5902 6988 8490
1451 2723 4423 6087 7008 8557
1587 2825 4633 6091 7203 8687
1606 2864 5031 6143 7409 8789
1695 2870 5125 6207 7533 8885

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:03/09/23

SWARNALAXMI SERIES Dr No:202
1st Prize Rs.50000/- 859616
2nd Prize Rs.7000/- 61231
3rd Prize Rs.3500/-
15332 15843 26525 37202 48109
59424 61709 72925 83632 94707
4th Prize Rs.200/-
0252 0679 1180 3550 4990 6181 6342
7711 8922 9876
5th Prize Rs.100/-
0669 1644 1893 2242 2484 5782 7298
8951 9224 9738
6th Prize Rs.50/-
0074 1397 2628 4342 6387 8010 9320
0206 1487 2831 4583 6732 8030 9344
0240 1613 2916 4685 6736 8051 9404
0357 1714 2938 4724 6759 8059 9405
0407 1778 2947 4947 7061 8189 9595
0759 1858 2980 5010 7199 8236 9599
0779 1879 3131 5116 7201 8240 9609
0784 1897 3217 5167 7737 8448 9649
0787 2024 3402 5223 7827 8450 9701
0930 2098 3660 5401 7853 8779 9985
0969 2182 3792 5776 7855 8820
1019 2351 3886 5811 7883 8890
1098 2394 4058 6116 7900 8950
1171 2457 4106 6187 7940 9185
1268 2574 4283 6239 7947 9202

DAY - LION SERIES Dr No:61
1st Prize Rs.50000/- 214994
2nd Prize Rs.7000/- 82610
3rd Prize Rs.3500/-
14228 25381 36746 47720 58266
69741 69822 71648 93218 93979
4th Prize Rs.200/-
0375 2684 3899 3921 4992 5989 6273
6582 6689 7936
5th Prize Rs.100/-
0913 2729 3600 4399 4639 5252 5502
7556 7710 8377
6th Prize Rs.50/-
0071 0938 2523 4669 6123 7427 8624
0109 0996 2880 4760 6138 7456 8665
0135 1076 3025 4765 6278 7512 8716
0269 1191 3035 4836 6383 7531 8856
0271 1360 3057 4904 6426 7651 8941
0398 1496 3293 4943 6499 7681 9048
0464 1555 3313 5333 6698 7737 9064
0478 1797 3360 5336 6736 7934 9311
0513 1853 3533 5348 6765 7962 9736
0612 1880 3736 5588 6826 8076 9990
0719 1905 4255 5650 6840 8226
0849 2119 4316 5741 6985 8329
0877 2320 4380 5890 7267 8388
0897 2429 4404 5972 7331 8549
0931 2457 4549 6109 7422 8562

# 2 రోజుల ముందే ప్రజ్ఞాన్‌కు విశ్రాంతి

≫ కక్ష్యలోకి ప్రవేశించింది. ఆ తర్వాత కొన్ని గంటలకు చంద్రునిపై తిరుగాడుతున్న ప్రజ్ఞాన్ రోవర్‌ను నిద్రావస్థలో పెట్టేశారు. ఇది ఒక సాహసోపేతమైన పరిణామం. వాస్తవానికి గత నెల 23న చంద్రుని దక్షిణ ధ్రువంపై దిగిన చంద్రయాన్-3లోని విక్రమ్ ల్యాండర్, ల్యాండర్ నుంచి దిగిన ప్రజ్ఞాన్ రోవర్‌లు మరో రెండురోజుల పాటు పనిచేయాల్సి ఉంది. అయితే ముందుగానే శాస్త్రవేత్తలు వీటి పనితీరును ప్రస్తుతానికి నిలిపేశారు. ఒకవిధంగా ఇది ప్రపంచ అంతరిక్ష శాస్త్రవేత్తలు కూడా ఊహించని పరిణామం. ఇస్రో ఈ విధంగా ఎందుకు చేసిందంటే రెండు రోజులు విక్రమ్, ప్రజ్ఞాన్‌లు పనిచేయకుండా నిద్రావస్థలో ఉంటాయి. ఆ సమయంలో కొన్ని కీలక పరికరాలకు విద్యుత్ అందుతూనే ఉంటుంది. అనంతరం 14 రోజులు సూర్య కిరణాలు జాబిల్లిపై ప్రసరించే అవకాశం లేదు. మళ్లీ చంద్రుని మీద కిరణాలు ప్రసరించే సమయానికి ప్రస్తుతం సౌర విద్యుత్‌ను తీసుకొని ఉన్న మన విక్రమ్, ప్రజ్ఞాన్‌లు నిద్రావస్థ నుంచి మేల్కొనే అవకాశం లేకపోలేదు. అలాకాకుండా మరో రెండురోజులు సూర్యరశ్మిని తీసుకొని పనిచేసి ఉంటే ఇవి పూర్తిగా నిర్జీవమైపోయి వాటి పరిశోధన శాశ్వతంగా నిలిచిపోవడం ఖాయం. మన శాస్త్రవేత్తలు కూడా మొదటి నుంచి చంద్రుని మీద ఒక లూనార్ డే అంటే 14 రోజుల పాటు మాత్రమే పరిశోధనలు ఉంటాయని చెప్తూనే ఉన్నారు. ప్రస్తుతం ముందుగా వీటిని నిద్రబుచ్చినంత మాత్రాన తిరిగి పనిచేయకపోయినా వచ్చే నష్టం ఏమీ లేదని ఇప్పటికే జాబిల్లి దక్షిణ ధ్రువంపై ఎవరూ చేయని పరిశోధన మన ప్రజ్ఞాన్ రోవర్ చేసిందని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. చంద్రుని ఉపరితలంపై ఉన్న బిలాలు, చిన్న చిన్న కొండల్లాంటి ప్రాంతాలను గుర్తించడంతో పాటు అత్యంత ముఖ్యమైన రసాయనాల ఉనికిని కూడా ప్రజ్ఞాన్ రోవర్ పరిశోధన చేసి విక్రమ్ ల్యాండర్‌కు అందించింది. విక్రమ్ ల్యాండర్ ఇస్రో కేంద్రాలకు ఎప్పటికప్పుడు ఈ సమాచారం పంపించింది. అక్కడ ఉన్న రసాయనాలు ఎంతో విలువైనవని, భవిష్యత్‌లో వాటిని భూమిని చేర్చగలిగితే అనంతమైన విద్యుత్ సరఫరా వంటివి ప్రపంచానికి అందుతాయని ఇప్పటికే శాస్త్రవేత్తలు అంచనా వేశారు.

**ఆదిత్య ఎల్1 పరిశోధనకు అడ్డులేకుండా...**

ఇస్రో భూకేంద్రాలు ముఖ్యంగా బెంగళూరులోని ఇస్ట్రాక్ వంటి కేంద్రం అంతరిక్షంలో ఉపగ్రహ ప్రయాణాన్ని ఎప్పటికప్పుడు నియంత్రిస్తుంటాయి. ప్రస్తుతం ఆదిత్య ఎల్1ను సూర్యుడి వైపు లాగ్రాంజ్ ఎల్1 పాయింట్‌కు పంపించాల్సి ఉంది. మరో రెండురోజులు చంద్రయాన్-3లోని ల్యాండర్, రోవర్‌లు చంద్రునిపై పరిశోధనలు చేస్తే వాటిని కూడా గమనించాల్సి ఉంటుంది. ఈ కన్ఫ్యూజన్ లేకుండా ఆ రెండింటిని నిద్రావస్థలో పడేశారు. ఇది కూడా ఒక ముందుజాగ్రత్తగా భావిస్తున్నారు. ప్రస్తుతం జాబిల్లిపై ఉన్న మన చంద్రయాన్-3లోని ఉపకరణాలలో రిసీవర్లు మాత్రం ఆన్‌లోనే ఉన్నట్లు తెలుస్తోంది. అంటే అవి భూకేంద్రాలకు సమాచారం అందించడానికి ఉపయోగపడతాయి. 14 రోజుల తర్వాత పూర్తిగా నిర్జీవమైపోతాయా, జీవం పోసుకుంటాయా అన్నది ఈ రిసీవర్ల ద్వారా తెలుసుకుంటారు. మిగిలిన కీలకమైన సెన్సార్లు, కెమెరాలు వంటి సైంటిఫిక్ పరికరాలను పూర్తిగా పనిచేయకుండా చేశారు. అంటే వాటికి సూర్యరశ్మి అందకుండా పోయింది. ఒకవేళ 14 రోజుల తర్వాత అవి జీవం పోసుకుంటే భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో సరికొత్త చరిత్ర లిఃంచే అవకాశం ఉంది. ఎందుకంటే మరో 14 రోజులు చంద్రునిపై పగలు ఉండే కాలంలో అవి మరోసారి పరిశోధనలు చేసే అవకాశం ఉంది. ఒకవేళ నిర్జీవమైపోతే ఇప్పటికే పరిశోధనలు చేయడంతో పాటు మన భారతదేశ తీపిజ్ఞాపకంగా చంద్రుని దక్షిణ ధ్రువంపై ఈ రెండు పరికరాలు ఉండిపోతాయి. మన దేశ ప్రతినిధులుగా చంద్రుని మీద విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లను దించిన ఘనత మాత్రం చంద్రయాన్-3 ఉపగ్రహానికి దక్కుతుంది.

# తుమ్మలతో భట్టి భేటీ

≫ పార్టీలోకి ఆహ్వానించడం కొసమెరుపుగా అభిమానులు భావించారు. ఆదివారం గండుగులపల్లి లోని తుమ్మల స్వగృహంలో మధిర ఎంఎల్ఏ ,సిఎల్పీనేత మల్లు భట్టి విక్రమార్క తుమ్మలను మర్యాద పూర్వకంగా కలిసిన సందర్భం చోటు చేసుకుంది. ఈ క్రమంలో తుమ్మల నివాసం వద్ద భారీగా కార్యకర్తలు, అభిమానులు సందడి చేశారు. తుమ్మలకు మళ్ళీ పూర్వ వైభవం సంతరించినట్లుగా అక్కడ పండుగ వాతావరణం నెలకొంది. భట్టి విక్రమార్కను ప్రేమతో ఆహ్వానించిన తుమ్మల శాలువాతో సత్కరించి గౌరవించారు. దాదాపుగా గంట సేపు ఏకాంతంగా ఇరువురు రాజకీయ అంశాలపై చర్చించినట్లు తెలుస్తుంది. ఐతే భట్టి విక్రమార్క ,తుమ్మల ను కాంగ్రెస్ పార్టీలోకి రావాలని, మంచి భవిష్యత్తు కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం. కాగా పాలేరు అసెంబ్లీ టిక్కెట్ తనకు కావాలని, అక్కడ నేను గెలిచి చూపించాలనేది తుమ్మల నాగేశ్వరరావు పట్టుదలతో కూడిన కోరిక కోరినట్లు కొందరు అభిమానులు వెల్లడించారు. త్వరలోనే కార్యకర్తల అభీష్ట మేరకు ఏ పార్టీలో చేరబోయేదాని విషయమై తుమ్మల క్లారిటి ఇవ్వనున్నట్లు సమాచారం. భట్టి విక్రమార్క రాకతో తుమ్మల కాంగ్రెస్ పార్టీలోకి దాదాపుగా చేరినట్లే అనే చర్చలు మాత్రం అభిమానులనుండి ప్రచారం జరుగుతుంది. కార్యక్రమంలో వివిద పట్టణాలనుండి ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తుమ్మల అభిమానులు పాల్గొన్నారు. సత్తుపల్లికి చెందిన మట్టా దయానంద్ ప్రత్యేకంగా కనిపించారు.



ఖజురహో ఎయిర్‌పోర్టులో ఆదివారం బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డాకు స్వాగతం పలుకుతున్న మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

# 'జమిలి'పై గజిబిజి!

≫ పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం తదితర కారాణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి.దీంతో లోక్‌సభ,అసెంబ్లీలకు వేర్వేరగా ఎన్నికలు జరపడం మొదలలైంది. ఇప్పుడు మరోసారి కేంద్ర సర్కార్ జమిలి ఎన్నికల అంశాన్ని ముందుకు తెచ్చింది. త్వరలో జరుగబోయే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో జిమిలి ఎన్నికలకు సంబంధించి బిల్లు ఆమోదం పొందితే, వెంటనే అమలు చేసేందుకు కేంద్రం రంగంలోకి దిగే అవకాశం ఉంది. జిమిలి ఎన్నికలపై కేంద్రం ఏం చేయబోతున్నదని తెలుసుకునేందుకు బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. జమిలి ఎన్నికలపై కేంద్రంలో జరిగే ప్రతి కదలికను తెలుసుకుంటున్నారు. సిఎం కెసిఆర్ అసెంబ్లీ ఎన్నికలు నవంబర్-డిసెంబర్‌లోనే ఉంటాయని అంచనా వేసుకుని, షెడ్యూల్ విడుదలకు రెండు, మూడు నెలలు ముందుగానే అభ్యర్థుల పూర్తి స్థాయి జాబితాను విడుదల చేశారు. ఒక్క నాలుగు స్థానాలు తప్ప 115 స్థానాల అభ్యర్థుల జాబితాను ప్రకటించి విపక్షాలను ఖంగు తినిపించారు. కాంగ్రెస్ అభ్యర్థుల దరఖాస్తుల విక్రయం పూర్తి చేసుకోగా, బిజెపి మాత్రం దరఖాస్తుల స్వీకరణ సోమవారం నుంచి ప్రారంభించనుంది.

బిఆర్ఎస్‌లో అభ్యర్థుల జాబితా ముందుగానే విడుదలైనప్పటికీ, పలువురు అభ్యర్థులు ఇంకా గుబులుగానే ఉన్నారు. చివరి క్షణంలో అభ్యర్థుల మారు స్తారనే ప్రచారం వారిని భయపెట్టిస్తోంది. పలు చోట్ల అభ్యర్థులకు వ్యతిరేకంగా సెకండరీ నాయకత్వం అవిశ్వాస తీర్మానాలు పెడుతున్నారు. ఇప్పుడు కొత్తగా జమిలి ఎన్నికల చర్చ బిఆర్ఎస్ అధిష్ఠానానికి తలపట్టుకునేలా చేసింది. పార్లమెంట్ ఎన్నికల ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై ఉండొద్దనే లక్ష్యంతోనే క్రితంసారి బిఆర్ఎస్ సర్కార్ ఆరు నెల ముందు అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లింది. ఇప్పుడు దాని ప్రకారమే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధం లేకుండా అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లేందుకు పూర్తి వ్యూహ రచనతో బిఆర్ఎస్ అధిష్ఠానం రంగంలోకి దిగింది. ఇప్పుడు కొత్తగా కేంద్ర సర్కార్ జమిలి ఎన్నికల అంశం ముందు పెడుతున్న నేపథ్యంలో పార్టీ అధినేత, సిఎం కెసిఆర్ వ్యూహ రచన మార్చుకునే పనిలోపడ్డారని తెలుస్తోంది. బిఆర్ఎస్ పెద్దలతోపాటు ఆపార్టీ అభ్యర్థులు సైతం జిమిలీ ఎన్నికల అంశంపై దృష్టి సారించారు. జిమిలి ఎన్నికలు వస్తే ప్రచార అజెండా మార్చుకోవాల్సి ఉంటుందని, జాతీయ అజెండాలపై మాట్లాడాల్సి రావచ్చని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే టిఆర్ఎస్.... బిఆర్ఎస్ పార్టీగా మారిన నేపథ్యంలో ప్రచార అజెండాను మార్చుకోవడం ఇబ్బందేమీ లేని అధిష్ఠాన పెద్దలు పేర్కొంటున్నారు. అయితే బిఆర్ఎస్ అభ్యర్థులకు ఎన్నికల ఖర్చు బాగా పెరగవచ్చునని అంచనా వేస్తున్నారు.

జమిలి ఎన్నికల కారణంగా కేంద్ర ఎన్నికలు ఎప్పుడు జరిగితే అప్పుడు అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుంది. జమిలీ ఎన్నికల నిర్వహణపై నిర్ధారణకు వస్తే కేంద్ర ఎన్నికల కమిషన్ నవంబర్-డిసెంబర్‌లో జరిగే నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను ఆలస్యం చేయడం పాటు గత షెడ్యూల్ ప్రకారం పార్లమెంట్‌తో పాటు జరిగే మరో నాలుగు అసెంబ్లీ ఎన్నికలను జమిలి కొత్త షెడ్యూల్‌కు అనుకూలంగా సర్దుబాటు చేయడం, 2024 ఆఖరులో జరిగే మూడు అసెంబ్లీ ఎన్నికలను కూడా జమిలి కోసం ముందుకు తీసుకురావడం జరుగనున్నాయి.

ఢిల్లీలో ఈనెల 9,10 తేదీల్లో జి20 అంతర్జాతీయ సదస్సు ముగిసిన తర్వాత నుంచి కేంద్రం జమిలి ఎన్నికలపై దృష్టి సారించే అవకాశం ఉంది. అయోధ్యలో నిర్మాణ కార్యక్రమం పూర్తి అయ్యాకే కేంద్రం జమిలి ఎన్నికల షెడ్యూల్ ఖరారు చేసేందుకు ముందుకు రావచ్చనని అంటున్నారు. ఈలోగా జమ్ముకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలపై కూడా ఓ స్పష్టత వచ్చే అవకాశ ఉంది. కేంద్రం అన్ని అనుకూలతలను చూసుకున్నాకే జమిలిపై ముందుకు పోవచ్చని అంచనా. మొత్తంగా జమిలి ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో గుబులు పెంచింది. అసెంబ్లీ ఎన్నికలు ఆలస్యమైతే బిఆర్ఎస్ అభ్యర్థులకు ఖర్చు పెరగనుందని ఆందోళన చెందుతున్నారు. టిక్కెట్ల ఖరారులో వెనుకబడిన బిజెపి,కాంగ్రెస్‌లకు జమిలి ఎన్నికల ప్రస్తావన చర్చనీయాంశమైంది. ఆ పార్టీలకు ఢిల్లీలో అధిష్ఠాన పెద్దలు ఉండటంతో జమిలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి సామాచారం రాష్ట్ర నేతలకు చేరుతున్నాయి. అయితే కాంగ్రెస్ అధిష్ఠానం జమిలి ఎన్నికల విధానాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తోంది. జమిలి ఎన్నికల వెనుక పెద్ద కుట్ర ఉందని, ఇద దేశ ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదమని తెలంగాణ పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. అధ్యక్ష తరహా ఎన్నికలను తీసుకు వచ్చేందుకే కమల పార్టీ వన్ నేషన్ వన్ ఎలక్షన్ విధానాన్ని తెరపైకి తీసుకువచ్చిందని ఆరోపించారు.

రాష్ట్ర బిజెపి నేతలు జమిలి ఎన్నికలను సమర్తిస్తున్నారు. దేశ వ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలే ఏకంగా 9,300 కోట్లు ఖర్చు అవుతాయని ఎన్నికల సంఘం గతంలోనే అంచనా వేసింది. రామ్‌నాథ్ కోవింద్ కమిటీ కూడా జమిలి సాధ్యాసాధ్యాలతో పాటు ఎన్నికల ఖరుచ్చు అంశంపైనా దృష్టి సారించింది. నివేదిక సమర్పించాక, ఐదు రాజ్యాంగ సవరణలు, సగం రాష్ట్రాల ఆమోదం పొందడం అంత సులవైన విషయం కాదు.మొత్తంగా కేంద్రం పాక్షిక జమిలి ఎన్నికలు నిర్వహించాలని, లోక్‌సభతో పాటు 10-12 రాష్ట్రాలకు ఎన్నికలు నిర్వహించాలని కేంద్రం యోచన చేస్తోంది.

## వారం - వర్జ్యం

**4-9-2023 సోమవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పుబ్బ
పంచమి రా.09-22; అశ్విని మ.02-52
వర్జ్యం ఉ.11-01 ల 12-33
తిరిగి వర్జ్యం రా.12-16 ల 01-50
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వాహన యోగం. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**వృషభం:** సామాన్య ధన లాభం. అన్ని వ్యవహారాల్లో విజయం సాధిస్తారు.

**మిథునం:** ఆరోగ్య సమస్యలుంటాయి. ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.

**కర్కాటకం:** విశేష వస్తువులు కొనుగోలు. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి.

**సింహం:** వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది.విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**కన్య:** వ్యాపారులకు యథాతథం. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.

**తుల:** విలువైన వస్తువులు కొనుగోలు. కుటుంబ సమస్యలు అధికమవుతాయి.

**వృశ్చికం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. పనులు పూర్తవుతాయి.

**ధనుస్సు:** అన్ని వ్యవహారాల్లో విజయం. సంయమనంతో వ్యవహరించడం మంచిది.

**మకరం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**కుంభం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. సహనంతో వ్యవహరించండి.

**మీనం:** ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. సంతోషంగా గడుస్తుంది. ధన లాభం.

**- పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

# స్తంభించిన రైల్వే పనులు

≫ 15 అదనపు లైన్ల ప్రాజెక్టులు మొత్తం 30 ప్రాజెక్టులకు చేపట్టనున్నారు. ఈమొత్తం ప్యాకేజీ విలువ రూ.85,543కోట్లు అన్నారు. తెలంగాణ చరిత్రలో ఇంత పెద్ద మొత్తంలో ఏకకాలంలో ప్రాజెక్టులు చేపట్టడానికి నిర్ణయం తీసుకోవడం మొదటి సారి అన్నారు. ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలో రూ.5706 కోట్లతో 317 కిలోమీటర్లు, దక్షిణ తెలంగాణ అనుసంధానం చేసే ప్రాజెక్టు 228 కిలోమీటర్లకు రూ.4104కోట్లు, కరీంనగర్ - హసన్‌పర్తి రూ.1116కోట్లతో 62 కిలోమీటర్లు, భూపాలపల్లి-ఖాజీపేట 1152కోట్లతో 64కిలోమీటర్లు, వికారాబాద్-కృష్ణ కోసం 122 కిలోమీటర్లకు రూ.2196కోట్లు, ప్రధానమైన మరో ఔటర్ రింగ్ రోజు ప్రాజెక్టు 564 కిలోమీటర్లకు రూ.12408కోట్లు ఖర్చుచేయనున్నారు. ఎంఎంటిఎస్ రెండవ దశ ఘట్‌కేసర్ నుంచి యాదాద్రి వరకు 40 కిలోమీటర్లు రూ.980 కోట్లు ఇలా పలు కీలకమైన ప్రాజెక్టులకు పచ్చజెండా ఊపినట్లు తెలిపారు.

### వివేకా హత్య కేసు

## అవినాష్ బెయిల్ రద్దుపై 11న 'సుప్రీం' విచారణ

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డికి హైకోర్టు ఇచ్చిన ముం దస్తు బెయిల్‌ను రద్దు చేయాలని సిబిఐ దాఖలు చేసిన పిటిషన్‌పై ఈ నెల 11వ తేదీన సుప్రీం కోర్టులో విచారణ జరగనుంది. భాస్కర్ రెడ్డికి లభించిన ముందస్తు బెయి ల్‌ను వివేకా తనయ డాక్టర్ సునీతా రెడ్డి సవాల్ చేయడం తెలిసిందే. అనంతరం చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్‌ను రద్దు చే యాలని సిబిఐ కూడా సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ సందర్భంగా సునితా రెడ్డి పిటిషన్‌ను కూడా సిబిఐ ప్రస్తావించింది. రాజకీయ వైరంతోనే వివేకా హ త్య జ రిగిందని, ఇందులో అవినాష్ రెడ్డితో పాటు ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి సహా మరికొందరి ప్రమేయం వుందని, దీనిపై తాము సేకరించిన ఆధారాలు ఈ విషయాలను తేటతెల్లం చేశాయని సిబిఐ సుప్రీం కోర్టుకు తెలిపింది. కాగా సిబిఐ దాఖలు చేసిన పిటిషన్‌పై సెప్టెంబర్ 11వ తేదీన విచారించనుంది.

## టి.నాబ్‌కు చిక్కిన అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్లు

- పార్వతీపురం నుంచి మహారాష్ట్రకు లారీలో తరలింపు, పైలటింగ్ కోసం కారు!

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) అధికారులు అంత రాష్ట్ర గంజాయి ముఠాను పట్టుకున్నారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి కోటి రూపాయల విలువచేసే 208 కిలోల గంజాయితో పాటు ఒక లారీ, మరో కారును జప్తు చేశారు. ఈ ముఠా ఎపిలోని పార్వతిపురం నుంచి మహారాష్ట్రకు లారీలో గంజాయిని తరలించడం ఒక ఎత్తయితే పోలీసులకు చిక్కకుండా వుండేందుకు కారును పైలటింగ్ కోసం వాడుకోవడం మరో ఎత్తు. దీనికి సంబంధించిన వివరాలను టి.నాబ్ ఎస్‌పి (పశ్చిమ) డి.సు నీతా రెడ్డి ఆదివారం మీడియాకు వెల్లడించారు. మహారాష్ట్రలోని ఉస్మానాబాద్‌కు చెందిన హాసన్ అనే వ్యక్తి ఆ ప్రాంతంలో డ్రగ్స్ స్మగ్లర్. తన వ్యాపార అవసరాల కోసం గంజాయి కావాల్సి వుండగా దీనిని ఎపిలోని పార్వతిపురం సహా ఏజెన్సీ నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేయాలని ఇతను నిర్ణయించాడు. ఇందుకోసం తన ప్రాంతానికే చెందిన నమ్మకంగా వుండే లారీ డ్రైవర్ రాజు అంబాదాస్ షిండే (30), బాలాజి అర్జున్ కాలే (24), నిఃల్ నందకుమార్ గవాలి (27), మధుకర్ అర్జున్ కాలే (18) సంజయ్ రవీంద్ర చౌహాన్ (25)తో మాట్లాడి గంజాయి తరలింపుకు వారిని ఒప్పించాడు. ఇందుకోసం ఒక ట్రిప్పుకు రెండు లక్షల రూపాయల కమిషన్ ఇస్తానని ఆశచూపాడు. ఇందుకో ఈ ఐదుగురు అంగీకరించారు. దీని తరువాత రాజు అంబాదాస్ షిండే మొదట ఒక లారీని ఖరీదు చేశాడు. దీంతో పాటు ఒక కారును కూడా కొన్నాడు. లారీలో ఇంజన్ కింది భాగంలో గం జాయి తరలింపుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకున్నాడు. అనంతరం లారీని మహారాష్ట్రలోని ఉస్మానాబాద్ నుంచి ఎపిలోని పార్వతిపురం వద్ద గల గుర్తు తెలియని ప్రాంతానికి తీసుకుపోయి అక్కడ హాసన్‌కు పరిచయం వున్న వారితో కలిసి 208 కిలోల గంజాయిని 104 ప్యాకెట్లలో భద్రంగా ప్యాకింగ్ చేసి లారీలో ఏర్పాటు చేసిన ప్రాంతంలో ఎవరికి అనుమానం రాకుండా దాచారు. దీని తరువాత రెండు రోజుల క్రితం ఈ లారీ పార్వతిపుర ం నుంచి బయలు దేరింది. కాగా ఈ లారీకి ముందు ఒక కారు పోలీసులను గమనించేందు కోసం పైలటింగ్ గా 20 కిలోమీటర్ల దూరం వుండేలా చూసుకుంటూ వచ్చింది. లారీని రాజు అంబాదాస్ నడపగా మిగతా నలు గురు కారులో వచ్చారు. వీరంతా జడ్చర్ల వద్ద నక్కలబండ సమీపంలో మిషన్ భగీరథ ప్లాంట్ వద్ద వుండగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న టి.నాబ్ అధికారులు ఆదివారం ఉదయం దాడిచేశారు. ఈ సందర్భంగా 208 కిలోల గంజాయితో వున్న లారీని, లారీకి పైలటింగ్‌గా వున్న కారును ఐదుగురు స్మగ్లర్లను అరెస్టు చేశారు. పట్టుబడ్డ గంజాయి, లారీ, కారు విలువ కోటి రూపాయలుగా తేలింది. ఈ దాడుల్లో టి.నాబ్ డిఎస్‌పి నర్సింగ్ రావు, ఇన్‌స్పెక్టర్లు రాజేష్, డేనియల్, విజయ భాస్కర్ రెడ్డితో పాటు నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో అధికారులు కూడా పాల్గొన్నారు.



అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్ల అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న టి.నాబ్ ఎస్‌పి సునీతారెడ్డి

## నేటి నుంచి బిజెపి అభ్యర్థుల దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రానున్న శాసనసభ ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సూచించారు. పోటీ చేసే అభ్యర్థులు వివరాలతో కూడిన దరఖాస్తులను సోమవారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు స్వీకరించాలని నిర్ణయం తీసుకున్నట్లు కిషన్‌రెడ్డి వెల్లడి ంచారు. 10వ తేదీ వరకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు నుంచి దరఖాస్తులు స్వీకరించబడతాయని కిషన్‌రెడ్డి వెల్లడించారు.

### గోవాలో అంత్యోదయ కార్డుదారులకు

## భారీ గ్యాస్ సబ్సిడీ

**పనాజి, సెప్టెంబరు 3:** అంత్యోదయ అన్న యోజన రేషన్‌కార్డు ఉన్న మహిళలకు ఉజ్వల స్కీం కింద విచ్చే గ్యాస్ సిలిండర్‌ను రూ.425కే అందచేస్తామని గోవాప్రభుత్వంప్రకటించింది. ఇప్పటికే కేంద్రం గ్యాస్‌సిలిండర్ ధరలు తగ్గిస్తూ నిర్ణయం ప్రకటించింది. సెప్టెంబరునెలలో చమురు కంపెనీలు 19 కిలోల వాణిజ్యసిలిండర్‌ధరను భారీగా తగ్గించాయి. ఉజ్వలయోజన కింద గ్యాస్‌సిలిండర్‌ధరమీద 400 రూపాయలు సబ్సిడీ లభిస్తోంది. ఇపుడు గోవా సర్కారు ఎల్పీజీ సిలిండర్‌పై మరో 275 సబ్సిడీ అందిస్తామని వెల్లడించింది. అంటే కేంద్రం ఇచ్చే 200 కాకుండా మరో 275 సబ్సిడీ ఇస్తామని వెల్లడించింది. అయితే అందరికీ కాకుండా కేవలం అంత్యోదయ అన్నయోజన రేషన్‌కార్డులున్నవారు మాత్రమే ఈ పథకానికి అర్హులని, సుమారు 11 వేలమందిలబ్ధిదారులకు రాష్ట్రంలో ప్రయోజనం కలుగుతుందని ప్రభుత్వం ప్రకటించింది. గోవా సిఎం ప్రమోద్‌సావంత్‌ప్రకటనమేరకు అంత్యోదయ కార్డు ఉన్న లబ్ధిదారులకు 475 మేర సబ్సిడీ లభిస్తుంది. ప్రస్తుతం గోవాలో గ్యాస్‌సిలిండర్ 903 రూపాయలుగా ఉంది. ప్రభుత్వం ప్రకటించిన తగ్గింపు తర్వాత అంత్యోదయ కార్డుదారులకు ఉజ్వల స్కీమ్‌లో 425కే గ్యాస్‌సిలిండర్ వస్తుంది. ప్రస్తుతం ఎపి తెలంగాణల్లో ఉజ్వల స్కీమ్‌లో ఉన్నవారికి సిలిండర్ 760కే లభిస్తున్నది.

## కక్ష పెంచుకున్న ప్రేమోన్మాది ఘాతుకం

- బాధితురాలి ఇంట్లోకి జొరబడి అక్కాతమ్ముళ్లపై కత్తితో దాడి.. తమ్ముడు మృతి

**హైదరాబాద్ (మన్సూరాబాద్), సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** ఓ యువతిపై కక్ష పెంచు కున్న ఓ ప్రేమోన్మాది ఆమె ఇంట్లోకి చొరబడి దాడికి యత్నించగా అడ్డువచ్చిన ఆమె సోదరుడిపైనా దాడికి దిగి ఛాతీలో బలంగా కత్తితో పొడవడంతోపాటు ఆ యువతిపై దాడి చేసిన ఘటన ఎల్‌బినగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో తీవ్రసంచలనం సృష్టించింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ప్రాంతంలోని కొందుర్గు ప్రాంతానికి చెందిన సురేందర్‌గౌడ్, ఇందిర దంపతులకు సంఘవి (24), పృథ్వీతేజ అలియాస్ చింటూ (21), రోహిత్‌లు సంతానం. కాగా సంఘవి ఎల్‌బినగర్ ఆర్టీసీ కాలనీలో నాగకిరణ్ అనే వ్యక్తి ఇంట్లో మొదటి ఫ్లోర్‌లో రెండేళ్లుగా అద్దెకు ఉంటూ రామాంతాపూర్‌లో హోమియోపతి వైద్యకళాశాలలో 4వ సంవత్స రం చదువుతున్నది.



పృథ్వీతేజ (ఫైల్)

కాగా సంఘవితోపాటు తమ్ముడు పృథ్వీతేజ్(22) బిటెక్ పూర్తిచేసి ఉద్యోగాన్వేషణ లో ఉన్నాడు. కాగా షాద్‌నగర్ నేరెళ్లచెర్వుకు చెందిన శివకుమార్ అనే యువకుడు ఉప్పల్ ప్రాంతంలో నివాసముంటున్నాడు. సంఘవి, శివకుమార్ పదో తరగతి చదువుకునే సమయం నుండి స్నేహితులు. అయితే ఇటీవల సంఘవి, శివకుమార్ మధ్య మనస్పర్థలు వచ్చినట్లు సమాచారం.. ఆదివారం మధ్యాహ్నం 2.30 గంటలకు సంఘవితో మాట్లాడాలని శివకుమార్ ఎల్‌బినగర్ ఆర్టీసీ కాలనీలో సంఘవి ఇంటికి వచ్చాడు. దాదాపు అర్ధగంట సేపు ఇరువురి మధ్య గొడవ జరగడంతో తీవ్రఆగ్రహానికి గురైన శివకుమార్ తనతో తెచ్చుకున్న కత్తి తీసుకుని సంఘవిపై దాడి చేయడానికి యత్నించగా పృథ్వీ అడ్డుతగలడంతో వెంటనే శివకుమార్ కత్తితో పృథ్వీ ఛాతీలో బలంగా పొడిచాడు. తీవ్రగాయాలతో బయటకువచ్చిన బాధిత యువకుడు పక్కనే కిరాయికి ఉంటున్న ఝాన్సీ అనే మహిళ ఇంటి తలుపులు కొట్టి మా అక్కను చంపుతన్నారు.. కాపాడాలంటూ రోడ్ మీదకు వెళ్లిపోయాడు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.

ఇదిలా ఉండగా కత్తిపోట్లకు గురైన పృథ్వీ ఇంట్లో నుండి బయటకు వెళ్లగానే ఇంట్లో ఉన్న శివ వెంటనే బయట తలుపులు మూసి లోపల నుండి గడియ పెట్టి సంఘవిపై దాడికి దిగాడు. ఈలోపు ఇంటిపక్కనే ఉన్న ఝాన్సీ తలుపులు బాధడంతో శివ గడియ తీసి నేను సంఘవితో మాట్లాడాలని మీరు వెళ్లిపోండి.. మా సారు వస్తున్నారు నువ్వు ఇక్కడే ఉండూ అంటూనే సంఘవిని బయటకు లాగి బయట నుండి గడియపెట్టింది. దీంతో అక్కడికి చేరుకున్న ఎల్‌బినగర్ ఎస్‌ఐ మధు ఇతర సిబ్బంది నిందితుడు శివకుమార్‌ను అదుపులోకితీసుకుని స్టేషన్‌కు తరలించారు. తీవ్రంగా గాయపడిన సంఘవితోపాటు పృథ్వీని మొదట కామినేని ఆసుపత్రికి తర లించగా అప్పటికే పృథ్వీ మరణించగా, సంఘవిని అక్కడ నుండి ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నిమిత్తం పృథ్వీ మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

బాధితురాలు సంఘవి కోలుకుంటున్నట్లు ఎల్‌బినగర్ డిసిపి సాయిశ్రీ తెలిపారు. ఘటన స్థలానికి క్లూస్‌టీం వచ్చి ఆధారాలు సేకరించగా, ఎల్‌బినగర్ ఎసిపి జానకిరెడ్డి, సిఐ అంజిరెడ్డి సందర్శించి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్‌బినగర్ పోలీసులు తెలిపారు.

## భారత్ బంగ్లా సరిహద్దుల్లో రూ.8.50 కోట్ల బంగారం సీజ్

**కోల్‌కతా, సెప్టెంబరు 3:** భారత్ బంగ్లాదేశ్ సరిహద్దుల్లో బిఎస్‌ఎఫ్ దళాలు బంగారం స్మగ్లింగ్ కార్యకలాపాలను అడ్డుకున్నారు. సుమారు 1067 బంగారు బిస్కట్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ బహిరంగ మార్కెట్‌లో 8.50 కోట్లుగా ఉంది. ఈ స్మగ్లింగ్‌ను బిఎస్‌ఎఫ్, కోల్‌కత్తా పోలీసుల ఉమ్మడి కార్యాచరణలో ఛేదించారు. సరిహద్దు ఔట్‌పోస్టు వద్ద 32వ బెటాలియన్ దక్షిణ బెంగాల్‌ఫ్రాంటియర్, డిఆర్‌ఐ బృందాలు సంయుక్తగా ఈ బంగారం పట్టుకున్నారు. బెంగాల్‌లోని నాదియా జిల్లాలో విజయ్‌పూర్‌గ్రామంలోని ఒక ఇంటిలోభద్రపరిచిన బంగారాన్ని మెరుపుదాడిచేసి పట్టుకున్నారు. సమాచారం అందుకున్న వెంటనే విజయ్‌పూర్‌గ్రామంలో ఆకస్మిక దాడిచేసారు. రెండుసంచుల్లో చెత్తవేసే సంచుల్లో ఇంట్లో దాచిన బంగారాన్ని పట్టుకున్నారు. మొత్తం 14.296 కిలోల బరువు ఉన్న 106 బిస్కెట్లు పట్టుకున్నారు. వీటి విలువ బహిరంగ మార్కెట్‌లో 8.50 కోట్లవరకూ ఉంటుందని అంచనా. ఇద్దరు స్మగ్లర్లను కూడా అరెస్టుచేసారు. రబీంద్రనాథ్ విశ్వాస్, విధాన్‌ఘోష్‌లను అరెస్టుచేసినట్లు డిఆర్‌ఐ అధికారులు చెప్పారు. బిఎస్‌ఎఫ్, డిఆర్‌ఐ అధికారులు ఈ బిస్కట్లను ఇద్దరు బంగ్లాదేశీయులు మసూద్, నసీఫ్‌లనుంచి వీరిద్దరూ సేకరించినట్లు తేలింది. నాదియా జిల్లాలోని సంతోష్ హల్దార్‌కు అప్పగించాల్సి ఉంది. అయితే బిఎస్‌ఎఫ్ నిఘా వల్ల బిస్కట్లను ఒక ఇంటిలో దాచారు. మరోసంఘటనలో హాకీమ్‌పూర్ బోర్డర్ ఔట్‌పోస్టువద్ద ఉన్న బిఎస్‌ఎఫ్ సిబ్బంది ఒక బంగారం బిస్కట్‌ను పట్టుకున్నారు. పెట్రోలింగ్‌లో రోడ్డుపైనే పడి ఉండటాన్ని గుర్తించారు. సరిహద్దుల్లో ఏర్పాటుచేసిన కెమేరాలసాయంతో నిందితులను గుర్తించేపనిలోఉన్నారు. ఈ బిస్కట్ బరువు 116.580 గ్రాములుందని అంచనా. మార్కెట్ విలువ ఏడు లక్షల రూపాయలుగా ఉంటుందని బిఎస్‌ఎఫ్ సిబ్బంది తెలిపారు.



## ఇండియా కూటమిని తట్టుకోలేకే తెరపైకి జమిలి ఎన్నికలు

### బిజెపిపై మండిపడిన సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమిని తట్టుకోలేమనే ఉద్దేశంతోనే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముందస్తుగా జమిలి ఎన్నికలకు వెళ్లేందుకు సిద్ధమవుతోందని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ విమర్శించారు. ముంబయిలోని ఇండియా కూటమి సమావేశం ప్రభావంతోనే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాన్ని ఏర్పాటు చేశారన్నారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, ఈటీ నరసింహాతో కలిసి నారాయణ ఆదివారం పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. మూడోఫ్రంట్ పేరుతో బీఆర్‌ఎస్ ఎంఐఎం జాతీయస్థాయిలో మరోసారి బీజేపీని గెలిపించేందుకు కుట్ర చేస్తున్నాయని ధ్వజమెత్తారు. లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేస్తారనే ఉద్దేశంతోనే బీజేపీకి కేసీఆర్ అనుకూలంగా మారారని నారాయణ విమర్శించారు. ఆర్‌ఎస్‌ఎస్ ఎజెండానే మార్చుకోలేని వారు.. ఇక భారతదేశ రాజ్యాంగాన్ని ఎలా మారుస్తారని బీజేపీని నిలదీశారు. మోడీ, అమిత్ షాలు ఎంత ఎత్తు ఉన్నప్పటికీ వారి గుండె ఎలుక తరహా చిన్నగా ఉంటుందన్నారు. జమిలీ ఎన్నికల నేపథ్యంలో మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కమిటీ ఒక బోగస్ అని నారాయణ మండిపడ్డారు. ఈ కమిటీలో ఉన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఏది చెబితే అదే చేస్తారని.. సంతకాలు పెట్టాలంటే పెడతారని.. కమిటీలోని మిగతా సభ్యులు నోరు తెరచేపరిస్థితులు లేవన్నారు. జమిలి ఎన్నికల అంశంలో బీఆర్‌ఎస్, వైసీపీ, టీడీపీ ఖండించకపోతే ఆ పార్టీలు సానుకూలంగా ఉన్నట్టుగానే భావించాల్సి వస్తుందని నారాయణ స్పష్టం చేశారు. ఇస్రో ప్రయత్నాతలకు కూడా ప్రధాని మోడీ మతం రంగు పులమాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఆదిత్య ఎల్1 విజయవంతం కావడం పట్ల ఇస్రో శాస్త్రవేత్తలకు నారాయణ శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీకి సేవ చేసేందుకే పుట్టిన పార్టీ ఎంఐఎం అని విమర్శించారు. బీజేపీ, ఎంఐఎం లివింగ్ టుగెదర్ అని నారాయణ అన్నారు. రెండు పార్టీలు కలిసి నాటకం ఆడుతున్నాయని విమర్శించారు. లిక్కర్ కేసులో తన కుమార్తెను రక్షించుకునేందుకు బీజేపీకి కేసీఆర్ అనుకూలంగా మారారని నారాయణ విమర్శించారు. కామన్‌సెన్స్ ఉన్న వారెవరైనా తెలుగు రాష్ట్రాల్లో బీజేపీకి ఓటు వేస్తారా? అని నారాయణ ప్రశ్నించారు.

## బోయలకు ఇచ్చిన మాట తప్పిన కెసిఆర్

- టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** బోయలకు ఎస్టీ జాబితాలో చేరుస్తామని కెసిఆర్ మాట తప్పారని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం గాంధీభవన్‌లో రేవంత్‌రెడ్డిని కలిసి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వాల్మీకి బోయలు తమను ఎస్టీ జాబితాలో చేర్చాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి వారినుద్దేశించి ప్రసంగించారు. నడిగడ్డలో పాదయాత్ర చేస్తే బోయలు కెసిఆర్‌కు అండగా నిలబడా ్డరన్నారు. 2009లో మహబూబ్ నగర్‌కు వలస వచ్చిన కెసిఆర్‌ను పాలమూరు బిడ్డరు గెలిపించారన్నారు. కానీ 2014లో కెసిఆర్ బోయ భీముడిని ఎమ్మెల్సీ చేస్తానని మాట తప్పారన్నారు. పదేళ్లు అయినా కెసిఆర్ ఇచ్చిన మాట నిలెబ్టుకోలేదన్నారు. గద్వాల, అలంపూర్ నిర్వాసితులను ఆదుకోలేదని కెసిఆర్‌పై రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో వాల్మికి బోయలు అండ లేకుండా ఎవరూ గెలవలేరన్నారు. బోయ సోదరుల అండగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 12 గెలుస్తామన్నారు. పార్టీ పెద్దల అనుమతితో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఇచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. బంగళా రాజకీయాలకు స్వస్తి చెప్పాలని, ఉమ్మడి పాలమూరు జిల్లాలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో బొమ్రాస్‌పేట మండలానికి చెందిన పలువురు నాయకులు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గాంధీభవన్‌లో సైతం ఖానాపూర్ నియోజకవర్గంలోని జిన్నారం, కడెం, ఉట్నూర్, ఇంద్రవెల్లికి చెందిన పలువురు ఎంపిటిసిలు చేరారు.



ఆదివారం గాంధీభవన్‌లో టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డిని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వాల్మీకి బోయలు కలిసి వినతిపత్రం అందజేసిన దృశ్యం

## 45 రోజుల్లో కర్వెనకు నీళ్లు

### కాళేశ్వరం తరహాలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం

### మొదటి పంపు డ్రైరన్ సక్సెస్

### సాగునీటి పారుదల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగమైన కర్వెన రిజర్వాయర్‌కు 45రోజుల్లో సాగునీటిని తీసుకొస్తామని రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద నార్లాపూర్ వద్ద మొదటి పంపులో డ్రైరన్‌కు హాజరయ్యారు. అనంతరం అక్కడే నీటిపారుదల, రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్షించారు. పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులపై సమీక్షించిన అనంతరం మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని కర్వెన రిజర్వా యం 'కు సంబం ధించి మిషన్ భగీరథ పైపులైన్ మార్పిడి పనులను నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి వద్ద పరిశీలించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ పాలమూరు పథకానికి సంబంధించి సుప్రీం కోర్టు, ఎన్జీటీ అలాగే పర్యావరణ క్లియరెన్స్‌లు అనిన వచ్చిన తర్వాత ఆదివారం మొదటి పంపు డ్రైరన్ నిర్వహించామన్నారు. మూడు వారాల్లో మొదటి మోటారు ద్వారా వాటర్‌ను పంపింగ్ చేస్తామన్నారు. నిబంధనల ప్రకారం ముందుగా నార్లాపూర్ రిజర్వాయర్‌ను నింపుతామని, తర్వాత ఏదుల, వట్టెం రిజర్వాయర్లను నింపుతూ 45రోజుల్లో కర్వెన రిజర్వాయర్‌కు సాగునీటిని తీసుకొస్తామని తెలిపారు.



మీడియాతో మాట్లాడుతున్న రజత్‌కుమార్

ఈ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేవని, మిషన్ భగీరథకు సంబంధించి వట్టెం వద్ద పైపు మార్చే చిన్న సమస్య అదేవిధంగా కుడికిళ్ల వద్ద ఉన్న డీప్ కట్ సమస్యను సైతం పరిష్కరించి సాగునీటిని తీసుకొస్తామన్నారు. ఉత్తర తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రైతులకు, ప్రజలకు ఆశీస్సులు కల్పించనట్లే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సర్కార్ అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఆయనవెంట సాగునీటిపారుదల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ మురళీధర్‌రావు, మహబూబ్‌నగర్ జిల్లా ప్రాజెక్టుల సీఈ బీవీ రమణారెడ్డి. నాగర్‌కర్నూల్ కలెక్టర్ ఉదయ్‌కుమార్, ఎస్‌ఈ చక్రధరం, శ్రీనివాసులు ఉన్నారు.



కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పద్మశాలీ సంఘ నాయకులు

## ఆర్థికంగా బలోపేతమైతే రాజకీయ ప్రాధాన్యత తథ్యం: ఎమ్మెల్సీ ఎల్.రమణ

### కొండా లక్ష్మణ్‌బాపూజీకి భారతరత్న ఇవ్వాలి

### పద్మశాలీలకు 6 అసెంబ్లీ, 2 పార్లమెంటు స్థానాలు ఇవ్వాలి

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం టెక్స్‌టైల్స్, హ్యాం డ్లూమ్ రంగాన్ని విస్మరించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకొని అండగా ఉంటున్నదని ఎమ్మెల్సీ ఎల్.రమణ పేర్కొన్నారు. సరూర్‌నగర్ స్టేడియంలో ఆదివారం స్వతంత్ర సమర యోధుడు, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్‌బాపూజీ ప్రాంగణంలో పద్మశాలి రాజకీయ శంఖారావం బహిరంగ సభ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎల్.రమణ మాట్లాడుతూ రాజకీయ రంగంతోపాటు వ్యాపార రంగంలో కూడా పద్మశాలీలు ఐక్యంగా ఉండాలన్నారు. ఆర్థికంగా బలోపేతం కావాలి, రాజకీయ ప్రాధాన్యత నడుచుకుంటూ వస్తుంది, కులబాంధవుల ఐక్యతతోనే లక్ష్యాన్ని సాధిస్తామన్నారు. తెలంగాణలో నిర్వహించిన కుటుంబ సర్వేలో దాదాపు 17 లక్షల మంది పద్మశాలీలు ఉన్నారన్నారు. రాజకీయ, సామాజిక నిర్ణయాలను, సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే సహకరించేలా కృషి చేస్తామన్నారు.

మాజీ ఎంపి రాపోలు ఆనంద్‌భాస్కర్ మాట్లాడుతూ సరూర్‌నగర్ అంటేనే తెలంగాణ రాష్ట్రం కోసం ఆత్మబలిదానం చేసుకున్న సిరిపురం యాదయ్య గుర్తొస్తాడన్నారు. పద్మశాలీల రాజకీయ చైతన్యం ఉన్నప్పుడే పార్టీలు పిలిచి టిక్కెట్లు ఇస్తాయన్నారు. పద్మశాలీల బతుకులు బాగుపడాలంటే రాజ్యాధికారం తప్పనిసరి అన్నారు. చట్టసభల్లో ప్రాతినిధ్యం ఉంటేనే ఆత్మగౌరవం ఉంటుందన్నారు. మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమాల్లో కూడా పద్మశాలీల పాత్ర కీలకమన్నారు. మొట్టమొదటి చట్టసభల్లో ముగ్గురు పద్మశాలీలు ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహించారని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కొండా లక్ష్మణ్‌బాపూజీ ఎంతో క్రియాశీలకంగా ఉంటూ రాష్ట్ర సాధన కోసం పోరాడరని ఆయన ఆశయ సాధన కోసం పోరాటం చేయాలన్నారు.

అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి మాట్లాడుతూ 18 నియో జకవర్గాల్లో బలంగా ఉన్నామని, పద్మశాలీలు పోటీ చేస్తారని తెలిపారు. అన్ని జిల్లాల్లో బహిరంగ సభలు నిర్వహించి ఐక్యతను చాటుదామన్నారు. మేము పోటీ చేస్తే ఒక్కొక్కరి పంచలు తడిచేలా సత్తా చూపిస్తామని హెచ్చరించారు. స్వదేశీ ఉద్యమం పద్మశాలీలతోనే పుట్టిందని, తెలంగాణ మలిఉద్యమం కోసం కొండా లక్ష్మణ్‌బాపూజీ జలదృశ్యాన్ని ఇచ్చారని, కేంద్ర మాజీమంత్రి టైగర్ నరేంద్ర పోరాటం ప్రతిఫలాలు ఎక్కడికి పోయాయని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో పద్మశాలీలు లేని శాసనసభ లేదని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఒక్క అవ కాశం కూడా ఇవ్వకపోవడం అవమానకరమని, పద్మశాలీల వాటా కావాలని, ప్రభుత్వాలు వివక్ష వీడాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బతుకమ్మ ఊరేగింపు నిర్వహించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలతో వేదిక దద్దరిల్లిపోయింది.

#### బహిరంగ సభలో పలు తీర్మానాలు

కొండా లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న ఇవ్వాలి, 8 శాతం జనాభా కలిగి ఉన్న పద్మశాలీలకు ఆరు అసెంబ్లీ స్థానాలు, రెండు పార్లమెంటు స్థానాలు, రాజకీయ పదవులను ఇచ్చి సామూహిక స్థానం, పంచాయతీ నుండి పార్లమెంటు స్థాయి వరకు సముచితస్థానం కల్పిం చాలని, పద్మశాలి సమాజాన్ని గుర్తించే రాజకీయ పార్టీలను మాత్రమే పద్మశాలి సమాజం గౌరవిస్తుందని, ఆదరిస్తుందని, పద్మశాలిలకు అండగా ఉండనీ పార్టీలకు యావత్ పద్మశాలి సమాజం తమ ఓటు నోటాకు వేయాలని తీర్మానించారు. గతంలో ఉన్నటువంటి చేనేత జౌళిశాఖను పునరుద్ధరించాలని, సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని, పద్మశాలి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటుచేసి వృత్తుల్లో కొనసాగుతున్న 90 శాతం పద్మశాలీలకు ఉపాధి, మార్కెటింగ్ సౌకర్యాలు మెరుగుపరచాలని తీర్మానం చేశారు. కార్యక్రమంలో అఖిలభారత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్‌రావు, కటకం నర్సింగరావు, సామల ప్రదీప్, గడ్డం జగన్నాథం, మాజీ ఎమ్మెల్యే అనిల్, మచ్చ ప్రభాకర్, శివశంకర్, గూడూరు ప్రవీణ్, దుష్యంతల, గుండు ప్రభాకర్, వెంకన్ననేత, పున్నా గణేష్ నేత, గుజ్జ సత్యం, రాష్ట్ర మహిళా కార్యదర్శి రావిరాల సంధ్యారాణి, అఖిలభారత మహిళా అధ్యక్షురాలు వనం దుష్యంతుల, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

MATRUSRI ENGINEERING COLLEGE
(An Autonomous Institution)
(Sponsored by Matrusri Education Society, Estd.1980)
(Approved by AICTE & Affiliated to Osmania University)
#16-1-486, Saidabad, Hyderabad - 500 059. Ph: 040-24072764.

SPOT ADMISSIONS - TSECET-2023

Few seats are available in BE-2/4 (Lateral Entry).

| Branches | Civil | CSE | EEE | ECE | Mech |
|---|---|---|---|---|---|

Candidates may attend for Spot Admissions on 06.09.2023 at college campus at 10.00AM. Admissions will be made as per the guidelines of the Convenor, TSECET-2023.
For details visit our web site: www.matrusri.edu.in.

Date: 04.09.2023 PRINCIPAL

వార్త

నీటివల్ల శరీరం, సత్యం వల్ల మనస్సు, తపస్సువల్ల జీవాత్మ, తత్వవిజ్ఞానం వల్ల బుద్ధి పరిశుభ్రమవుతాయి.

-మనువు

# జనాభా పెరుగుదలకు చైనా ఆపసోపాలు!


ఒకప్పుడు జనాభా నియంత్రణకు కట్టుదిట్టమైన ప్రణాళికలు అమలుచేయడంతో పాటు ఒక్కరికంటే ఎక్కువ సంతానం ఉండకూడదని నిషేధం ప్రకటించిన చైనా ఇపుడు జనాభా పెరుగుదలకు ఆపసోపాలు పడుతోంది. ఒక్కరే సంతానం ఉండాలన్న నిబంధనను సడలించి ఇద్దరుగా కూడా మార్చినా కూడా చైనాలో యువజనాభా సత్వర వివాహాలకు సిద్ధపడటంలేదు. ఆర్థిక సంక్షోభం పెరుగుతుండటం, ఆర్థికవృద్ధికూడా అంతంతమాత్రంగానే ఉండటంతో చైనాలో యువజనాభా ఇతర దేశాలకు వలసలు పోతోంది. కెరీర్‌ను దృష్టిలో పెట్టుకుంటున్న చైనాయువత ముందు ఆర్థికంగా స్థిరపడటానికే ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రభుత్వం ఎంత ప్రోత్సహించినా కూడా ససేమిరా అంటున్నారు. ఎలాగైనాసరే యువతలో వైవాహిక సాంగత్యాన్ని పెంచి తద్వారా జననాలరేటును పెంచుకోవాలనిచైనా జిన్‌పింగ్‌ప్రభుత్వం భావిస్తోంది. దీనికితోడు ఆదేశంలో ఇపుడు కొన్ని ప్రాంతాల్లోప్రోత్సాహకాలు కూడా ప్రకటిస్తున్నారు. దేశంలోని చాంగ్‌షాన్‌ప్రాంతం తూర్పు కౌంటీ 25 ఏళ్లలోపు యువతులు పెళ్లిళ్లు చేసుకుంటే వారికి 137 డాలర్ల నగదు ప్రోత్సాహకాన్ని ప్రకటించింది. అయితే వధువు 25 ఏళ్లలోపు ఉండాలి. చైనా కరెన్సీలో చూస్తే ఈ మొత్తం వెయ్యి యువాన్లుగా పరిగణిస్తారు. అధికారిక వుయ్‌చాట్ వెబ్‌సైట్‌లోనే ఈ నోటిఫికేషన్‌ను జారీచేసింది. అంతేకాకుండా వివాహానంతరం చిన్నారుల సంరక్షణ, ఇతర ఉద్యోగపరమైన ప్రాధాన్యాలను కూడా ప్రకటించారు. ఆరుదశాబ్దాలుగాచైనా జనాభా తగ్గుతూ వస్తోంది. వయోవృద్ధుల జనాభా పెరుగుతోంది. ఈపరిస్థితిని అధిగమించేందుకు అధికార యంత్రాంగం ముందు జననాలరేటును పెంచుకోవాలనిచూస్తోంది. యువతీయువకుల వివాహ వయసు 22పురుషులకు, 20 ఏళ్లు యువతులకు నిర్ధారించినా ఎవ్వరూ ముందుకు రావడంలేదు. కెరీర్‌కే ఎక్కువప్రాధాన్యం ఇస్తుండటంతో ప్రభుత్వం తల పట్టుకుంటున్నది. వీటికితోడు చైనాలో వివాహాలు అతి తక్కువగా జరుగుతున్నాయి. 1986నాటి కనిష్టస్థాయిలో ఉన్నాయి.గత ఏడాది 6.8 మిలియన్ వివాహాలు మాత్రమే జరిగాయని ప్రభుత్వ గణాంకాలే చెపుతున్నాయి. 2021లో అయితే కేవలం ఎనిమిది లక్షలే జరిగాయి. చైనాలో సంతానోత్పత్తి రేటు కూడా ప్రపంచంలోనే అతి తక్కువస్థాయిలో ఉంది. ప్రతి వెయ్యిమందిలో 1.09 మందికిమాత్రమే సంతానం కలుగుతోంది. చిన్నారుల సంరక్షణకు అత్యధిక వ్యయం కావడంతోపాటు, కెరీర్‌లో అస్థిరత ఏర్పడుతుందన్నభావనలే చైనా యువత పెళ్లిళ్లకు మొగ్గుచూపించడంలేదని తెలుస్తోంది. లింగ వివక్ష, సాంప్రదాయబద్ధమైన కట్టుబాట్లు కూడా మరికొంత తోడవుతున్నాయి. వీటికితోడు చైనా ఆర్థికవ్యవస్థపట్ల ఇన్వెస్టర్లలోకూడా విశ్వాసం సన్నగిల్లుతోంది. ఇతర దేశాల్లో పెట్టుబడులు పెంచే చైనాకు ఇపుడు విదేశీ ఇన్వెస్టర్లు కూడా రావడం తక్కువగానే ఉంది.దీనివల్లనే యువ జనాభా సత్వర వివాహాలకు ఆసక్తిచూపించడంలేదు. పిన్న వయసులోనే సంతానానికి మొగ్గుచూపడంలేదని సర్వేలు చెపుతున్నాయి. దీనికితోడు జననాలకంటే మరణాలరేటు ఎక్కువగా ఉంది.1976 తర్వాత చైనాలో అత్యధిక మరణాలరేటు గతఏడాది నమోదైంది. ప్రతి వెయ్యిమందిలో 7.37మంది చనిపోయినట్లు అక్కడి అధికారిక గణాంకాలే చెపుతున్నాయి. రెండేళ్లక్రితం ఈమరణాల రేటు 7.18గాఉంది. దీర్ఘకాలంలో చైనాలోశ్రామిక శక్తిని తగ్గిస్తుందన్న ఆందోళన చైనా పాలకుల్లో పెరిగిపోయింది. దీనివల్ల వృద్ధుల్లో కార్మికశక్తి క్రమేపీ క్షీణిస్తుంది. అందువల్లనే ఇపుడు దేశానికి యువ జనాభా అత్యవసరం అవుతున్నదని భావిస్తోన్న పాలకులు జనాభా పెరుగుదలకు ఎక్కడలేని ప్రోత్సాహకాలను తీసుకువస్తున్నారు. జనాభా పెరుగుదలకోసం చైనాలోని ఆరోగ్యకమిషన్20 అంశాలతో కూడిన ముసాయిదా నివేదికను జిన్‌పింగ్‌ప్రభుత్వానికి అందచేసింది.పనిగంటలు తగ్గించడం, చిన్నారు సంరక్షణలో రాయితీలు కల్పించడం,ముగ్గురు సంతానం పరిమితులను రద్దుచేయడం,మహిళలకు ఎలాంటిపరిమితులు లేని వివాహాలకు సడలింపులు ఇవ్వడంవంటివి ఈసిఫారసుల్లో కొన్ని. ఒకే కుటుంబంలో మరికొందరు సంతానం ఉన్నా ఎలాంటి సమస్యలుండవన్న భరోసా కల్పించేందుకు నానాయాతన పడుతోంది. యుక్తవయసులో పెళ్లికంటే కెరీర్‌నే కోరుకుంటున్న యువత సమస్య ఒక్క చైనాకే పరిమితం కాలేదు. ప్రపంచంలోని అనేక దేశాల్లో కూడా కనిపిస్తోంది.జపాన్, దక్షిణకొరియా,ఉత్తరకొరియాలతోపాటు ఇతర తూర్పుఆసియా దేశాల్లోకూడా పెరుగుతోంది. వృద్ధాప్యం పెరిగిందంటే శ్రామిక శక్తి తగ్గిపోతుందని ఈ దేశాలు బలంగా విశ్వసిస్తున్నాయి. అందువల్లనే ఇపుడు తమ దేశంలో యువజనాభాను పెళ్లిళ్లు చేసుకోవాలని చైనా పాలక యంత్రాంగం ఒత్తిడి తెస్తోంది. చైనాలో 1958నుంచి 1961 మధ్యకాలంలో సంభవించిన దుర్భిక్షం తర్వాత జనాభా తగ్గిపోతోంది. ఒక్కరే ఉండాలన్న పరిమితినిమూడుకు మార్చింది. ఇపుడు ఆ పరిమితులు కూడా ఎత్తివేసేందుకు సిద్ధం అవుతోంది. ఇందుకోసం ఉచిత ప్రభుత్వ విద్య,ఆర్థికసాయం పెంపు,సంతానోత్పత్తి చికిత్సల్లో భారీ రాయితీలు,సబ్సిడీలుఎరవేస్తోంది. ప్రత్యేకంగా మహిళలకు ఓవర్‌టైమ్ వర్కులోడ్‌పై నిషేధం విధిస్తే వైవాహిక జీవితం పట్ల ఆసక్తిపెరుగుతుందని భావిస్తోంది. ఏది ఎలా ఉన్నా ఆసియాలోనే అతిపెద్ద దేశం అయిన డ్రాగన్ ఇపుడు సంతానత్పోత్తిని పెంచుకోడానికి నగదు రివార్డులు ప్రకటించింది. ఒకప్పుడు పరిమితులు విధించిన దేశం ఇపుడు జనాభా పెరుగుదలకు అవసరమైన అన్ని ప్రణాళికలను ఆచరిస్తూ ప్రత్యేకించి యువతను ఆకట్టుకునేందుకు తాపత్రయపడుతున్నది. ఎంతమేర విజయం సాధిస్తుందనేది యువత స్పందనపైనే ఆధారపడి ఉందనడంలో ఎలాంటి సందేహంలేదు.

కాలం మారినా, స్థలం మారినా మనసు మారదు. దాని స్థలంలోనే అది ఉంటుంది.



మిల్టన్

వస్త్రధారణ మనసును తెలిపేదిగా ఉండాలి.అంటే వస్త్రాలను బట్టిమనసు శుభ్రతను అర్థం చేసుకోగలగాలి.



మహాత్మాగాంధీజీ

## ప్రజావాక్కు



### మెరుపు సమావేశాలు

**పార్లమెంట్** వర్షాకాల సమావేశాలు ముగిసి నెల తిరగలేదు. శీతాకాల సమావేశాలకు ఇంకా చాలా వ్యవధి ఉంది. ఇప్పుడు ప్రభుత్వం ఆకస్మికంగా ప్రకటించింది. ఈనెలలో ఐదు రోజుల ప్రత్యేక సమావేశాలు జరపబోతున్నట్లు.అయితే వాటిలో ఏమి చర్చించదలచారో,ఉద్దేశమేమిటో చెప్పలేదు. ఎజెండా తెలియక అనధికార (అంటే అధికార పార్టీ మినహా) పార్టీలు తమ జెండాల కర్రలతో బుర్రలు గోక్కుంటున్నాయి.తమ ఊహాలకు మీడియాతోసహా అవిపదును పెడుతున్నాయి.నిర్ణయాలుపెద్దవైనా, ప్రముఖమైనా సరేఆకస్మికంగా,ఆశ్చర్యపరుస్తూ దేశానికి ప్రకటించడం ప్రధాని మోడీకి అలవాటు. నోట్లరద్దు, సర్జికల్ స్ట్రైక్, లాక్‌డౌన్ లాంటివి అలా ప్రకటించబడ్డవే. అయితే వాటిని పార్లమెంట్ వేదికగా ప్రకటించలేదు. ఇప్పుడు సమావేశాలు హఠాత్తుగా ప్రకటించడం అంటే ఇంకా పెద్ద విషయమేదో ఉండొచ్చు అనిపిస్తుంది.మనం కూడా మన ఊహాశక్తి మేరకు ఆలోచిస్తే మొదటిగా తట్టేది జమిలి ఎన్నికల అంశం. ఎన్నికల అంశమే అసలు ఎజెండా అనిపిస్తోంది.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### వ్యవహారశైలి మారాలి

**ఒకప్పుడు** అధికార, ప్రతిపక్ష సభ్యులు హుందాగా సద్విమర్శలు చేసుకునేవారు.సునిశితమైన వ్యాఖ్యలతో రాజకీయపరమైన సిద్ధాంతపరమైన లోపాలను ప్రస్తావించేవారు.చట్టసభల లోపల, వెలుపల స్నేహభావంతో మెలిగి తమ వ్యక్తిత్వాలతో ప్రజలను ఆకట్టుకునేవారు. కానీ ఇప్పటి పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నంగా మారిపోయింది.నేటి మన రాజకీయపార్టీల నాయకులు తిట్లు,అశ్లీలమైన పదాలతో బూతుపురాణాలకు సైతం దిగుతున్నారు. పరస్పరదాడులు, ప్రతికారాలకు పాల్పడుతున్నారు. ఈ చర్యలవల్ల ప్రజల్లో రాజకీయాలన్నా, పార్టీల నాయకులన్నా ప్రేమ భావన తగ్గిపోయి చులకనభావం ఏర్పడుతున్నది.

-టి.తులసీమోహన్, గుంటూరుజిల్లా

### ఇక లావాదేవీలు పారదర్శకం

గ్రామ పంచాయతీల్లో ఆగస్టు 15నుంచి నగదురహిత చెల్లింపులు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది.గ్రామ పంచాయతీల్లో ఇంటిపన్ను,కొళాయి పన్ను, భవనాల అద్దెలు, భవన నిర్మాణ అనుమతి ఫీజులు తదితర చెల్లింపులన్నీ తప్పనిసరిగా డిజిటల్ పద్ధతుల్లోనే చెల్లించాల్సి ఉంటుంది. గ్రామ పంచాయతీ పేరుపై ప్రత్యేకంగా తెరిచిన బ్యాంకు ఖాతాను ఫోన్‌పే, గూగుల్‌పేకు అనుసంధానం చేసి లావాదేవీలకు అవకాశం కల్పిస్తారు.

-సి. చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

### రైళ్ల రద్దుతో సమస్యలు

**కాజీపేట** బల్లార్షా సెక్షన్‌లో మూడవ రైల్వే లైను దాదాపు పూర్తి కావస్తున్నది. ఈలైనుతో ఈ మార్గంలో రైళ్ల ఆలస్యం లేకుండా వేగంతో, అదనపు ప్యాసింజర్ రైళ్లు, కొన్ని అదనపు హాల్టులతో ప్రయాణం సుఖమయంగా ఆనందంగా ఉంటుందని ఈ ప్రాంత ప్రజలు చాలా సంతోషపడ్డారు. కానీ రైల్వేవారు ఈ ఆశను అడియాసచేస్తున్నారు.దాదాపు సంవత్సరంనుండి ఇంటర్ లాకింగ్, నాన్ ఇంటర్ లాకింగ్ ఇంకా ఇతర సాంకేతిక సమస్యల పేరుతో ఈ మార్గంలోప్రజలకు అందుబాటులో ఉండే ప్యాసింజర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను తరచుగా రద్దుచేస్తున్నారు. రద్దులను ఎప్పటికప్పుడు పొడిగిస్తున్నారు. ఫలితంగా ఏ రైలు ఎప్పుడు నడుస్తుందో ఎప్పుడు రద్దుఅవుతుందో తెలియక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రైల్వేశాఖ పలు సాంకేతిక సమస్యలతో రైళ్లను రద్దు చేస్తున్నారు కావచ్చు. కానీ దీర్ఘకాలంగా రైళ్లను రద్దు చేయడం శోచనీయమైన విషయం.

-దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

### యువతకు ఉపాధి కల్పించండి!

ఏ రాజకీయ పార్టీ అయినా హామీలు ఇచ్చేముందు దేశ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని, అన్ని కోణాల్లో ఆలోచించి ఒక నిర్ణయంతీసుకోవాలి.ఇచ్చే హామీలు ఆచరణయోగ్యమా? కాదా? అందుకు తగిన వనరులున్నాయా ప్రత్యామ్నాయ మార్గాలు ఏమిటి? తదితర అంశాలను నిపుణులతో చర్చించి హామీలివ్వాలి. అంతేకాని తమ స్వార్థం కోసం ఉచిత పథకాలు ప్రకటించి దేశాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేయ్యడం భావ్యంకాదు. చేసింది చెప్పుకోవడం సులభం.కానీ చెప్పింది చేయడం కష్టమని హామీలు గుప్పించే నాయకులు గుర్తించాలి. ఉచితాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వస్తే, ఆతరువాత దేశ ఆర్థిక పరిస్థితి, దేశ భవిష్యత్తును కాపాడేదెవరు? ఈ విషయంపై రాజకీయ పార్టీ నేతలందరూ బాగా ఆలోచించి యువతకు ఉపాధి కల్పించడంలో శ్రద్ధ చూపాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### పెరుగుతున్న హింసావాదం

**ఇటీవల** కాలంలో మనదేశంలో హింసావాదం పెరిగిపోతుంది. దీనికి కారణం చలన చిత్రాలు యూట్యూబ్‌లు. దేశరాజధాని ఢిల్లీలో జరిగిన కొన్ని హత్యలు భయంకరంగా ఉన్నాయి. ఒక యువతిని చంపి ముక్కలు ముక్కలుగా నరికి అక్కడక్కడ వెదజల్లడం, శవాలను నరికి ఫ్రిజ్‌ల్లో ఉంచడం ఇటువంటి నేరాలు చూస్తుంటే మనం ఎక్కడఉన్నాం. ఇండియాలోనా లేక విదేశాలలోనా? మనదేశంలో హింసావాదం మంచిదికాదు.

-ఎస్.రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రాజకీయ నేతల తీరు మారేదెప్పుడు?

***ఢిల్లీ నుండి గల్లీ వరకు దాదాపు అందరూ ప్రజా ప్రతినిధులు అదుపు తప్పి దిగజారిన భాషనే మాట్లాడుతున్నారు. ఎమ్మెల్యేలు, ఎంపిలు మంత్రులు సైతం తమ స్థాయిని మరిచి శాసనసభల్లోనూ, బహిరంగ సభల్లోనూ,టివిచర్చల్లోనూ తిట్లపురాణం మొదలెట్టారు. వ్యక్తిగత దూషణలు శృతిమించి బూతులు మాట్లాడుతున్నారు. కుటుంబ సభ్యులను కూడా బజారుకు లాగి కువిమర్శలు చేస్తున్నారు. వీధి రౌడీలవలే పోటీలుపడి ఛాలెంజ్‌లు విసురుతున్నారు. బహిరంగ సభల్లో, పత్రికా సమావేశాల్లో సైతం తొడలు కొడుతూ అసభ్యంగా మాట్లాడుతున్నారు.***

**డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్**

సృష్టిలో భాష ద్వారా భావ వ్యక్తీకరణ చేసే శక్తి ఒక్క మనిషికే ఉంది. పక్షులకు, జంతువులకూ, వృక్షాలకు జీవం ఉంది. వాటి మధ్య కూడా వాటికి అర్థమయ్యే భాష,భావం ఉన్నాయేమో! మనకు తెలియదు. మనకు తెలియనంత మాత్రాన వాటి మధ్య పరస్పర భావ ప్రసారం లేదని చెప్పలేం. సకల జీవ రాసులలో ఏక కణ జీవి నుండి నేటి ఉదాత్త మానవుడుగామనిషి పరిణామం చెందాడు.ఆ క్రమంలో అతని మెదడు బాగా అభివృద్ధి చెందింది.అది భౌతిక రూపంలో మన తలలోకనిపించే ఒక కొవ్వు ముద్ద. కంప్యూటర్‌లో ఉండే అతి సున్నితమైన 'ప్రాససర్' వంటిది. ఈ మెదడులో నుండి ఉద్భవించే ఆలోచనలు, భావాలు, ఊహాలు, కల్పనలు, వివేచన మన కంటికి కనిపించకున్నామనల్ని నడిపించేవి, కార్యోన్ముఖుణ్ణి చేసేవే ఆ ఆలోచనలు. దీనినేమనం మనసు అని కూడా అంటాం. మనసు కంటికి కనిపించదు. అది మనోభావాల సముచ్ఛయం. అనుభవాల నుండి ఏర్పడిన అనుభూతలసారం. ఇప్పుడు 21వ శతాబ్దంలో మనిషి 'నాగరికత' (బయటకు కనిపించే వేష,భాషలు, ఆహారం, తీసుకోవడం మొదలైనవి)ను సంస్కృతిని సంతరించుకొని సంస్కార మానవుడిగా అభివృద్ధిని సాధించాడు. ఈ సంస్కృతి మన ప్రవర్తన, మాట తీరు, ఉపయోగించే భాష, మన మనోభావాలు, నమ్మకాలు, విశ్వాసాలు మొదలైనవి ఈ సంస్కృతి ద్వారా వ్యక్తమవుతుంది. ఈ సంస్కృతి, సమాజంలో మనిషి బాహ్యప్రవర్తనను, నమ్మకాలను, విశ్వాసాలను ప్రతిబింబిస్తుంది. అయితే ఈ నాగరికత, సంస్కృతులు, దేశ కాలాలతోపాటు, మానవ అవసరాలకు అనుగుణంగా మన వేషం, భాష,సంస్కృతి మారుతుంది.ఏది శాశ్వతం కాదు. ఇవి వివిధ దేశాలలో, ప్రాంతాలలో, జాతులలో భిన్నత్వం కలిగి ఉంటుంది. నాగరికత, సంస్కృతులు కొన్నిసార్లు స్వతహాగా పుట్టవచ్చు. మరికొన్ని సార్లు ఇతర దేశాలను, జాతులను, మనుషులను, అనుసరిస్తూ అనుకరిస్తూ ఏర్పడతాయి. ఒక సంస్కృతి అనేక ఉప సంస్కృతుల సమ్మేళనం. మనిషి ఉపయోగించే భాష, యాస, మన సంస్కృతిని, సభ్యతను, భాష సొగసును తెలియ చేస్తుంది. అందువల్ల రాజ్యపాలనా సిద్ధాంతాలలో ఉత్తమోత్తమ పాలనా సిద్ధాంతంగా ప్రజాస్వామ్యం ఉత్తమైనదని ప్రపంచ మేధావులు, రాజనీతి తత్త్వవేత్తలు నిర్ణయించారు. ప్రజాస్వామ్యవ్యవస్థకు వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటనా స్వాతంత్ర్యం ప్రాణం వంటివి. అందుకే అన్ని ప్రజాస్వామిక దేశాలు రాజ్యాంగబద్ధంగా తమ పౌరులకు ఈ వాక్ స్వాతంత్ర్య, భావ ప్రకటనా స్వాతంత్ర్యం, పత్రికా స్వాతంత్ర్యం అనే పౌరహక్కులను ప్రసాదించాయి. విశ్వ మానవ హక్కుల ప్రకటనకు, ఐక్యరాజ్యసమితి ప్రాధాన్యతను ఇచ్చింది. మనదేశం 1947 స్వాతంత్ర్యంపొందిన తరువాత డా. బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన మన భారత రాజ్యాంగం భారత పౌరులందరికీ కుల,మత, భాష, ప్రాంతం, జాతి, రంగు, ధనిక, పేద, స్త్రీ, పురుష, బేధం లేకుండా భారత పౌరులందరికీ, ఈ పౌర హక్కులను ప్రసాదించింది. 1950 నుండి రాజ్యాంగం అమలులోకి వచ్చింది.ఈ పౌర హక్కుల అమలుపై హేతుబద్ధమైన ఆంక్షలు ఉంటాయి. చట్టబద్ధమైన పరిమితులకు లోబడి ఈ పౌర హక్కులను పౌరులు ఉపయోగించాలి. వీటికి రాజ్యంగ రక్షణ ఉంటుంది.ఉన్నత న్యాయస్థానాలు హైకోర్టు, సుప్రీంకోర్టు వీటిని కాపాడుతాయి. ప్రజాస్వామ్యంలో పౌరులకు బలమైన ఆయుధం వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటనా స్వాతంత్ర్యం ముఖ్యమైనవి. వీటిని పౌరులు బహు జాగ్రత్తగా ఉపయోగించాలి.ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ భావ ప్రకటనా స్వేచ్ఛఉంది.తమ భావాలను అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేయవచ్చు.అయితే ఆ విమర్శలు నాగరికంగా రాజ్యాంగం నిర్దేశించినట్లు మాత్రమే ఉపయోగించాలి. ఇతరుల గౌరవానికి భంగకరంగా మాట్లాడరాదు. అలా మాట్లాడినందుకే ఇటీవల రాహుల్ గాంధీ పరువు నష్టం దావాను ఎదుర్కొన్నారు.



ప్రజాస్వామ్యంలో ప్రజల ఓట్ల ద్వారా ఎన్నికైన ప్రభుత్వం ప్రజలకు బాధ్యత వహించాలి. రాజకీయ పార్టీలు తాము ఎన్నికల ప్రణాళికలో ప్రజలకు ఇచ్చిన హామీలను, వాగ్దానాలను తప్పక నెరవేర్చాలి. ఆ నైతిక బాధ్యత ఎన్నికైన ప్రభుత్వానికి ఉంటుంది. అవి నెరవేర్చనప్పుడు తాము మోసపోయామని ప్రజలు భావిస్తారు.ఆగ్రావేశాలకు లోనవుతారు.సామాన్య ప్రజలు, ప్రతిపక్ష నాయకులు, అధికారపక్ష ప్రజాప్రతినిధులు గ్రామపంచాయతీ వార్డు మెంబరు మొదలుకొని ఎమ్మెల్యేలు, ఎంపిలు,కేంద్ర,రాష్ట్ర మంత్రులు తమ అభిప్రాయాలను, భావాలను,ఆవేదనను వ్యక్తపరచడానికి పార్లమెంటరీ భాషను మాత్రమే ఉపయోగించాలి. ఈ విమర్శలు వ్యక్తిగతం కాకుండా, గౌరవప్రదంగా తమ అభిప్రాయాలనుగణాంక వివరాలతో లాజికల్‌గా మాట్లాడవచ్చు. గతంలో నేతలు శాసన సభల్లో, లేదా బహిరంగ సభల్లో ఏ విషయంపై మాట్లాడినా దానిలో 'విషయం' ఉండేది. గౌరవప్రదమైన మాటల్లో, గణాంక ఆధారాలతో, హేతుబద్ధంగా మాట్లాడేవారు. వారి మాటల్లో నిజం, పదును, సూటితనం, ప్రజాసంక్షేమ దృష్టి ఉండేవి. అధికారపక్షం వారు సైతం ఈ ప్రతిపక్ష నాయకుల మాటలకు, విమర్శలకు గౌరవం ఇచ్చేవారు. అలాగే పార్లమెంటులో ఎందరో ఉద్దండ ప్రతిపక్ష నాయకులు ఉండేవారు.వారి విమర్శలను, సలహాలను సూచనలను ప్రధాన మంత్రితోసహా అందరూ గౌరవంగా స్వీకరించేవారు. వారి మాటల్లో హాస్యం, వ్యంగ్యం, చలోక్తులు, సరసోక్తులు, విసుర్లు ఉండేవి. కవిత్వం, గానం, మొదలైనవి సభికులను ఆకట్టుకొనేవి. ఇప్పుడు రోజులు మారాయి. అధికారపక్షం, ప్రతిపక్షం అనే తేడాలేదు. ఢిల్లీ నుండి గల్లీ వరకు దాదాపు అందరూ ప్రజాప్రతినిధులు అదుపు తప్పి దిగజారిన భాషనే మాట్లాడుతున్నారు. ఎమ్మెల్యేలు, ఎంపిలు మంత్రులు సైతం తమ స్థాయిని మరిచి శాసనసభల్లోనూ, బహిరంగ సభల్లోనూ,టివిచర్చల్లోనూ తిట్లపురాణం మొదలెట్టారు. వ్యక్తిగత దూషణలు శృతిమించి బూతులు మాట్లాడుతున్నారు. కుటుంబ సభ్యులను కూడా బజారుకు లాగి కువిమర్శలు చేస్తున్నారు.వీధి రౌడీలవలే పోటీలు పడి ఛాలెంజ్‌లు విసురుతున్నారు. బహిరంగ సభల్లో, పత్రికా సమావేశాల్లో సైతం తొడలు కొడుతూ అసభ్యంగా మాట్లాడుతున్నారు.చంపుతాం, నరుకుతాం, పాతాళంలో పాతిపెడతాం, బంగాళాఖాతంలో విసిరేస్తాం, తాటతీస్తామంటూ దూషణపర్వం అందుకుంటున్నారు. ఇక సోషల్ మీడియాలో ఆడియోలు, వీడియోలు ఈ తిట్లపురాణాలను యధాతథంగా పోస్టులు పెడుతున్నారు. ఈవీడియోలు వివిధ గ్రూపుల్లో పదేపదే వైరల్ చేస్తున్నారు. వీటిప్రభావం చదువుకునే యువతపై, విద్యార్థులపై చెడుప్రభావాన్ని చూపుతున్నాయి.రాజకీయాలంటేనే బూతూపురాణం అనే అభిప్రాయాన్ని కలిగిస్తున్నాయి. రాజకీయ నాయకులు అంటేనే ప్రజలకు అసహ్యం కలుగుతుంది. రానున్న ఎన్నికల్లో ఈ కాబోయే ప్రజాప్రతినిధులు రాష్ట్రాలను, ఏలే నేతలు భావితరాలకు ఇచ్చే సందేశం,సంస్కృతి ఇదేనా? వారి ప్రవర్తనలో మార్పురాదా?ఇదేనా వారు అనుసరించే సభ్యతా? సంస్కారం? ఈ దేశంలో ఓటర్లు తమఓటును మందు బాటిళ్లకు,కరెన్సీనోట్లకు, బిర్యానీ పొట్లాలకు బానిసలైనంత వరకు రాజకీయ నాయకులు మోసాలు చేస్తూనేఉంటారు. బూటకపు వాగ్దానాలు చేస్తూనే ఉంటారు. పేదలు కూడా ఈ ఉచితాల భిక్షకు బాగా మరిగారు. తమ భవితను నిర్ణయించే, పవిత్రమైన ఓటును స్వచ్ఛందంగా అమ్ముకొంటున్నారు. ఓటు హక్కు అంగడి సరుకైంది. ప్రజలు తమకు తాము అమ్మకానికి సిద్ధపడ్డాక కొనేవాడు ఏలానూఉంటారు.ఓటర్లు ఇకనైనా కళ్లుతెరవాలి. ప్రజాస్వామికవాదులు,మేధావులు, విద్యావంతులు ముందుకురావాలి. కవులు, కళాకారులు, తమకులాలకు, గళాలకు పని చెప్పాలి. జూలు విధిలించి, ఐక్యంగా ప్రజలను చైతన్యపరచి రానున్న ఎన్నికల్లో ఇలాంటిఅధమ స్థాయి నాయకులకు గట్టిగా గుణపాఠం నేర్పాలి.వారి మాటలు, నడతతీరు గౌరవప్రదంగా మారేంతవరకు వారిని పార్టీలకు అతీతంగా దూరం పెట్టాలి. స్వప్రయోజనాల కోసం, పదవుల కోసం ఎన్నికైనపార్టీ సిద్ధాంతాలకు తిలోదకాలుఇచ్చి పార్టీలను ఫిరాయించేవారిని మీడియా ఎండగట్టాలి. వారి గతచరిత్ర తవ్వితీయాలి. గతంలో చేసిన బూటకపు వాగ్దానాల ఆడియోలు, వీడియోలు ప్రజల ముందు ప్రదర్శించాలి. సోషల్ మీడియా బాధ్యతగా రాజకీయ నాయకుల అవినీతి, క్రిమినల్ చరిత్రను,చీకటి భాగోతాలు, భూకబ్జాలు వెలికితీసి ప్రజల ముందు పెట్టాలి. మీడియాసంస్థలు ఈ విషయంలో ప్రజలకోసం ముందుకు రావాలి.ప్రజాస్వామ్యాన్ని కాపాడే బాధ్యత మీడియాపై కూడాఉంది. మన మానవ నాగరికత, సాంస్కృతిక విలువలు, దేశప్రతిష్ఠను కాపాడే బాధ్యతప్రతి ఒక్కరిపై ఉంది. మాట్లాడగలిగే చైతన్యం కలిగినవారు మౌనందాల్చడం క్షంతవ్యం కాదు. ●

# గురుబ్రహ్మాలు స్ఫూర్తిదాతలు, తేజోదీప్తులు



**పరిమి శ్యామలా రాధాకృష్ణ**

గురుబ్రహ్మాలు స్ఫూర్తి ప్రదాతలు తేజోదీప్తులు. రేపు గురుపూజోత్సవం! మనమీ పండుగ చేసుకోవడానికి కారణభూతుడు ఒక ఆదర్శ ఉపాధ్యాయుడుగా జీవితాన్ని ఆరంభించి మొదటి పౌరుడుగా భారత రాష్ట్ర పదవీ దశకు ఎదిగిన శ్రీసర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని తాను గురువై భారతమాతబిడ్డలను తరగతి గదుల్లో భావిపౌరులుగా,మానవతా విలువలను పెంచి, తీర్చిదిద్దమని, గురువులను ఈ పండుగ జరుపుకోమన్నారు. తత్వవేత్తగా, విద్యావేత్తగా, రాజనీతిజ్ఞుడుగా ఆయన సాధించిన విజయాలు అసామాన్యమైనవి రస్సెల్ బ్రిటిష్ ప్రముఖతత్వవేత్త, తార్కికుడు, చరిత్రకారుడు,శాంతివాది, ఉపాధ్యాయుని గురించి ప్రస్తావించినప్పుడు వారు అన్నమాటలు, ఉపాధ్యాయుడు ఒక కళాకారుడు, తత్వవేత్త, తనొక వ్యక్తిత్వం కలిగి,తనలోని అంతర్గత సృజనాత్మక శక్తి నిర్దేశించినప్పుడు మాత్రమే తన విద్యుక్తధర్మాన్ని సక్రమంగా నేరవేర్చగలడు. ఉపాధ్యాయుడొక వైద్యుడులాంటివాడే. తన వృత్తికి సంబంధించిన నిర్ణయాలు తీసుకునే అధికారం గురువుకుండాలి. 'యద్భావం తత్ భవతి' ఎవరు ఏవిధంగా తలిస్తే, వారు ఆవిధంగా తయారవుతారు.కానీ ఆభావం,మంచి ఆలోచన, మనుషులు, పరిస్థితుల పట్ల సదవగాహన కలగడానికి, నిజాయితీగల నైతిక జీవన శైలికి, మన ఇంటి వాతావరణం, మిత్రులు, సమాజ ప్రభావం మనమీద పడుతుంది. సాధారణ మనుషులు తమ లక్ష్యాలను సాధించాలంటే మొదట ఆత్మవిశ్వాసం కావాలి. అది అన్ని శక్తులకన్నా మిన్న. ఆపై దైవ విశ్వాసం అంటూ యువతను లేపండి.వారిలో కలిగే అలజడి, ఒత్తిడి, భావోద్వేగాల సమతౌల్యత సంతరించుకునేలా ఆత్మస్థైర్యం పుంజుకోవాలి.అందు తల్లిదండ్రులు,గురువులిచ్చే సలహాలను గౌరవించాలి. విద్యఅన్నది వ్యక్తిత్వాన్నిపెంచి,వినమ్రతను పెంచి,అహంకారం, కోపం, ఈర్ష్య, కోరికలు లాంటి ప్రతికూల భావోద్వేగాలు దుఃఖహేతువులు. బలమే జీవనం, బలహీనతేమరణం. ఉపాధ్యాయుడు ఆరుబయట చెట్టుకింద విద్యార్థులకు చెట్టుకు తగిలించిన నల్లబల్లమీద రాస్తూ బోధించే పద్ధతి,ఎసి తరగతులు, డిజిటల్ విన్యాసంతో బోధనా పద్ధతికన్నా పిల్లలను, ఆకట్టుకుంటుందంటే అందుకు అక్షరాలా ఆ ఉపాధ్యాయుడు/ ఉపాధ్యాయిని వారి హృదయాలపై మృదువుగా నిపుణతతో వేసిన ముద్రకాదంటారా?మీ క్లాస్ మిస్ అవుతానన్న గాభరా, హమ్మయ్య! జ్వరమున్నా, అమ్మను దాటుకుని వచ్చేసా టీచర్! ఎందుకు ఆ టీచర్ క్లాస్ బెల్‌కొట్టినప్పుడు, విడిచి వేరే క్లాసుకుపోవడం మనస్కరించకపోవడం?ఉపాధ్యాయుని ప్రభావం, చిన్నారుల మీద, వారి తల్లిదండ్రులు సమాజం మీద ఎంతేన ఉంటుందంటే అలాంటి ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి జాతీయ,రాష్ట్రజిల్లా స్థాయిలో గౌరవ పురస్కారం అందించే ప్రభుత్వాలకు జోహారులు.సరస్వతిని అందించగానే సరికాదు. వారిలో జీవిత విలువలు నేర్పాలి.వారిలోని అంతర్గత నైపుణ్యాలను వెలికి తీసి వాటిని సానబెట్టడానికి తల్లిదండ్రులను మేల్కొల్పాలి. ఉపాధ్యాయుడు సిలబస్ ముగించడమే కాదు సందర్భోచితంగా ముచ్చటయిన నీతికథలను పురాణాల నుండి చెబుతూ కొంత హాస్యాన్ని జోడిస్తే ఆ గురువు వాక్యం వేదవాక్యము కాదా. దేశ భవిష్యత్తుకు ప్రణాళిక రచించాలనుకుంటే, మీ పిల్లలను చదివించగానే సరికాదు. వారు గొప్ప శాస్త్రజ్ఞులు, సాంకేతిక నిపుణులై, తగిన ఆదాయాన్ని పొందగానే సరికాదు. వారిలో మానవత్వం, దయ, ప్రేమ, పేదల పట్ల సానుభూతి, దేశభక్తి లాంటిఅనుకూల ప్రవృత్తులు లేనిచో అది పరిపూర్ణ విద్యకాదు. అలాంటివిద్యను అందించినవారు గురువులే కాదు, అవి విద్యాలయాలే కావు అని సర్వేపల్లిగారు ఖండించారు.కౌమారంలో శారీరక,మానసిక మార్పుల సమస్యలను తల్లిదండ్రులకు చెప్పుకోలేక, స్నేహితులతో తమ సమస్యలను పంచుకోలేని బిడియం,అధ్యాపకులను అసలు సంప్రదించలేక భయాందోళన, ఒత్తిడితో చిరాకు, జుగుప్స, కోపాలకు లోనై డ్రగ్స్, తాగుడుకు బానిసలై దేశానికి యువత వనరులై ఉపయుక్తం కాలేకపోవడం మాటటుంచి సంఘవిద్రోహక చర్యలకు పాల్పడతారంటే ఆశ్చర్యంలేదు. అలాంటి పిల్లలకు విద్యబోధన గురువులకు కత్తిమీదసాములాంటిది.అందులోనూ నేటి పాఠశాలల్లో అరకొర సదుపాయాలతో క్రమశిక్షణతో విద్యనేర్పడం కష్టతరమనుకుంటే లాభం లేదు. అది గురువుదే బృహత్తర బాధ్యత. మంచి ఆలోచనలు,సరైన అవగాహన ప్రకృతి అంతటి సింప్లిసిటీ పర్యావరణరక్షణకు మంచి అలవాట్లతో మంచి జీవితం, మానసిక శారీరక సమతౌల్యతకు అని గ్రహించేలా,తాము మార్గదర్శకులై పిల్లలోమంచిని పెంచగలిగితే ఇది డిజిటల్ యుగమైనా, ఏదీ గురువుస్థానాన్ని మార్చలేదు. ఉపాధ్యాయులకు వేతన భత్యాలకు లోటులేకుండా చేయూతనందించాలి. ●

# పటిష్టపరుస్తారనుకుంటే బలహీనపరుస్తారా?

**కైలసాని శివప్రసాద్**

ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యదేశం భారతదేశం. అదే విధంగా ప్రజాస్వామ్య విలువలు పాటించడంలో ప్రపంచంలోనే భారతదేశం అగ్రస్థానంలో ఉంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా జరుగుతున్న అనేక రాజకీయ పరిణామాలు ఆదర్శవంతమైన దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను అగాధంలోకి నెట్టివేస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తుంది.ప్రజాస్వామ్య పరిరక్షణలో దేశ ఎన్నికల సంఘం ప్రధానపాత్ర పోషిస్తుంది. ఏడు దశాబ్దాలక్రితం ఏర్పడిన ఎన్నికల సంఘం ప్రజాప్రాతినిధ్యం చట్టం 1951లోని బలహీనమైన నియమాలను ఆసరా చేసుకొని అధికారం కొరకు దేశంలోని రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇస్తూ ఉండడం దురదృష్టకరం. ఓటర్ కార్డును ఆధార్‌ను లింక్ చేసే ఎన్నికల నియమావళి అమెండమెంట్ బిల్లు 2021ను 2021వ సంవత్సరం డిసెంబరు నెల 22,23 తేదీలలో పార్లమెంటు ఉభయసభలు క్షణాల వ్యవధిలో ఓటింగ్ ప్రక్రియ లేకుండా మూజువాణి ఓటుతో ఆమోదించాయి.ఈ బిల్లు ద్వారా బోగస్ ఓటర్లను తొలగించి ఎన్నికల ప్రక్రియ ప్రక్షాళనచేసి ఎన్నికల వ్యవస్థ విశ్వసనీయత పెంచినట్లు అయిందని అప్పట్లో ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంది. కేంద్రప్రభుత్వం పరిపూర్ణ సంస్కరణలతో దేశ ఎన్నికల వ్యవస్థను పటిష్టపరుస్తుందని ఈ పరిణామం చూసిన ప్రజలందరూ ఆశించారు. భారతదేశ ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను, ఇద్దరు ఎన్నికల కమిషనర్‌లను నియమించే త్రిసభ్య కమిటీ నుంచి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తొలగిస్తూ ఇటీవల జరిగిన పార్లమెంటు సమావేశాలలో ఎన్డీయే ప్రభుత్వం ఒక ప్రత్యేక బిల్లుఆమోదించింది.ఈ పరిణామంప్రజాస్వామ్య వాదులను షాక్ గురి చేసింది. ఆ బిల్లు ప్రకారం తొలగించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి స్థానంలో ప్రధాని సూచించిన కేంద్ర కేబినెట్ మంత్రిని త్రిసభ్య కమిటీలో నియమించాల్సి ఉంది. ప్రస్తుతం సి.ఇ.సి, ఇద్దరు ఇ.సిలను నియమించే త్రిసభ్య కమిటీలో ప్రధాని, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకులు, ప్రధాని సూచించిన కేంద్ర కేబినెట్ మంత్రి ఉంటారు. ఈ త్రిసభ్య కమిటీలో ఉన్న ముగ్గురూ రాజకీయనేతలే. వీరిలో ఇద్దరు అధికారపార్టీకి చెందిన వారు కాగా ఒక్కరు ప్రతిపక్ష నేతకావడం గమనార్హం.కనుక సహజంగానే ప్రధాని, కేబినెట్ మంత్రి ఇద్దరూ సూచించిన వ్యక్తినే సి.ఇ.సి, ఈసిలుగా రాష్ట్రపతి నియమిస్తారు. ఎన్నికల వ్యవస్థనుతమ గుప్పిట్లో పెట్టుకొని తమ రాజకీయ ఆధిపత్యం అప్రతిహతంగా దేశవ్యాప్తంగా కొనసాగించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ విధమైన త్రిసభ్య కమిటీని రూపొందించినట్లు ప్రజలు భావిస్తున్నారు. ఈ పరిణామం ప్రజాస్వామ్యానికి తీవ్ర అగాధం అని కచ్చితంగా చెప్పవచ్చు. ఓటరు కార్డును ఆధార్ కార్డు లింక్ చేసి మొత్తం ఎన్నికల వ్యవస్థను ప్రక్షాళన చేసినట్టు గొప్పలు చెప్పుకున్న కేంద్ర ప్రభుత్వానికి ఎన్నికలకమిషనర్ల నియాకాలకు సంబంధించిన త్రిసభ్యకమిటీ నుంచి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తొలగించడం అప్రజాస్వామ్యకం అని గుర్తుకురాకపోవడం శోచనీయం. బోగస్ ఓటర్ల విషయంలో రాజకీయ పార్టీలు అప్రమత్తంగా వ్యవహరిస్తూ ఉంటాయి.ఏమాత్రం అనుమానం ఉన్నా సంబంధిత ఎన్నికల సంఘానికి రాజకీయపార్టీలు ఫిర్యాదులు చేసే పరిస్థితి ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బోగస్ ఓటర్ల విషయంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలే దీనికి నిదర్శనం. ఓటర్‌కార్డుకు ఆధార్ లింకు చేయడం మంచి నిర్ణయమేఅయినా చేయవలసిన ఎన్నికల సంస్కరణలతో పోలిస్తే అది రేణువంత అనడంలో ఎటువంటి సందేహం లేదు. ప్రస్తుతం ఎన్నికలలో పరిమితికి మించి జరుగుతున్న ధన ప్రవాహాన్ని అరికట్టవలసిన బాధ్యత ఎన్నికల కమిషన్‌పై ఉంది.ఈ విషయంలో ఎన్నికల సంఘం పూర్తిగా వైఫల్యం చెందింది. ఎన్నికల నియమావళి ప్రకారం శాసనసభకు పోటీచేసే అభ్యర్థి రాష్ట్రాల వారీగా 54 నుంచి 70 లక్షలు, పార్లమెంటుకు పోటీ చేసే అభ్యర్థి 70 నుంచి 95 లక్షలు ఎన్నికల కోడ్ ప్రారంభం అయిన నాటి నుంచి కౌంటింగ్ రోజు వరకు ఖర్చు చేయవచ్చు. ఎన్నికల్లో పోటీ చేసేప్రధాన పార్టీల అభ్యర్థులు,అభ్యర్థుల కొరకు వారి అనుచరులు చేసే పబ్లిసిటీ ఖర్చుకూడా ఈమొత్తానికంటే ఎక్కువ ఉంటుందనేది నిర్వివాదాంశం. ఎన్నికల సమయంలో ప్రధాన రాజకీయ పార్టీల అధినేతలు లేదా స్టార్ క్యాంపయినర్‌లు నిర్వహించే ఒక్కొక్క బహిరంగ సభకు ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థి అనధికారికంగా40 నుంచి 60లక్షల రూపాయల వరకు ఖర్చు చేస్తూ ఉంటారు. అదే విధంగా ఎన్నికల ముందు ఓటుకు రెండువేల నుంచి అయిదువేల రూపాయలు ఇచ్చి ఎన్నికల్లో పోటీ చేసే ప్రధాన పార్టీల అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారు.ఈ విధంగా కోట్లాది రూపాయలు ఖర్చు చేసే వ్యక్తులకే ప్రధాన రాజకీయ పార్టీలు శాసనసభ, పార్లమెంటు ఎన్నికల్లో టికెట్లు కేటాయిస్తున్నాయి. పర్యవసానంగా కోట్లాది రూపాయలు విచ్చలవిడిగా ఖర్చు చేసే పారిశ్రామికవేత్తలు, కాంట్రాక్టర్లు, వ్యాపారవేత్తలు ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులుగా ఎన్నికల బరిలో నిలుస్తున్నారు. ఎన్నికల్లో నెగ్గిన ఇటువంటివారికి ప్రజాసేవపై ఏమాత్రం చిత్తశుద్ధిఉంటుందో? ప్రజాస్వామ్య విలువలు, నైతిక విలువలు ఏమాత్రం పాటిస్తారో? సామాన్య మానవుడు సైతం అర్థం చేసుకోవచ్చు. అదే విధంగా ఇటీవలగెలిచిన రాజకీయ పార్టీలను వీడి అధికారపార్టీలోకి ఫిరాయింపులు ఎక్కువయ్యాయి.ఆవిధంగా పార్టీ ఫిరాయించిన వారిలో కొందరు మంత్రిపదవులు కూడాచేపట్టిన దృశ్యాలు ప్రజలు చూస్తున్నారు. ఈవిధంగా పార్టీ ఫిరాయించిన వారు పార్టీ ఫిరాయింపుల చట్టంలో ఉన్న లోపభూయిష్టమైన నియమాల వలన తమ పదవీకాలాన్ని ఎటువంటి ఆటంకాలు లేకుండా పూర్తిచేసుకుంటూ ఉండడం గమనార్హం. 1985వ సంవత్సరంలో అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీచే పార్టీఫిరాయింపుల చట్టం అమలుచేయబడింది.ఆచట్టంలో స్పీకర్ లేదా ఛైర్మన్‌కు పార్టీ ఫిరాయించిన వారిపై చర్య తీసుకునే అధికారం ఇవ్వబడింది.పార్టీఫిరాయింపుల చట్టం సక్రమంగా అమలయ్యే విషయంలో ఈ నియమమే గుదిబండగా మారింది. ఈ నియమాన్ని పునఃసమీక్ష చేయవలసిన అవసరం అధికంగా ఉంది. అనేక విషయాలపై కఠిన నియమాలు రూపొందించి ఎన్నికల సంఘం,ప్రజాప్రాతినిధ్యం చట్టం 1951,పార్టీ ఫిరాయింపుల చట్టాలను పటిష్టపరచవలసిన బాధ్యత కేంద్రప్రభుత్వంపై ఉంది. ●

# అస్వస్థతతో ఆసుపత్రిలో చేరిన సోనియా



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ స్వల్ప అస్వస్థతకు లోనయ్యారు. ఆమె జ్వరంతో బాధపడుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆమె సర్ గంగారాం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆమె ఆరోగ్యపరిస్థితి ఇపుడు నిలకడగానే ఉందని వైద్యబృందం వెల్లడించింది. వైద్యుల బృందం ఆమెను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు ఆసుపత్రి బులిటెన్ వెలువరించింది. ఇటీవలే సోనియా తన కుటుంబంతో కలిసి జమ్ముకాశ్మీర్‌లో పర్యటించారు. ఇటీవల ముంబైలో జరిగిన ఇండియా కూటమి సమావేశంలో కూడా పాల్గొన్నారు. ఛాతి ఇన్ఫెక్షన్‌తోపాటు ఆమె జ్వరంతోకూడా బాధపడుతున్నట్లు తేలింది. 76 యేళ్ల సోనియాకు గంగారాం ఆసుపత్రి వైద్యులు అన్ని పరీక్షలునిర్వహించారు. రెగ్యులర్ చెకప్‌లో భాగంగానే చికిత్స జరుగుతున్నదని వివరించారు. ఈ ఏడాది ఇప్పటివరకూ ఆమె రెండుపర్యాయాలు అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చేరారు. ఇది మూడోసారి కావడం గమనార్హం. ఈ ఏడాది జనవరి 12న వైరల్ రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్ చికిత్సకోసం సోనియా గంగారాం ఆసుపత్రిలో చేరారు. చికిత్స అనంతరం జనవరి 17న డిశ్చార్జి అయి ఇంటికి వెళ్లారు. ఆ తర్వాత మార్చి 2వ తేదీ జ్వరం కారణంగా అదే సర్ గంగారాం ఆసుపత్రిలో చేరారు. తాజాగా జ్వరం ఛాతి సంబంధ సమస్యలతో ఆమె మరోసారి గంగారాం ఆసుపత్రికి వెళ్లాల్సి వచ్చింది. జమ్ముకాశ్మీర్ పర్యటనలో సోనియా కుటుంబం నైజీన్ సరస్సులో బోటులో ప్రయాణించారు. రాహుల్, ప్రియాంక గాంధీ, ఆమె భర్త రాబర్ట్ వాద్రా కూడా రెండురోజులపాటు శ్రీనగర్‌లో గడిపి అక్కడినుంచి గుల్మార్గ్‌కువెళ్లారు. కొన్నేళ్లుగా శ్రీనగర్‌లోని రైన్‌వారి ప్రాంతంలోని ఒక హోటల్‌లోరెండు రోజులు నిద్రచేయడం గాంధీ కుటుంబానికి సెంటిమెంట్‌గా వస్తోంది. మరోవైపు ఇటీవల ఆగస్టు 31, సెప్టెంబరు 1వ తేదీ ముంబయిలో జరిగిన ఇండియా భేటీకి కూడా హాజరయ్యారు. అలసిపోవడం వల్లనే ఆమె అస్వస్థతకు గురయ్యారని విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించినట్లు తేలింది.

# వన్ ఎలక్షన్ కమిటీకి న్యాయశాఖ సిఫారసులు

## రామ్‌నాథ్‌కోవింద్‌ను కలిసిన ఉన్నతాధికారులు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** వన్‌నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు అమలుకు సాధ్యాసాధ్యాలపై నియమించిన కమిటీ ఛైర్మన్‌కు న్యాయమంత్రిత్వశాఖ తన వివరణను అందచేసింది. కమిటీకి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు ఏకకాలంలో అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల నిర్వహణపై తన సమగ్ర నివేదికను అందచేసింది. ఇందుకు సంబంధించి లోక్‌సభ, అసెంబ్లీలు, స్థానిక సంస్థల ఎన్నికలను ఏకకాలంలో నిర్వహణకున్న సాధ్యాసాధ్యాలపై పలు సిఫారసులు కూడా చేసింది. న్యాయశాఖ కార్యదర్శి నితేన్ చంద్ర, లోక్‌సభ సెక్రటరీ రీటా వశిష్ట మరికొందరు కోవింద్‌ను ఆదివారం మధ్యాహ్నం కలిసి తమ సిఫారసులు అందచేసారు. ఉన్నతస్థాయి కమిటీకి న్యాయశాఖ కార్యదర్శి నితేన్ చంద్ర కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. ఇకలోక్‌సభ కార్యదర్శి వశిష్ట ప్రభుత్వశాఖ ఎన్నికలు, ప్రజాప్రాతినిధ్య చట్టం నిబంధనలు వంటి వాటిని పర్యవేక్షిస్తుంది. ముందు న్యాయశాఖకు సంబంధించిన సిఫారసులను ఛైర్మన్‌కు నివేదించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా కాంగ్రెస్‌నేత అధిర్‌రంజన్‌చౌదరి ఈ కమిటీలో సభ్యునిగా కొనసాగేందుకు తిరస్కరించారు. వన్‌నేషన్ వన్ ఎలక్షన్ ప్రతిపాదనను పరిశీలించేందుకు ఏర్పాటయిన ఈ కమిటీలో సభ్యత్వం కేవలం లాంఛనమేనని, కంటితుడుపు చర్య మాత్రమేనని చౌదరి అన్నారు. ఎంచేయాలో కూడా కమిటీకి సూచించే అజెండా ఉన్న కమిటీలో తాను సభ్యుడుగా కొనసాగడం అనవసరమని పేర్కొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు లేఖరాస్తూ అధిర్ కేంద్రం ప్రతిపాదనలను ప్రశ్నించారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఈప్రతిపాదన తీసుకురావడం, హడావిడిగా కమిటీని ఏర్పాటుచేయడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ స్వార్థ ప్రయోజనాలకోసమే ఈ కమిటీ ఏర్పాటయిందని ఆయన విమర్శించారు. రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లిఖార్జున్‌ఖర్గేను విస్మరించడంపై ఆయన ప్రశ్నలు సంధించారు.

# జమిలి ఎన్నికలపై విపక్షాలకు భయమెందుకు?



కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** జమిలి ఎన్నికలను విపక్షాలు వ్యతిరేకించడం సరికాదని కేంద్ర మంత్రి అనురాగ్‌ఠాకూర్ పేర్కొన్నారు. ఒకే పన్ను విధానానికి ప్రతీకగా నిలిచిన జీఎస్టీ అమలు సందర్భంలోనూ ప్రతిపక్షాలు ఇలాగే రాద్ధాంతంచేసాయని ఆయన విమర్శించారు. గతంలో 90వేల కోట్ల పన్నులువ సూలుచేయడమే కష్టంగా ఉండేదని, ప్రస్తుతం రూ.1.60 లక్షలకోట్లు జీఎస్టీ వసూళ్లను సాధిస్తున్నట్లు చెప్పారు. ఆ మొత్తాన్ని మౌలిక సదుపాయాలు పేదలకు ఇళ్లు, మరుగుదొడ్లు, ఉచిత టీకాలు, విమానాశ్రయాలు, వైద్యకళాశాలలు, ఎయిమ్స్ వంటి నూతన నిర్మాణాలకోసం ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. జమిలి ఎన్నికలు నిర్వహిస్తే వచ్చే నష్టం ఏంటని అనురాగ్‌ఠాకూర్‌ప్రశ్నించారు. ఏకకాలంలో ఎన్నికలు జరగడం వల్ల సమయం డబ్బు ఆదా అవుతుందని అన్నారు. ఆదా అయిన సమయాన్ని ప్రభుత్వ యంత్రాంగం పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం కేటాయించవచ్చని అన్నారు. ఈనెల 18 నుంచి 22వ తేదీవరకూ ప్రభుత్వం పార్లమెంటుప్రత్యేక సమావేశాలు నిర్వహించేందుకు సన్నద్ధం కావడంపట్ల ప్రతిపక్షాలు విమర్శించడం తగదన్నారు. ప్రభుత్వానికిప్రత్యేక సమావేశాలునిర్వహించే హక్కు ఉందని ఠాకూర్ తెలిపారు. ప్రజాస్వామ్యానికి గుర్తింపుగా పార్లమెంటు సమావేశాలు నిర్వహిస్తున్నందుకు ప్రతిపక్షాలు సంతోషించాలన్నారు. జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాల అధ్యయనానికి కేంద్రం నియమించిన కమిటీలో ప్రతిపక్ష నాయకులకు సైతం చోటు కల్పించిన అంశాన్ని ఠాకూర్ గుర్తుచేసారు. వారి అభిప్రాయాలను సైతం వెల్లడించేవీలు కల్పించామన్నారు. చర్చలపై వారికి నమ్మకం లేనందువల్లనే కమిటీనుంచి తప్పుకున్నారని విమర్శించారు. వీధుల్లో విమర్శలుచేసి పారిపోవడమే ప్రతిపక్షాల నైజమని ధ్వజమెత్తారు. ఇటీవలజరిగిన వర్షాకాల సమావేశాలే ఇందుకు నిదర్శనమని ఠాకూర్ అన్నారు.

# జమిలి ఎన్నికలంటే రాష్ట్రాలపై దాడిచేయడమే!

## కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** జమిలి ఎన్నికలు నిర్వహణ ఆలోచన భారత దేశ ఐక్యత, రాష్ట్రాలపై దాడిచేయడమేనని కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. రామ్‌నాథ్‌కమిటీని నియమించడంలో చూపించిన వేగం ఆ కమిటీకి ఇచ్చిన సూచనలు చూస్తుంటే అనుమానాలు రేకెత్తుతున్నాయని సందేహం వ్యక్తంచేసారు. అందువల్లనే ఈ కమిటీలో కొనసాగేందుకు తమ ప్రతినిధి నిరాకరించారని అన్నారు. ఒకే దేశం, ఒకే ఎన్నికలు అనేవి భారతదేశ ఐక్యతపై దాడిచేయడమేనని అన్నారు. దీనితోపాటు అన్ని రాష్ట్రాలపై దాడిచేసే ఆలోచన అని తీవ్రస్థాయిలో విమర్శలు సంధించారు. ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా బిజెపి ప్రవర్తిస్తోందని దుయ్యబట్టారు. భారత్ అంటే రాష్ట్రాల సమైక్యత అని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ వెల్లడించారు. ఈ క్రమంలోనే మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన కమిటీపైనా రాహుల్ పలు అనుమానాలు వ్యక్తంచేసారు. ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు అనేది నామమాత్రపు ప్రక్రియ మాత్రమేనని ఆకమిటీ ఏర్పాటు చేసిన సమయమే అనుమానాలకు తావిస్తోందని రాహుల్ అన్నారు. వీటికితోడు ఆకమిటీకి సూచించిన నియమ నిబంధనలు చూస్తే కమిటీ ఇవ్వాల్సిన సిఫారసులు కూడా ఇప్పటికేనిర్ణయించినట్లుగా ఉందని అందుకే జమిలి ఎన్నికలకమిటీలో కొనసాగేందుకు తమ నేత అధిర్‌రంజన్‌చౌదరి తిరస్కరించడం సరైనదేనని పార్టీప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్‌కూడా వ్యాఖ్యానించారు. వన్‌నేషన్ వన్ ఎలక్షన్ అమలుకువీలుగా మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్‌ఛైర్మన్‌గా ఎనిమిది మందిప్రముఖులతో ఒకమిటీ ఏర్పాటయింది. వెంటనే పని ప్రారంభించి సాధ్యమైనంత త్వరగా సిఫారసులు ఇవ్వాలనికేంద్రం కమిటీకిసూచించింది. ఇందుకు స్పష్టమైన గడువు ఏదీలేదు. సమావేశాలు, ఇతరకార్యక్రమాలకు సంబంధించి విధివిధానాలను అదే రూపొందించుకోవచ్చని, ఇదిప్రజల సూచనలను కూడా వింటుందని వినతులు లేఖలు స్వీకరించి అవసరమైన వాటిని తుది సిఫారసుల్లో పొందుపరిచే వీలును కూడా కల్పించినట్లు గెజిట్ నోటిఫికేషన్‌లో వెల్లడించింది.

# ఎన్నికలకు ముందు ఎంపి సిఎంకు సవాళ్లు



**భోపాల్, సెప్టెంబరు 3:** ఎన్నికలు సమీపిస్తున్న వేళ భోపాల్‌లోముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు చిక్కుసమస్యలు ఎదురవుతున్నాయి. బిజెపి ఎమ్మెల్యేతోపాటు తొమ్మిది మంది మిత్రపక్షాలకు చెంది నాయకులు హటాత్తుగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. సీనియర్ నేత మాజీ సిఎం కమల్‌నాథ్ నాయకత్వంలో రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జి రణదీప్ సింగ్ సూర్జేవాలా సమక్షంలో చేరిపోయారు. తొమ్మిది మందిలో ముగ్గురు బిజెపికి చెందిన సీనియర్లే ఉన్నారు. భన్వర్‌సింగ్ షెకావత్ గతంలో రెండు పర్యాయాలు ఎంపిలోని ఇండోర్‌ఫైవ్, ధార్ నియోజకవర్గాల నుంచి ఎన్నికయ్యారు. 2018లో జ్యోతిరాదిత్య విధేయుడు రాజ్‌వర్ధన్‌సింగ్ దట్టిగాంవ్ చేతిలో ఓటమి చవిచూసారు. ప్రస్తుతం రాజ్యవర్ధన్ శివరాజ్‌సింగ్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నారు. ఎంపి మాజీ మంత్రి సీనియర్ బిజెపి నేత ఉమాశంకర్ గుప్తా మేనల్లుడు ఆశీష్ అగ్రవాల్ గోలు కూడా కాంగ్రెస్‌లో చేరారు. తండ్రీకొడుకులు చేదీలాల్ పాండే, శివమ్ పాండేలు కూడా కట్నీ జిల్లానుంచి కాంగ్రెస్‌లో చేరిపోయారు. కొలరాస్ ప్రస్తుత ఎమ్మెల్యే వీరేంద్ర రఘువంశి కూడా బిజెపికి రాజీనామా చేసి హస్తం అందుకున్నారు. మాజీ కాంగ్రెస్ ఎమ్మెల్యే దేవేంద్రసింగ్ రఘువంశి కుమార్తె అన్న రఘువంశి, మరొక నేత అరవింద్ ధాకడ్‌లు 2020లో జ్యోతిరాదిత్య గ్రూప్‌తో బిజెపిలో చేరారు. ఇపుడు వీరిద్దరూ కూడా తిరిగి కాంగ్రెస్ పార్టీకి తిరిగి వచ్చేసారు. ఝాన్సీనుంచి రెండుసార్లు ఎంపిగా గెలిచిన సుజన్‌సింగ్ బుందేలా కుమారుడు చంద్రభూషణ్‌సింగ్ బుందేలా గుడ్డు రాజా కూడా కాంగ్రెస్ పార్టీలోచేరుతున్నట్లు ప్రకటించారు. 2020లో బద్నావర్ నియోజకవర్గం నుంచి పోటీకి టికెట్ నిరాకరించినప్పటి నుంచి బిజెపి వైఖరిపట్ల షెకావత్ తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఇండోర్, ధర్ జిల్లాల్లో ఏస్థానానికి కూడా ఆయన అభ్యర్థిత్వానికి హైకమాండ్ ఆసక్తితో లేదని తేలింది. ఇవన్నీ ముందే పసిగట్టిన షెకవాత్ తన భవిష్యత్తుకోసం కాంగ్రెస్‌లో చేరుతున్నట్లుప్రకటించారు. జ్యోతిరాదిత్య తన విధేయులతో చేరినప్పటినుంచి బిజెపి తన ప్రాథమికక్రమశిక్షణసూత్రాలను సైతం విస్మరిస్తోందని షెకావత్ దుయ్యబట్టారు. తాను ఓడించిన వారిని 35 కోట్లకు కొనుగోలుచేసారని, చిన్న మొక్కనుంచి వటవృక్షంగా పార్టీ ఎదిగేందుకు తోడ్పడిన వారినందరినీ పక్కన పెట్టారని షెకావత్ ఆరోపించారు.సింధియా విధేయుల అవినీతి వెల్లువలా కొనసాగుతోందని ఆయన ఆరోపించారు.

# వివస్త్రనుచేసిన గిరిజన యువతికి రూ.10 లక్షలసాయం

## నిందితులపై కఠిన చర్యలకు సిఎం గెహ్లాట్ ఆదేశం



**జైపూర్, సెప్టెంబరు 3:** రాష్ట్రంలోని ప్రతాప్‌ఘర్ జిల్లాలో 21 ఏళ్ల గిరిజన వివాహితను నగ్నంగా వీధుల్లో కొట్టుకుంటూ పేరేడ్‌చేసిన సంఘటనపై ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ స్పందించారు. ఆమె భర్త అత్త కుటుంబీకులే ఈ దాష్టీకానికి పాల్పడటంతో అందరినీ అరెస్టు చేసారు. ముందురోజు నిచల్‌కోట గ్రామంలో ఈ సంఘటన జరిగింది. సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లపై విస్తృతంగా వైరల్ కావడంతో పోలీసులు వెంటనే రంగంలోనికి దిగి బాధితురాలి భర్త, ఆమె మామ ఇతర బంధువులతోపాటు మరో నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. సంఘటనపై సీరియస్ అయిన ముఖ్యమంత్రి అదనపు డిజిపిని ప్రత్యేక విచారణకు నియమించారు. అంతేకాకుండా బాధితురాలికి రూ.10లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. వివాహిత మరొక వ్యక్తితో జీవిస్తోంది,రాజస్థాన్‌లో ఈ సాంప్రదాయాన్ని నాటా ప్రథా అని పిలుస్తారు. ఏడుగురిని ఈసంఘటనలో అరెస్టు చేసినప్పటికీ కాంగ్రెస్‌ప్రభుత్వంపై ప్రతిపక్ష బిజెపి విమర్శలను సంధించింది. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయనడానికి ఇదే నిదర్శనం అంటూ ధ్వజమెత్తింది. బిజెపి ఆరోపణలపై కాంగ్రెస్ స్పందిస్తూ ఇది హటాత్తుగా జరిగిన ఒక కుటుంబ సంఘటన అని ప్రభుత్వానికి ఆపాదించడం ప్రతిపక్ష విచక్షణ లేమికి నిదర్శనమంటూ కౌంటర్ ఇచ్చింది.

# రక్షాబంధన్ రోజునే అక్కాచెల్లెళ్లపై సామూహిక లైంగిక దాడి




**రాయ్‌పూర్, సెప్టెంబరు 3:** రక్షాబంధన్ కార్యక్రమంలో పాల్గొని ఇంటికి తిరిగి వస్తున్న ఇద్దరు అక్కాచెల్లెళ్లపై పదిమంది వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. రాయ్‌పూర్‌జిల్లాలోని రిమ్స్ ఆసుపత్రి సమీపంలో ఈ దురాగతం జరిగింది. ఈ సంఘటనలో ఉన్న పదిమంది నిదింతుల్లో స్థానిక బిజెపి నాయకుడి కుమారుడు కూడా ఒకరు ఉన్నట్లు తేలింది. మొత్తం పదిమందిని అరెస్టుచేసినట్లు స్థానిక పోలీసులు వెల్లడించారు. నిందితుల్లో ముగ్గురు అక్కాచెల్లెళ్లను వెంబడించి వారినుంచి నగదు, మొబైల్‌ఫోన్లను తస్కరించారు. ఆ తర్వాత మరో ఏడుగురు నిందితులు స్పాట్‌కు చేరారు. నాలుగు మోటారు సైకిళ్లపై వచ్చిన వీరు ఇద్దరినీ నిర్మానుష్య ప్రాంతానికి తీసుకువెళ్లారు. ఆతర్వాత ఒకరివెంట ఒకరు ఇద్దరిపైనా లైంగికదాడికి పాల్పడినట్లు పోలీసులకు తెలిపారు. వీరివెంట వచ్చిన ఒక వ్యక్తిని నిందితులు తీవ్రంగా కొట్టి గాయపరిచినట్లు పోలీసులు చెప్పారు. స్థానిక బిజెపి నాయకుడు లక్ష్మీనారాయణ్‌సింగ్ కుమారుడు పూనమ్‌ఠాకూర్ కూడా నిందితుల్లో ఉన్నాడు. ఆతనికి నేరచరిత్ర ఉందని గత ఆగస్టులోనే బెయిల్‌పై విడుదల యినట్లు తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండురోజులపర్యటన నిమిత్తం రాష్ట్రానికి వచ్చినపుడే జరగడం శోచనీయం.

# రష్యా డ్రోన్ల దాడికి ఉక్రెయిన్ కౌంటర్



**ఒడెస్సా, సెప్టెంబరు 3:** యేడాదికిపైగా యుద్ధం కొనసాగుతున్న ఉక్రెయిన్‌లోని ప్రముఖ ఓడరేవు నగరం ఒడెస్సాపై భారీ ఎత్తున దాడికి దిగిన రష్యా డ్రోన్లను ఉక్రెయిన్ బలగాలు కూల్చివేసాయి. దక్షిణ ఒడెస్సా ప్రాంతంపై 25 డ్రోన్లను పంపించిన రష్యాకు ఉక్రెయిన్ గట్టి కౌంటర్ ఇచ్చింది. వీటన్నింటినీ కూల్చివేసినట్లు ప్రకటించింది. రష్యా షహీద్ 136, 131 రకం డ్రోన్లను దక్షిణ, అగ్నేయ ఒడెస్సాపైకి పంపించింది. మొత్తం 22 డ్రోన్లను వాయుసేన, ఎయిర్‌డెఫెన్స్ వ్యవస్థలు కూల్చివేసినట్లు దేశ ఎయిర్‌ఫోర్స్ టెలిగ్రామ్‌ఛానల్‌లో వెల్లడించింది. ఐక్యరాజ్య సమితి మధ్యవర్తిత్వం వహించిన నల్లసముద్రపు ధాన్యం ఒప్పందంనుంచి జులైలో రష్యా తప్పుకున్నది. ఆ తర్వాతనుంచి రష్యా ఉక్రెయిన్‌లోని ఆగ్నేయ ఒడెస్సా మైకలోవ్‌ప్రాంతాలపై దాడులను తీవ్రం చేసింది. దీంతోపాటు ఒడెస్సా నౌకాశ్రయంలోని కీలక సదుపాయాలను ధ్వంసం చేసింది. ఈ పోర్టు ధాన్యం రవాణాకు అత్యంత కీలకమైంది. క్రిమియా వంతెనపై డ్రోన్ బోట్లతో దాడికిచేసిన యత్నాలను తాము తిప్పికొట్టామని రష్యా రక్షణ మంత్రిత్వశాఖ వెల్లడించింది. రెండురోజులక్రితమే తొలిసారి దాడికి యత్నించిందని మరోసారి కూడా రెండుడ్రోన్ పడవలను ఈ వంతెనపై దాడిచేసేందుకు ఉక్రెయిన్ పంపించిందని తెలిపింది. ఎవరెన్ని చెప్పినా ఉక్రెయిన్ ఎదురుదాడి ముందుకు సాగుతోందని ఆదేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వెల్లడించారు. ఇటీవలికాలంలో ఉక్రెయిన్ ఎదురుదాడులు మందగించాయని జరుగుతున్న ప్రచారాన్ని ఖండిస్తూ ఆయన ఈవిధంగా స్పందించారు.

# మెరుపుదాడుల కల్నల్‌కు మణిపూర్ ఎస్ఎస్‌పి బాధ్యతలు!



**ఇంఫాల్, సెప్టెంబరు 3:** మైన్మార్‌పై 2015లో నిర్వహించిన మెరుపుదాడులకు నేతృత్వం వహించిన రిటైర్డ్ ఆర్మీ అధికారికి మణిపూర్ హింస కట్టడి బాధ్యతలను అప్పగించారు. ఐదేళ్లపాటు ఆయనకు సీనియర్ సూపరింటెండెంట్ కంబాట్ విభాగం బాధ్యతలు ఇచ్చినట్లు హోంశాఖ ఉత్తర్వులు జారీచేసింది. గడచిన రెండునెలలుగా కొనసాగుతున్న మణిపూర్ హింసలో 170 మందివరకూ చనిపోయిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించి ఆర్మీ, ఇతర బలగాలు కూడా అక్కడే మకాం వేసాని ఈ వారంలోనే కనీసం 12 మందికిపైగా చనిపోయారు. 30 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. మైయిటీలు అధికంగా ఉన్న లోయ ప్రాంతాల్లోను, కుకీలు అధికంగా ఉండే కొండప్రాంతాల్లో ఈ ఘర్షణలు తరచూ జరుగుతున్నాయి. మణిపూర్ హైకోర్టు జారీచేసిన ఉత్తర్వులు ఈవివాదానికి కేంద్ర బిందువుగా మారాయి. మైయిటీ తెగను ఎస్టీ జాబితాలో చేర్చాలని రాష్ట్రప్రభుత్వానికి సిఫారసుచేయడమే ఇందుకు కీలకం. దీనితో తమకు ఎస్టీ సదుపాయాలు తగ్గిపోతాయన్న ఆందోళనతో కుకీలు తీవ్రంగా వ్యతిరేకించారు. చురచాంద్‌పూర్, బిష్ణుపూర్‌జిల్లాల్లోనే ఈ హింసాకాండ అత్యధికంగా కొనసాగింది. రోజురోజుకూ సన్నగిల్లుతున్న శాంతి భద్రతలపై బీరేన్‌సింగ్‌ప్రభుత్వం తీవ్రంగాపరిగణించింది. రిటైర్డ్ ఆర్మీ కల్నల్ నెక్టార్‌సంజేన్‌బామ్‌ను ఎస్ఎస్‌పిగా ఐదేళ్లకాలానికి నియమించింది. ఈ ఆర్మీ అధికారి 21 పారా స్పెషల్‌ఫోర్స్‌లో పనిచేసారు. కీర్తి చక్ర అవార్డుగ్రహీత. అత్యంత సాహసోపేతమైన ఆపరేషన్లు నిర్వహించిన రికార్డు కూడా ఈ కల్నల్‌సొంతం. అందుఏవల్లనే మణిపూర్ ఎస్ఎస్‌పిగా ఐదేళ్లకాలానికి నియమించింది. గడచిన జూన్‌నెల 12వ తేదీ జరిగిన కేబినెట్‌సమావేశంలోనే ఈప్రతిపాదనను ఆమోదించారు. ఆ తర్వాత గతనెల 28వ తేదీ హోంశాఖ జాయింట్ సెక్రటరీ ఈ ఉత్తర్వులు జారీచేసారు.

# దేశంలో కరోనా తాజా కేసులు-60

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబర్3:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 60 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,97,326కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,64,793మంది కోలుకోగా 510 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,023కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,70,805కి చేరగా, 80,22,044మంది వరకు కోలుకున్నారు. 1,48,557 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,220కి చేరింది.అందులో 68,35,153మంది కోలుకున్నారు. 72,042 మంది మరణించారు.

# ఓటుబ్యాంకు రాజకీయాల కోసమే సనాతన ధర్మాన్ని అవమానించారు

## మంత్రి ఉదయనిధి వ్యాఖ్యలపై కేంద్రమంత్రి అమిత్‌షా ధ్వజం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** సనాతనధర్మపై డిఎంకె నేత ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆదివారం తీవ్రంగా స్పందించారు. కేవలం ఓటుబ్యాంకు రాజకీయాల కోసం తమిళనాడులోని అధికార పార్టీ డిఎంకె, దాని మిత్రపక్షం కాంగ్రెస్ సనాతన ధర్మాన్ని అవమానిస్తున్నారని ఆయన అన్నారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాజస్థాన్‌లో బిజెపి పరివర్తన్ యాత్రను ప్రారంభించింది. అందులో భాగంగానే రాజస్థాన్‌లోని దుంగార్పూర్‌లో నిర్వహించిన బహిరంగ ర్యాలీలో కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా ప్రసంగించారు. చెన్నైలో శనివారం తమిళనాడు ప్రొగ్రెసివ్ రైటర్స్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో తమిళనాడు యువజన సంక్షేమ శాఖ మంత్రి ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ సనాతన ధర్మం అనేది సమానత్వానికి, సామాజిక న్యాయానికి వ్యతిరేకమని ఆరోపించారు. కొన్ని విషయాలను ఊరికే వ్యతిరేకిస్తే సరిపోదు.. వాటిని తప్పకుండా నిర్మూలించాల్సిందేనని మంత్రి ఉదయనిధి స్టాలిన్ అన్నట్లు సమాచారం. ఎలాగంటే అనారోగ్య కారకాలైన వ్యాధులు.. డెంగ్యూ, మలేరియా, దోమలు, లేదా కరోనా వాటిని మనం వ్యతిరేకిస్తే సరిపోదని, మన వాటిని నిర్మూలించాలి. అలాగే సనాతన ధర్మాన్ని కూడా వ్యతిరేకిస్తే ఉపయోగం లేదని దాన్ని నిర్మూలించాలని మంత్రి ఉదయనిధి స్టాలిన్ అన్నారు. మంత్రి ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలను సమర్థిస్తూ డిఎంకె నాయకులు, కాంగ్రెస్ ఎంపి కార్తీ చిదంబరం విడుదల చేసిన ప్రకటన గమనిస్తే సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని పిలుపునిస్తున్నట్లు స్పష్టమవుతున్నదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. ఓటర్లను మభ్యపెట్టేందుకు, వారిని బుజ్జగించేందుకు డిఎంకె నాయకులు వారి మిత్రపరివారం సనాతన ధర్మంపై అగౌరవంగా మాట్లాడారని అన్నారు. ఇండియా కూటమిని ఘమండియా గట్‌బంధన్‌గా



కేంద్రమంత్రి అమిత్‌షా అభివర్ణిస్తూ.. ఓటుబ్యాంక్ రాజకీయాల కోసం ఆ కూటమి ఎంతకైనా తెగిస్తుందని, ఆ కూటమి నాయకులు సతాన ధర్మం గురించి ఎంత వ్యతిరేకంగా మాట్లాడితే వారే అంతగా కనుమరుగవుతారని ఆయన అన్నారు. వచ్చే సాధారణ ఎన్నికల్లో మోడీ గెలిస్తే సనాతన ధర్మమే అధికారంలోకి వస్తుందని వారు అన్నారు. అయితే సనాతన ధర్మం ప్రజల హృదయాలను పాలిస్తుందన్నారు. రాజ్యాంగాన్ని ఆధారం చేసుకునే దేశం ముందుకెళుతుందని ప్రధాని మోడీ అన్నారని కేంద్రమంత్రి అమిత్‌షా అన్నారు. దేశానికి భద్రత కల్పించడానికే ప్రధాని మోడీ అహరహం శ్రమించారని అమిత్‌షా అన్నారు. అంతకుముందు బిజెపి ఐటి సెల్ చీఫ్ అమిత్ మాలవీయా 'ఎక్స్' (ట్విట్టర్)లో పోస్టు పెడుతూ తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలు దేశంలోని 80 శాతం మందిపై మారణహోమానికి పిలుపునిచ్చినట్లు ఉందన్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కుమారుడు, కేబినెట్‌లో మంత్రి అయిన ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ.. డెంగ్యూ, మలేరియాకు సనాతన ధర్మానికి లింకుపెడుతూ మాట్లాడారని, ఆయన ఉద్దేశం ప్రకారం సనాతన ధర్మం వ్యతిరేకించడం కాదని, దాన్ని నిరూ ్మలించడమని అన్నారు. ఒక్క ముక్కలో చెప్పాలంటే.. దేశంలో సనాతన ధర్మాన్ని అవలంభిస్తున్న 80 శాతం మంది మారణ హోమానికి పిలుపునిచ్చారని అమిత్ మాలవీయా 'ఎక్స్'లో పోస్టు చేశారు.

# భివాండిలో భవనం కూలి ఇద్దరు మృతి

## మరో ఐదుగురికి తీవ్ర గాయాలు

**థాణే, సెప్టెంబరు 3:** మహారాష్ట్రలోని థాణెజిల్లా భివాండిలో భవనం కూలి ఒక మహిళ మరో చిన్నారి మృతిచెందారు. నిర్మాణం జరిగి 40 ఏళ్లయిన ఈ భవనం జిప్లస్ వన్ భవనంగా నిర్మించారు. హటాత్తుగా ఆదివారం కూలిపోయింది. భివాండిలోని సాహిల్ హోటల్ సమీపంలో ఉన్న ఈభవనం అకస్మాత్తుగా కూలిపోవడంతో ఇద్దరు చనిపోగా ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రాంతీయ ఉపద్రవ నివారణ సెల్ ప్రతినిధి యాసిన్ తాడ్వి మాట్లాడుతూ ఆదివారం 12.35 గంటలకు ఈ సంఘటన జరిగిందని, జిప్లస్ వన్ అంతస్తు నిర్మించిన ఈభవనం స్లాబ్ కూలిపోయిందని ఏడుగురు వ్యక్తులు భవనం శిథిలాల కింద ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. థాణే డిఆర్ఎఫ్ సిబ్బంది భివాండి అగ్నిమాపక సిబ్బందితోకలిసి ప్రమాదస్థలికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టినట్లు వివరించారు. మొదటి అంతస్తులో ఉన్న కుటుంబం మొత్తం శిథిలాలకింద



సమాధి అయిపోయిందని తేలింది. మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని రిక్షాలో ఆసుపత్రికి తరలించినట్లు సిబ్బంది వెల్లడించారు. 40 ఏళ్ల క్రితం నిర్మించిన ఈభవనంప్రమాదకరమని బిఎన్ఎంసి అధికారులు ముందే నోటీసులు ఇచ్చారని కమిషనర్ అజయ్ వైద్ తెలిపారు. కొంతమంది నివాసితులు ఖాళీచేసారని, మరికొందరు అక్కడే కొనసాగారని, దీనికితోడు ఈభవనం అర్థరాత్రి సమయంలో కూలిందని చెప్పారు.

# బురదమయంగా మారిన నెవాడా బ్లాక్‌రాక్ ఎడారి

**నెవాడా(అమెరికా):** అమెరికాలో నిర్వహించే బర్నింగ్‌మ్యాన్‌ఫెస్టివల్ ఈసారి భారీ వర్షానికి మూగబోయింది. నెవాడాలోని బ్లాక్‌రాక్ ఎడారి వర్షం దెబ్బకు పూర్తిగా బురదమయంగా మారి పోయింది. ఈ వేడుకలకు హాజరైన 70వేల మంది ఆ బురదలో చిక్కుకునిపోయారు. చుట్టూ మైళ్లకొద్దీ దూరం ఎటుచూసినా బురదమయం అయిన ప్రాంతమే కనిపిస్తోంది. చిక్కుకునిపోయిన వాహనాలు ముందుకు వెళ్లడంలేదు. కాళ్లుసైతం కూరుకునిపోతుండటంతో పది అడుగులు కూడా వేయలేనిపరిస్థితి ఉంది. ఇక్కడ భూ ఉపరితలం ఎండేవరకూ వాహనాలను ముందుకు అనుమ తించేదిలేదని నిర్వాహకులు తెలిపారు. సంద ర్శకులు ఆహారం నీరు వాడుకుని ఎక్కడైనా పొడిగా వెచ్చటిప్రదేశంలో తలదాచుకోవాలని సూచించారు. ఈ ప్రాంతం దిబ్యూరో ఆఫ్ ల్యాండ్ మేనేజ్‌మెంట్ అధీనంలో ఉంది. గతనెల 27న బర్నింగ్‌మ్యాన్ ఫెస్టివల్ ప్రారంభం అయింది.

**Maturi Venkata Subba Rao (MVSR) Engineering College**
(Approved by AICTE and affiliated to Osmania University)
(An Autonomous Institution)
(An Autonomous Institution)
(Sponsored by Matrusri Education Society, Estd.1980)
Approved by AICTE & Affiliated to Osmania University, Estd.1981
ISO 9001:2015 Certified Institution, Accredited by NAAC
BE Programmes in Civil, CSE, ECE, EEE, IT and Mechanical are accredited by NBA

**SPOT ADMISSIONS - TSECET-2023 (Lateral Entry)**

Seats are available in second year BE - CSE (01), Mechanical (01) and Automobile (01) (Lateral Entry). Filled applications should be submitted on or before 05.09.2023. Spot admissions will be held on 06.09.2023 in the college from 10.00 A.M. to 12.00 noon. Admissions will be made as per the guidelines of the Convenor, TSECET-2023.
For details visit college website **www.mvsrec.edu.in.**
**Date: 04.09.2023** **Sd/- Principal**

# బిఆర్ఎస్ సర్కారుకు మహిళల ఉసురు తగలడం ఖాయం

- రూ.4,500 కోట్ల వడ్డీలేని రుణాలను మంజూరుచేస్తే అమలుచేయని ప్రభుత్వం
- బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు, ఎంపి కె.లక్ష్మణ్



మహిళలకు కుట్టుమిషన్లను పంపిణీ చేస్తున్న బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు, రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్, చిత్రంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మి

**హైదరాబాద్(చిక్కడపల్లి), సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం మహిళాభ్యుదయమే ధ్యేయంగా పనిచేస్తూ ముందుకు సాగుతుందని, తెలంగాణ సర్కార్ మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ కేంద్రానికి చెడ్డపేరు తీసుకువచ్చే విధంగా పథకాలను అమలు చేయకుండా ఉండడం సిగ్గుచేటని బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలు వివిధ బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను సరైన సమయంలో చెల్లించక ఇబ్బందులు పడుతుంటే నరేంద్రమోదీ ప్రభుత్వం రూ.4500 కోట్లను వడ్డీలేకుండా రుణాలను మంజూరు చేస్తే కెసిఆర్ ప్రభుత్వం అమలు చేయడం లేదని, మహిళల ఉసురు ఈ ప్రభుత్వానికి తాకడం ఖాయమని, సరైన సమయంలో తీసుకున్న రుణాలు చెల్లించకపోవడం వడ్డీలు చెల్లించలేని పరిస్థితిలో మహిళలు ఉన్నారని, ఇదెక్కడి అన్యాయమని ప్రశ్నించారు. ఆదివారం రాత్రి గాంధీనగర్ డివిజన్‌లోని బీఆర్టీ కమ్యూనిటీ హాల్‌లో హర్యానా గవర్నర్ బండారుదత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వీబీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముషీరాబాద్ నియోజకవర్గంలోని వివిధ డివిజన్లకు చెందిన అర్హులైన మహిళలకు కుట్టుమిషన్లను పంపిణీ చేసే కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ కె.లక్ష్మణ్ కుట్టు మిషన్‌ను పంపిణీ చేసి ప్రసంగించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినోత్సవం సందర్భంగా బలహీన వర్గాలకు 'పిఎం విశ్వకర్మ పథకం' పేరిట ఓబీసీ వర్గాల కోసం ప్రకటటించబోతున్నారని, విశ్వకర్మ యోజన ఓబీసీవర్గాలకు మేలు చేస్తుందని అన్నారు. 2014లో గ్యాస్ ధర రూ.1200 ఉండేదని, మోదీ ప్రభుత్వం వచ్చాక గ్యాస్ ధర ఇబ్బడిముబ్బడిగా పెరగకుండా స్థిరంగా ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగిందని, ప్రస్తుతం రూ.200 తగ్గిస్తూ మోదీ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని, ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో తగ్గించారని వస్తున్న వార్తల్లో నిజం లేదని, ఎప్పటినుండో తగ్గించేందుకు మోదీ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నారని అన్నారు. కేంద్రంలో విపక్షాలు, రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ఇతర పార్టీలు రాజకీయాలు చేయడం మానుకుని అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఏ విధంగా చేరువచేయాలో వాటిపై పోటీ పడాలన్నారు. మోదీ ప్రభుత్వం స్టార్టప్ ఇండియా పేరుతో లక్షలాదిమందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కల్పించే విధంగా పదివేల స్టార్టప్‌లను ప్రారంభించడం జరిగిందన్నారు. త్వరలో పార్లమెంట్ సమావేశాల్లో మహిళలకు మరో కీలక పథకాన్ని మోదీ ప్రభుత్వం ప్రకటించబోతున్నారని, ఇది చరిత్రలో నిలిచిపోతుందని, ఇప్పటికే ఇండియా కూటమిలో వణుకు మొదలైందన్నారు. బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు వినయకుమార్, కార్పొరేటర్లు రచనశ్రీ, సుప్రియ నవీన్ గౌడ్, మహిళామోర్చ కన్వీనర్ మాధవి, గాంధీనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు రత్నాసాయిచంద్, డివిజన్ అధ్యక్షులు కలకోట అరుణ్‌కుమార్, రవికుమార్, బద్రినారాయణ, ఆర్.నరేష్, మహేందర్‌బాబు, నగర బిజెవైఎం నాయకులు మద్దూరి శివాజీ. బిజెపి ఓబీసీ మోర్చ జాతీయ కార్యవర్గసభ్యుడు పూస రాజు, బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సి.పార్థసారధి, నేతలు బొల్లంపల్లి రాంరెడ్డి, నైషదం సత్యనారాయణ మూర్తి, శ్రీకాంత్‌గౌడ్, వెంకటటేశ్, జైపాల్‌రెడ్డి, నవీన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అజహారుద్దీన్ సత్కరిస్తున్న ఉపేందర్‌రెడ్డి

## మంచి చేస్తేనే జనం ఆదరిస్తారు

కాంగ్రెస్ పురాతన పార్టీ: అజహారుద్దీన్

**హైదరాబాద్ (ఫిల్మ్‌నగర్), సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** మంచిగా పని చేస్తేనే ప్రజలు గుర్తు పెట్టుకొని ఆదరిస్తారని లేకపోతే తిరస్కారం తప్పదని టిపిసిసి కార్యనిర్వాహక అధ్యక్షులు, ప్రముఖ క్రికెటర్ అజహారుద్దీన్ అన్నారు. కాంగ్రెస్ పురాతన పార్టీ, సెక్యులర్ పార్టీ అని అన్నారు. ఒకసారి మైదానంలోకి దిగితే ఇప్పటికీ బ్యాటింగ్, ఫీల్డింగ్ చేయగల సత్తా ఉన్నదని ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు కె.ఉపేందర్‌రెడ్డి ఆయన కార్యాలయంలో అజహారుద్దీన్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అజహారుద్దీన్ విలేకరులతో మాట్లాడుతూ క్రికెట్‌లో 11 మందే ఆటగాళ్లే ఉంటారని, ఎన్నికల మైదానంలో లక్షల మంది ప్రజలుంటారని, బ్యాటింగ్ చేయాల్సింది ప్రజలేనని, తాను ఫీల్డింగ్‌కే పరిమితమవుతానని ఓటర్ల ప్రాముఖ్యతను గుర్తు చేశారు. ఎన్నికల్లో విజయం సాధిస్తే తాను గెలిచినట్లు కాదని, ప్రజలు గెలిచినట్లేనని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నట్లు విస్పష్టంగా ప్రకటించారు. రాజకీయాలలో బాగా పని చేస్తేనే ముందుకు పోతారని, అలాంటి వారిని కాంగ్రెస్ పార్టీ ఉన్నందునే విజయం సాధిస్తున్నదని అజహారుద్దీన్ అన్నారు. పార్టీలోకి నాయకులు వస్తుంటారు, పోతుంటారు కానీ పార్టీ మాత్రం శాశ్వతంగా ఉంటుందని అన్నారు. కార్యకర్తలు బాగా పనిచేసి, పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్‌ను గెలిపించాలని సమావేశానికి వచ్చిన వారికి అజహారుద్దీన్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్‌కుమార్‌యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రహమత్ నగర్ డివిజన్ కార్పొరేటర్‌గా పోటీ చేసిన భవాని శంకర్, ఎస్.పి.ఆర్‌హిల్స్ ఉమ్మడి బస్తీల వ్యవస్థాపక అధ్యక్షులు జె.పి జ్ఞానేశ్వర్, జూబ్లీహిల్స్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సి.మనోజ్ కుమార్ యాదవ్, సి.కిరణ్‌యాదవ్, రహమత్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులను అజహారుద్దీన్ మార్యదపూర్వకంగా కలవడం జరిగింది.

## పత్తిపై దిగుమతి సుంకం తొలగింపు!

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** పత్తిపై దిగుమతి సుంకం తొలగించేందుకు కేంద్రం రంగం సిద్ధం చేస్తోంది. ఇప్పటికే పత్తిపై 11 శాతం సుంకాన్ని తొలగించాలని టెక్స్‌టైల్ పరిశ్రమ నుండి పెద్ద ఎత్తున డిమాండ్ వస్తోంది. ఈ నేపథ్యంలో వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ, వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారుల మధ్య త్వరలో సంప్రదింపులు జరుగనున్నట్లు అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ శాఖల మధ్య చర్చల అనంతరం పత్తిపై దిగుమతి సుంకం తొలగించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిసింది. కాగా దాదాపు ఒక సంవత్సరం పాటు వస్త్ర, దుస్తుల ఎగుమతులు, వాటికి సంబంధించిన కాంట్రాక్టు తదితర వాటితో పత్తి ఉత్పత్తుల సంబంధించిన సుంకం వంటి కారణాలతో ఎగుమతులు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. దీంతో టెక్స్‌టైల్ పరిశ్రమ నుండి ఎగుమతి సుంకాన్ని తొలగించాలనే డిమాండ్ పెద్ద ఎత్తున వస్తోంది. వీటన్నింటి దృష్ట్యా పత్తిపై దిగుమతి సుంకం తొలగించే అవకాశాలు ఉన్నాయని అధికారవర్గాలు వెల్లడించాయి.

## పాల డెయిరీ కంట్రీ డిలైట్ మోసం

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** ఎటువంటి అనుమతులు లేకుండానే తెలంగాణలో కంట్రీ డిలైట్ పాల డెయిరీ నెయ్యి, ఇతర ఉత్పత్తులను విక్రయిస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. అనుమతులు లేకపోయినా యథేచ్ఛగా కోట్ల రూపాయల్లో వ్యాపారం చేస్తున్న కంట్రీ డిలైట్‌కు చెందిన సంగారెడ్డిలోని ప్లాంట్‌ను తెలంగాణ ఫుడ్ అధికారులు తనిఖీ చేయడంతో ఈ పాల డెయిరీ చేస్తున్న మోసం బయటపడింది. ఈ తనిఖీల్లో 52 లక్షల రూపాయల విలువ చేసే 1,500 లీటర్ల నెయ్యిని అధికారులు సీజ్ చేశారు. ఫార్మ్ టు హోమ్ అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నట్లు గుర్తించారు. ఈ ప్లాంటుకు తెలంగాణలో ఎటువంటి అనుమతులు లేకపోవడాన్ని అధికారులు ఈ సందర్భంగా వెల్లడించారు. మిస్ బ్రాండింగ్ చేస్తున్న కంట్రీ డిలైట్ డెయిరీకి నోటీసులు జారీ చేసినట్లు తెలంగాణ ఆహార నాణ్యత ప్రమాణాల విభాగం అధికారులు వెల్లడించారు.

## ఎంసెట్(బైపిసి) కౌన్సెలింగ్‌కు 16,717 మంది దరఖాస్తు

నేటి నుంచి సర్టిఫికెట్ల వెరిఫికేషన్

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎంసెట్(బైపీసీ) కౌన్సెలింగ్ ప్రక్రియకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 16,717 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇంటర్మీడియట్‌లో బైపీసీ గ్రూపుకు సంబంధించిన విద్యార్థుల కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా నేటి(సోమవారం) నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను ప్రారంభించనున్నారు. బీఫార్మసీతోపాటు, ఫార్మా డీ, బయోటెక్నాలజీ, బయో మెడికల్ ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్ ఇంజనీరింగ్ కోర్సుల్లో అడ్మిషన్లను ఎంసెట్(బైపీసీ)-2023 కౌన్సెలింగ్ ద్వారా చేపట్టనున్నారు. మొత్తం 8312 సీట్లలో కౌన్సెలింగ్ ప్రక్రియను చేపడతారు. ఈ నెల 2 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించారు. ఈ నెల 4, 5 తేదిల్లో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహిస్తారు. 4 నుంచి 7వ తేది వరకు విద్యార్థులకు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశమిచ్చారు. ఈ నెల 11న సీట్ల కేటాయింపు చేస్తారు. 114 కాలేజీల్లో 6910 బీ ఫార్మసీ సీట్లు అందుబాటులో ఉండగా.. 60 కాలేజీల్లో 1191 ఫార్మా డీ సీట్లు అందుబాటులో ఉన్నాయి. 94 బయో మెట్నాలజీ సీట్లు, 36 బయో మెడికల్ ఇంజనీరింగ్ సీట్లు, 81 ఫార్మాస్యూటికల్ ఇంజనీరింగ్ సీట్లు అందుబాటులో ఉన్నాయి.

## త్వరలో డిఎంఇ డాక్టర్ల చలో హైదరాబాద్

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో త్వరలో డీఎంఈ డాక్టర్ల ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలంగాణ టీచింగ్ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్(టీటీజీడీఏ) తెలిపింది. టీటీజీడీఏకి చెందిన అన్ని మెడికల్ కళాశాలల బాధ్యుల(పీఎస్‌టీ) రాష్ట్రస్థాయి మీటింగ్ ఆదివారం జరిగిందని అసోసియేషన్ నేతలు తెలిపారు. దీర్ఘకాలిక డిమాండ్లను నెరవేర్చుకోవడానికి, డీఎంఈ డాక్టర్లందరూ కలిసికట్టుగా ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించాలని తీర్మానించినట్టు వారు తెలిపారు. మెజారిటీ సభ్యుల సూచన మేరకు విధిలేని పరిస్థితుల్లోనే ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నట్టు అసోసియేషన్ నేతలు స్పష్టం చేశారు. ఛలో హైదరాబాద్ కార్యక్రమంకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే హెల్త్ సెక్రటరీకి రిప్రజెంట్ చేయనున్నట్టు వారు చెప్పారు. గత ఏడాది నల్ల బ్యాడ్జిలతో నిరసన కార్యక్రమాలను నిర్వహించామని ఈ సందర్భంగా అసోసియేషన్ నేతలు గుర్తు చేశారు. తమ ఆందోళనలు కొనసాగుతాయని వారు స్పష్టం చేశారు.

## భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలి

తుది తీర్పు వెలువడేలా చర్యలు తీసుకోవాలి

సిఎం కెసిఆర్‌కు రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ విజ్ఞప్తి

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని భాషా పండితులకు ఉపాధ్యాయులతోపాటు పదోన్నతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర భాషోపా ధ్యాయ సంస్థ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సంస్థ రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రెం గౌరీశంకర్‌రావు ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఎన్నో సంస్కరణలకు, సంక్షేమ పథకాలకు ఆద్యులైన మీరు 2017లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా భాషా పండితుల చిరకాల స్వప్నమైన పదోన్నతులకు హామీ ఇచ్చారని వారు లేఖలో పేర్కొన్నారు. వివిధ ఆటంకాలను దాటుతూ జీవో ఎంఎస్ నంబర్ 2, 3లను తమకు అనుకూలంగా ఇచ్చారని గుర్తు చేశారు. ప్రత్యర్థులు(ఎస్‌జీటీలు) కోర్టును ఆశ్రయించగా ఆగస్టు 11న రాష్ట్ర హైకోర్టులో వాదనలు ముగిశాయని.. కానీ తుదితీర్పు వెలువడ వలసి ఉందని తెలిపారు. ప్రస్తుతం ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను పాఠశాల విద్య శాఖ జారీ చేసిందని.. కావున దయచేసి ఇదే షెడ్యూల్‌లో భాషా పండితుల పదోన్నతులు కూడా జరిగేలా చూడాలని కోరారు. తుది తీర్పు త్వరగా వెలువడేలా న్యాయస్థానాన్ని, న్యాయమూర్తిని అభ్యర్థించి మీ అభిమానులైన భాషా పండితుల(తెలుగు, హిందీ, ఉర్దూ) నాలుగు దశాబ్దాల కల తెలంగాణ రాష్ట్రంలో సాకారమయ్యేందుకు రాష్ట్రానికి పెద్దదిక్కైన మీరు చొరవ చూపాలని విజ్ఞప్తి చేస్తున్నట్టు తెలిపారు.

## ఓటరు జాబితా సవరణ పనులు వేగవంతం చేయాలి

సీనియర్ సిటిజన్స్, పిడబ్ల్యూడి, మహిళా, ఎస్సీ, ఎస్టీ ఓటర్ల నమోదుకు ప్రాధాన్యత ఇవ్వాలి: కలెక్టర్ రాజర్షిషా

**మెదక్ అర్బన్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** సీనియర్ సిటిజన్స్, పీడబ్ల్యూడీ, మహిళా, ఎస్సీ, ఎస్టీ ఓటర్ల నమోదుకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఓటరు జాబితా సవరణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఆదివారం జిల్లాలోని మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా స్వీకరించిన ఫారం-6 దరఖాస్తులను బీఎల్‌వోలు వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఫారం-7, 8 దరఖాస్తులను బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లు ఇంటింటికీ వెళ్లి పరిశీలించి ఓటరు జాబితాలో నమోదు చేయాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలోని ప్రతి ఓటరు తన ఓటును యాప్ ద్వారా పరిశీలించుకునేలా బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లు చైతన్యం చేయాలన్నారు. మున్సిపల్ పరిధిలో పన్నులు కట్టిన వారు ఆయా పోలింగ్ స్టేషన్లలో నమోదు అయ్యారా లేదా అన్ని వివరాలు సరిచూడాలన్నారు. రిటర్నింగ్ అధికారులు డీఎస్పీలతో సమావేశమై ఎన్నికల వ్యయంపై సమీక్ష జరిపి ఆయా నియోజకవర్గాల పరిధిలో గత ఆరు నెలలుగా జరిగిన పెద్దమొత్తం నగదు లావాదేవీలు వివరాలు సేకరించా లన్నారు. నియోజక వర్గంలో పరిధిలోని క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల వివరాలు, రూట్ మ్యాప్‌లు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఓటరు జాబితా నుండి తప్పుగా తొలగించిన ఓటర్ల వివరాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి తిరిగి నమోదు చేయాలన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో పీడీ డీఆర్‌డీవో శ్రీనివాస్, డీడబ్ల్యూవో బ్రహ్మాజీ, మెదక్, నర్సాపూర్ ఆర్డీవోలు, ఈఆర్‌వో, ఏఈఆర్‌వోలు, సంబంధిత ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి హటావో.. దేశ్‌కి బచావో!

తలకిందులుగా తపస్సు చేసినా 'జమిలి' అసాధ్యం

33 నియోజకవర్గాల్లో పోటీకి వామపక్షాలు సిద్ధం

సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** బిజెపి హటావో దేశ్‌కి బచావో నినాదంతో ముంద డుగు వేస్తున్న వామపక్షాలు దేశంలో బిజెపి ప్రభుత్వం అనుకున్నట్లుగా జమిలీ ఎన్నికలు నిర్వహించడం వీలుకాదని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి స్పష్టం చేశారు. మోదీ తలకిందులుగా తపస్సు చేసినా అన్ని రాష్ట్రాల్లో ఒకేసారి ఎన్నికలు నిర్వ హించడం అసలే కాదని ఆయన అనా న్నరు. ఒకే దేశం.. ఒకే ఎన్నిక అంటున్న నరేంద్రమోదీ దేశంలో పెట్రో ఉత్పత్తులను పక్కదారి పట్టిస్తూ జీఎస్టీ అమలు చేయడం లేదని మోదీ తీరుపై చాడ వెంకటరెడ్డి విరుచుకుపడ్డారు. మోదీ అంటున్నట్టుగా ఈ జమిలీ ఎన్నికల విధానం ఇప్పటిది కాదని దేశంలో పాత విధానమిదని చాడ స్పష్టం చేశారు. ఈ జమిలీ ఎన్నికల విధానంపై మాజీ రాష్ట్రపతి అధ్యక్షతన ఓ కమిటీని వేసి నూతన విధానాన్ని తీసుకువస్తా అని చెప్పడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. వామపక్షాలు లేనిదే మనుగడ లేదని కుంటిసాకులు చెప్పిక రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం మునుగోడు ఉపెన్నికల్లో మా ఓట్ల కోసం పొత్తులు పెట్టుకుని మీరే మాకు అండ అంటూ అనాడు చిలుకపలుకులు పలికిన కెసిఆర్ ఈనాడు ఎన్నికల సమీపిస్తున్న దశలో మా లెక్కలేకుండా రాష్ట్రంలో అభ్యర్థులను ప్రకటించి ద్రోహం చేసిన కెసిఆర్‌లానే ప్రస్తుతం తెలంగాణలో అధికారంలోకి వస్తున్నామని ధాంభికాలు వల్లెవేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇంతవరకు స్పష్టంగా ముందుకు రావడం లేదని చాడ వెంకటరెడ్డి అన్నారు. పొత్తుల విషయంలో తమ వామపక్షాలకు తగిన సీట్లు ఇవ్వని పక్షంలో వామపక్షాలు తాము స్వయంగా రంగంలో నిలిబడేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రంలో సిపిఐ 33 నియోజకవర్గాల్లో తమ పార్టీ అభ్యర్థులను నిలపబోతున్నామని చాడ వెంకటరెడ్డి ప్రకటించారు. ఈసమావేశంలో రాష్ట్రకార్యవర్గ సభ్యులు గడిపె మల్లేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎడల వనేష్, ఎగ్గోజు సుదర్శానాచారి, మహిళా సంఘం నాయకురాలు గూడ పద్మతో పాటు పలువురు పాల్గొన్నారు.




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

## జీడిమెట్ల ట్రాఫిక్ సిఐ వికృతచేష్టలు

ట్రావెల్స్ బస్సు డ్రైవర్లపై ప్రతాపం

**హైదరాబాద్ (జీడిమెట్ల), సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** పోలీసులు ప్రజలతో మమేకమై వారిక అవగాహన కల్పిస్తూ చైతన్య పరిచాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థ మాటలకే పరిమితమవుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ధనికులకు సంపూర్ణ సహకారం అందిస్తూ సామాన్యులపై తమ ప్రతాపాలు చూపుతూ పలువురు అధికారులు పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారు. ట్రాఫిక్ నియంత్రిస్తూ వాహనదారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాల్సిన ట్రాఫిక్ పోలీసులు వికృత చేష్టలకు పాల్పడుతున్నారు. రాత్రి వేళలో ట్రావెల్స్ బస్సులను ఆపి డ్రైవర్లపై తమ అధికార దర్పాన్ని వినగిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం రాత్రి చోటు చేసుకున్న ఘటన ఇందుకు నిదర్శనంగా పలువురు పేర్కొంటున్నా. వివరాల్లోకి వెలితే.. శనివారం రాత్రి ఐడిపిఎల్ చౌరస్తాలో ట్రాఫిక్ నియం త్రిస్తున్న సమయంలో ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ప్రధాన రహదారిపై ఆగింది. దీంతో బస్సు డ్రైవర్‌ను కిందికి దిగాల్సిందిగా సిఐ వెంకట్‌రెడ్డి కోరారు. తరువాత డ్రైవర్‌ను కాలితో తన్ని, చెంపపగులగొట్టారు. ఈ వ్యవహారం అక్కడున్న ఓ వ్యక్తి తన సెల్‌ఫోన్‌లో చిత్రీక రించారు. విడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడంతో విషయం వెలుగులోకి వచ్చింది. జవాబుదారీతనంలో పనిచేయాల్సిన అధికారులు సామాన్యులపై దాడులకు పాల్పడడం హేయమైన చర్యగా పరిగణిస్తూ, ఇదేనా ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటూ సోషల్ మీడియాలో పలువురు ప్రశ్నించారు. ఉన్నతాధికారులు స్పందించాలని కోరారు.

### మాపై దాడికి యత్నం: సిఐ

ఈ ఘటనపై జీడిమెట్ల ట్రాఫిక్ సిఐ వెంకట్‌రెడ్డి స్పందించారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా నడుపుతుండడంతో తమ సిబ్బంది గుర్తించి బస్సును ఆపాలని కోరారు. షాపూర్‌నగర్, రంగభుజంగా, కుత్బుల్లాపూర్ సర్కిల్ వద్ద ఆపేందుకు ప్రయత్నించిన పట్టించుకోలేదు. చివరకు ఐడిపిఎల్ చౌరస్తాలో బస్సును ఆపేశాం. ఈక్రమంలో డ్రైవర్ మాతో దురుసుగా ప్రవర్తిస్తూ అవసరమైతే చలానా వేసుకొండి అంటూ నానా రభస చేశాడు. నియంత్రణ కోల్పోయి మాపై దాడి చేసేందుకు యత్నించడంతో మేము అతన్ని నిలువరిచేందుకు అలా ప్రవర్తించాల్సి వచ్చింది. మాకు ఎవరిపై వ్యక్తిగత దూషణలు ఉండవు, నిబంధనల ప్రకారం విదులు నిర్వర్తిస్తాం.

# శాంతి సంఘాల ప్రతినిధులతో కొత్వాల్ భేటీ



కమాండ్ కంట్రోల్‌లో శాంతి సంఘాల ప్రతినిధులతో జరిగిన భేటీలో పాల్గొన్న సిటీ కొత్వాల్ ఆనంద్

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** జంట నగరాలలో పండగల సీజన్ మొదలవడంతో శాంతి భద్రతల పరిరక్షణకు, నేరాల కట్టడికి, అవాంఛనీయ ఘటనలను నిరోధించేందుకు నగరంలోని 500 మంది శాంతి సంఘాల ప్రతినిధులతో కొత్వాల్ ఆనంద్ ఆదివారం నాడు భేటీ అయ్యారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కం ట్రోల్‌లో జరిగిన ఈ భేటీలో ఆనంద్ అనేక అంశాలపై శాంతి సంఘాల ప్రతినిధులకు దిశా నిర్దేశం చేశారు. జం ట నగరాలలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులకు ఇతోధికంగా కృషి చేస్తున్న శాంతి సంఘాల ప్రతినిధుల కృషి అభినందనీయమని అన్నారు. ఆయా ప్రాంతాలలో ఎప్పుడు ఏ సమస్య వచ్చినా శాంతి సంఘాల ప్రతిని ధులు పోలీసులతో కలిసి పరిస్థితులను చక్కదిద్దుతుండడం ప్రశంసనీయమని ఆయన తెలిపారు. కొందరు ప్రతిని ధులు చాలా కాలంగా వున్నారని ఆయన తెలిపారు. శాంతి సంఘాల ప్రతినిధులు ఆయా ప్రాంతాలలో అసాం ఘీక శక్తులకు సంబంధించిన సమాచారం తెలపాలని, సైబర్ నేరాల విషయంలో ప్రజలను చైతన్యవంతులను చేయాలని, ముఖ్యంగా యువకులు క్రమశిక్షణతో వుండాలని కమిషనర్ కోరారు. సోషల్ మీడియా దుర్వినియోగం, మాదకద్రవ్యాల కట్టడి, మహిళల భద్రత, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి కూడా శాంతి సంఘాల ప్రతినిధులు తమవంతు చేయూతనందించాలని కమిషనర్ కోరారు. ఈ సమావేశంలో శాంతి భద్రతల అదనపు పోలీసు కమిషనర్ విక్రం సింగ్ మాన్, ట్రాఫిక్ అదనపు పోలీసు కమిషనర్ సుధీర్ బాబు, స్పెషల్ బ్రాం చి అదనపు పోలీసు కమిషనర్ విశ్వప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు జరిగిన కార్యక్రమంలో పలువురు శాంతి సంఘాల ప్రతినిధులను కొత్వాల్ సన్మానించారు.

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రైతుల ఆత్మహత్యలు బాధాకరం

బిజెపి అధికార ప్రతినిధి రాణిరుద్రమదేవి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గత కొన్ని రోజులుగా ముగ్గురు రైతుల ఆత్మహత్యలు చేసుకోవడం చాలా బాధాకరం అని బిజెపి అధికార ప్రతినిధి రాణిరుద్రమదేవి, కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఈమేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత రెండు సంవత్సరాలుగా అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయి అప్పుల పాలైన రైతులు దిక్కుతోచక బలవన్మరణానికి పాల్పడటం చాలా బాధకరం అన్నారు. ఇదేనా బంగారు తెలంగాణ అంటే అంటూ ప్రశ్నించారు. రైతు ఆత్మహత్యలలో దేశంలోనే తెలంగాణ 4వ స్థానంలో ఉండటం సిగ్గుచేటు అన్నారు. 2017 నుంచి 2022వరకు తెలంగాణలో నమోదైన రైతు ఆత్మహత్యలే 3055 లెక్కల్లో లేనివి ఇంకా చాలా ఉన్నాయన్నారు. రైతులను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రభుత్వ దేశమంతా ఫసల్ భీమా యోజన పథకం అమలు చేస్తుంటే తెలంగాణలో ఈ పథకాన్ని అమలు కాకుండా చేసి రైతుల ప్రాణాలు తీసుకున్నారన్నారు. ఈ రైతు ఆత్మహత్యలన్ని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న హత్యలే అన్నారు. కూట్లే రాయి తీయనోడు, ఏట్లే రాయి తీస్తనని, తెలంగాణలో రైతుల బాగోగులు చూడలేనోడు, అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అనుకుంటూ రాష్ట్రాలు పట్టుకుని తిరుగుతున్నారన్నారు. సొంత రాష్ట్రంలో రెండుసార్లు అధికారంలోకి వచ్చి వ్యవసాయ ప్రణాళికను తయారు చేయలేకపోవడం రైతుల పట్ల మీకున్న కపట ప్రేమను సూచిస్తుం దన్నారు. చనిపోయిన రైతు కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకుని, పంట నష్టపోయిన రైతులను నష్టపరిహారం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో రైతు సోదరులు ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని కోరుతూ వచ్చే ఎన్నికలలో ప్రజలు ఆశీ ర్వాదంతో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత ఫస్ భీమా యోజన పథకంతో పాటు వ్యవసాయం రంగంలో కేంద్ర ప్రవేశపెట్టిన అన్ని పథకాలను రాష్ట్రం అమలు చేసి రైతు సంక్షేమానికి పెద్దపీట వేయడంతో పాటు రైతులకు ఏ కష్టం వచ్చినా అన్ని విధాలుగా అండగా ఉంటామని హామి ఇస్తున్నామన్నారు.



## ఎస్సీ వర్గీకరణ చేస్తే ఎన్నికలో బిజెపికి బుద్ధి చెబుతాం

మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** పార్లమెంట్‌లో వర్గీరణ బిల్లు పెడితే బీజేపికి తగిన గుణపాఠం చెబుతామని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య హెచ్చరించారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని మాల మహానాడు జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ సాధ్యం కాదని పలుమార్లు పార్లమెంట్ సాక్షిగా కేంద్ర సామాజిక సాధికారత మంత్రులు పార్లమెంట్‌లో ప్రకటించారని పేర్కొన్నారు. అయినప్పటికి బిజెపి అధ్యక్షుడు కిషన్‌రెడ్డి రాజకీయం చేస్తున్నాడని ఆయన్ని కేంద్రమంత్రి పదవి నుంచి తప్పించాలన్నారు. దేశంలోని మెజార్టీ రాష్ట్రాలు వర్గీకరణకు ఒప్పుకోవడం లేదని ఇది జాతీయ సమస్య అని పలుమార్లు ప్రకటించినా ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మాల మాదిగల మధ్య చిచ్చు పెట్టడం కోసం సాధ్యం కాని వర్గీకరణను సాధ్యం చేస్తామని ప్రకటిస్తున్నారని ఆరోపించారు. కిషన్ రెడ్డి ద్వంద్వ నీతి ప్రదర్శిస్తున్నాడని ఆయన ఎమ్మార్పీఎస్ కార్యకర్తవలే వ్యవహరిస్తూ ఒక వర్గానికి కొమ్ముకాస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఆయన ఎక్కడ పోటి చేసినా మాల మాల ఉపకులాలు ఓటుతోనే బుద్ధి చెప్తారన్నారు. రాజ్యాంగాన్ని సుప్రీం కోర్టు తీర్పులకు వ్యతిరేమైన ఎస్సీ వర్గీకరణను రాజకీయ పార్టీలు వారి వారి మేనిఫెస్టోలో చేరుతున్నారని అలాంటి రాజకీయ పార్టీలకు రానున్న ఎన్నికల్లో బుద్ధిచెప్తామన్నారు. కార్ణాటకలో బిజెపి చివరి నిమిషంలో ఎస్సీల వర్గీకరణ చేస్తే దళితులందరు ఆ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేశారని రాజకీయ పార్టీలు ఇది గుర్తుంచుకోవాలన్నారు. రేపు మాలమహానాడు ఆద్వర్యంలో ఢిల్లీలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ధర్నాలు వివిద నిరసనలు ప్రధర్శనలు నిర్వహిస్తామని చెన్నయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నె శ్రీధర్ రావు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు బైండ్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గోకుల కళ్యాణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కమల్ తధితరులు పాల్గొన్నారు.

# జీరో అవర్; ప్రశ్నోత్తరాలు లేని ఐదురోజుల పార్లమెంట్!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** ఐదురోజులపాటు నిర్వహించే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో ప్రశ్నోత్తరాలసమ్యం, ప్రైవేటు బిజినెస్ బిల్లులు వంటివి ఎలాంటివి ఉండవని తేలింది. ప్రశ్నోత్త_రాలు, జీరో అవర్, ప్రైవేటు సభ్యుల బిజినెస్ వంటివి ఈ ఐదురోజుల సమావేశాలనుంచి తొలగించినట్లు చెపుతున్నారు. అజెండాను ఇప్పటికీ వెల్లడించకపోయినా కేవలం వన్‌నేషన్, వన్ ఎలక్షన్ బిల్లును తెచ్చేందుకేనని స్పష్టం అవుతోంది. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి ప్రహ్లాద్‌జోషి ఈనెల 18నుంచి 22వరకూ పార్లమెంటుప్రత్యేక సమావేశాలునిర్వహిస్తున్నట్లు మాత్రమే వెల్లడించారు. అజెండాను మాత్రం గోప్యంగా ఉంచారు. లోక్‌సభ, రాజ్యసభల 261వ సమావేశాలు ఐదురోజులపాటు కొనసాగుతాయని, అమృత్‌కాల్ సమయంలో అర్థవంతమై, చర్చలు నిర్వహించేందుకు ఈసమావేశాలు ఏర్పాటు అయ్యాయని ఎక్స్ సోషల్‌మీడియాలో ట్వీట్‌చేసారు. పాత పార్లమెంటుభవనం, కొత్తపార్లమెంటు భవనం చిత్రాలను ఈ ట్వీట్‌కు జోడించారు. గతనెలలోనే పార్లమెంటు వర్షాకాల సమావేశాలుముగిసాయి. వీటిని పాత పార్లమెంటు భవనంలోనే నిర్వహించారు. ఇపుడు కొత్తప్రత్యేక సమావేశాలు హటాత్తుగాప్రకటించడం రాజకీయవర్గాల్లో తీవ్రస్థాయి చర్చకు దారితీసింది. పార్లమెంటు శీతాకాల సమావేశాలు సహజంగా నవంబరు చివరివారంలో ప్రారంభం అవుతాయి. ఇపుడు అజెండా వెల్లడించని ఈ ప్రత్యేకసమావేశాలు అన్ని రాజకీయపార్టీల్లో చర్చనీయాంశంగా మారాయి.

# జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి ప్రమాదం

- ఓటమి భయంతోనే తెరపైకి వన్ నేషన్-వన్ ఎలక్షన్
- జమిలి విధానంలో రాష్ట్రాల స్వయం ప్రతిపత్తికి ఆటంకం
- టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి



ఆదివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికే ప్రమాదమని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రాల హక్కులను హరించడానికి బిజెపి జమిలి ఎన్నికల ప్రస్తావన తీసుకుని వస్తుందన్నారు. జమిలి ఎన్నికలపై కేంద్రానివి డ్రామాలన్నారు. సర్వేల్లో బిజెపికి వ్యతిరేక ఫలితాలు వచ్చాయన్నారు. అందుకే ఓటమి భయంతో మోడి వన్ నేషన్ వన్ ఎలక్షన్ విధానాన్ని తీసుకుని వస్తున్నారన్నారు. ఆదివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. అధ్యక్ష తరహా ఎన్నికల తీసుకురావాలని చూస్తున్నారు. ఈ జమిలి ఎన్నికల ముమ్మందు అధ్యక్ష తరహా ఎన్నికలుగా మారే అవకాశం ఉందన్నారు. అధ్యక్ష తరహా ఎన్నికలు వస్తే దక్షిణాది ఉనికే ప్రశ్నార్థకంగ ఖమారుతుందన్నారు. జమిలి బిల్లు పాస్ కావాలంటే 2/3 వంతు మెజారిగీ కావాలన్నారు. జమిలి విధానంలో రాష్ట్రాల స్వయం ప్రతిపత్తికి ఆటంకం కలుగుతుందన్నారు. ఈ దేశం రాష్ట్రాల సమూహం అ న్నారు. కానీ ఒక పార్టీ చేతిలో అధికారం పెట్టుకో వడానికి బిజెపి కుట్ర చేస్తుందన్నారు. ఈ కుట్రను ముం దుగానే ఊహించి లోకసభలో ప్రస్తావించి బిజెపి ది వన్ నేషన్ వన్ పార్టీ విధానం అని నేను చెప్పా అన్నారు. కొద్ది రోజులుగా దేశంలో జమిలి ఎన్నికలపై చర్చ జరుగుతుం దన్నారు. దేశంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ప్రస్తుతం బిజెపి మాయ మాటలను నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరు కర్ణాటకలో గల్లీగల్లీ తిరిగినా ప్రధానిమోడి, అమిత్ సా 30 రోజులు ప్రచారం చేసిన బిజెపి గెలువలేదన్నారు. పార్లమెంటులో మణిపూర్ ఘటనపై ప్రధాని ఒక్క మాట మాట్లాడలేదని మణిపూర్ అల్లర్లను పట్టించుకోలేదన్నారు. ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించిందన్నారు. మోడి నాయకత్వంలో దేశానికి అభద్రత లేదన్నారు. రాబోయే ఐదు రాష్ట్రాల ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని సర్వేలు నివేదిక ఇచ్చాయన్నారు. సి ఓటర్ సర్వే ప్రకారం రాష్ట్రంలో కాంగ్రెస్‌కు 38శాతం, బిఆర్ఎస్‌కు 31శాతం ఓట్లు మాత్రమే అవకాశం ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి, ఎన్‌డిఏ కూటమికి అవమానకర పరిస్థితులు ఉండనున్నాయన్నారు. బిజెపి, బిఆర్ఎస్ వేరువేరు కాదు, అవి ఒకేతాను ముక్కలన్నారు. జమిలి ఎన్నికలకు మద్దతు తెలుపుతూ 2018లో సిఎం కెసిఆర్ లేఖ రాసిన విషయాన్ని గుర్తుచేశారు. దేశంలో అత్యుతన్న పదవి రాష్ట్రపతి పదవి అన్నారు. మాజీ రాష్ట్రపతి వన్ నేషన్, వన్ ఎలక్షన్ కమిటీ చైర్మన్‌గా నియమించి ఆ పదవికి కళంకం తెచ్చారన్నారు. మోడి ప్రభుత్వం రాజ్యాంగ మూల సిద్ధాంతాలకు వ్యతిరేకండా ఎలాంటి మార్పులు తెచ్చినా కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. బిజెపి మెడలు వంచుతుందన్నారు.

## వచ్చే ఎన్నికల్లో సింగరేణిలో గులాబీ జెండా ఎగరాలి: కల్వకుంట్ల కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 3:** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సింగరేణి ప్రాంతంలో గులాబీ జెండా ఎగరాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆకాంక్షించారు. ఆ ప్రాంతాల్లో ఉన్న అన్ని ఎమ్మెల్యే స్థానాలను గెలిపించి సిఎం కెసిఆర్‌కు కానుకగా ఇవ్వాలని కోరారు. సింగరేణిని ప్రైవేటీకరించే పరిస్థితి నుంచి కెసిఆర్ తప్పించారని పేర్కొన్నారు. తన నివవాసంలో ఆమెను సింగరేణి సంస్థకు చెందిన పాఠశాలల్లో కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్న టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బంది కలిశారు. తమ సమస్యలను పరిష్కరించాలంటూ ఆమెకు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాక ముందు వారసత్వ ఉద్యోగాల అంశం తీవ్రమైన సమస్యగా ఉండేదని ఈ సందర్భంగా కవిత తెలిపారు. అప్పట్లో కేవలం 9000 ఉద్యోగాలు మాత్రమే ఇస్తే తెలంగాణ ఏర్పడిన తర్వాత 20వేల ఉద్యోగాలు కల్పించామన్నారు. మానవతా దృక్పథంతో ఆలోచించి సిఎం కెసిఆర్ వారసత్వం ఉద్యోగాలను కల్పించారన్నారు. సింగరేణి సంస్థలోని పాఠశాలల టీచింగ్, నాన్‌టీచింగ్ ఉద్యోగుల సమస్యలను కూడా ప్రభుత్వం సాను కూలంగా పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. తాను కూడా చొరవ తీసుకొని సిఎం కెసిఆర్‌తో చర్చిస్తానని తెలిపారు. అవసరమైతే సిఎంతో సింగరేణి కార్మిక నాయకుల సమావేశం ఏర్పాటు చేయించడానికి ప్రయత్నం చేస్తానని చెప్పారు.

# బంగ్లా చేతిలో చిత్తుగా ఓడిన అఫ్ఘాన్

- 89 పరుగుల తేడాతో బంగ్లాదేశ్ గెలుపు





**లాహోర్, సెప్టెంబరు 3 :** ఆసియాకప్ టోర్నీలో బంగ్లాదేశ్ ఆఫ్ఘనిస్తాన్‌లమధ్య జరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్ 89 పరుగుల తేడాతో గెలిచింది. ఆఫ్ఘనిస్తాన్‌ను చిత్తుగా ఓడించింది. నిర్ణీత 50 ఓవర్లకుగాను 44.3 ఓవర్లలోనే ఆఫ్ఘనిస్థాన్ జట్టు 245 చేసి కుప్పకూలింది. అంతకు ముందు టాస్ గెలిచి బ్యాటింగ్‌చేసిన బంగ్లాదేశ్ జట్టు ఐదు వికెట్ల నష్టానికి 334 పరుగులు చేసింది. బంగ్లాదేశ్ బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. ఈ మ్యాచ్‌లో బంగ్లా బ్యాటర్లు తమ సత్తా చూపించారు. మెహిది హసన్ మీరజ్ 119 బంతుల్లో 112 పరుగులుచేసాడు. ఏడుఫోర్లు, మూడు సిక్సర్లుకూడా సాధించాడు. నజ్ముల్‌హసన్ షాంటో 105 బంతుల్లో 104 పరుగులు చేసాడు. తొమ్మిది ఫోర్లు, సిక్సర్లు కూడా సాధించి సెంచరీలతో కదం తొక్కడంతో నిర్ణీత 50 ఓవర్లలో ఐదు వికెట్లనష్టానికి 334 పరుగులు భారీ స్కోరును సాధించింది. మీరజ్, షాంటోలు తమతమ వన్డే కెరీర్‌లలో రెండోసెంచరీలునమోదుచేసి జట్టుస్కోరుకు మద్దతిచ్చారు. 112 పరుగుల వ్యక్తిగ స్కోర్‌వద్ద మీరజ్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. 104 పరుగులుచేసి షాంటో రనౌట్ అయ్యాడు. బంగ్లా ఇన్నింగ్స్ లో మహ్మద్ నూమ్ 28, ముష్పికర్ రహీం 25, షకీబల్ అల్‌హసన్ 34 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. తౌహిద్ హ్రిదోయ్ డకౌట్ అయి నిరాశపరిచాడు. ఆఫ్ఘన్ బౌలర్లలో గుల్బదిన్ నైబ్, ముజీబుర్ రెహ్మాన్ చెరొక వికెట్ తీస్తే షాంటో, ముష్పికర్ షమీమ్‌లు రనౌట్ అయ్యారు. ఈ టోర్నీలో గెలవడంతో బంగ్లాజట్టు సూపర్‌ఫోర్‌కు బెర్త్ ఖరారుచేసుకుంది. తొలిమ్యాచ్‌లో ఇదే జట్టుపై గెలిచిన శ్రీలంక సూపర్‌ఫోర్ బెర్త్ దాదాపుగా ఖరారుచేసుకుంది.

## బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు తప్పిన ప్రమాదం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 3:** బిజెపి నేత, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు ప్రమాదం తప్పింది. ఆదివారంనాడు ఆయన ప్రయాణిస్తున్న కాన్వాయ్ స్వల్ప ప్రమాదానికి గురైంది. కరీంనగర్ జిల్లా, మానకొండూరు మండలం లలితాపూర్ వద్ద గొర్రెల మందను చూసి ఈటల ప్రయాణిస్తున్న కారు డ్రైవర్ అకస్మాత్తుగా బ్రేక్ వేశాడు. వాహనం అకస్మాత్తుగా ఆగడంతో వెనుక వస్తున్న ఎస్కార్ట్‌లని మరో వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎమ్మెల్యే ఈటల వాహనం స్వల్పంగా దెబ్బతింది. దీంతో ఆయన మరో వాహనంలో హైదరాబాద్ వచ్చారు.

## షర్మిల తెలంగాణ కోడలైతే... నేను ఇక్కడి ఆడబిడ్డను

### కేంద్ర మాజీమంత్రి రేణుకాచౌదరి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 3:** పాలేరులో వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు షర్మిల పోటీ చేయనున్నట్లు జరుగుతున్న ప్రచారంపై కాంగ్రెస్ నేత, కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి తీవ్రంగా స్పందించారు. షర్మిల ముందు అమరావతిలో రైతుల గురించి మాట్లాడాలని సూచించారు. గాంధీభవన్ వద్ద ఆమె మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ కోడలిని అన్న విషయం షర్మిలకు ఇప్పుడు గుర్తు వచ్చిందా? అని ప్రశ్నించారు. తెలంగాణలో షర్మిల ఎంతనో? ఏపీలో తాను కూడా అంతేనని రేణుకా చౌదరి వ్యాఖ్యానించారు. తాను ఏపీ కోడల్ని అన్న ఆమె... తెలంగాణ బిడ్డనని గుర్తు చేశారు. తెలంగాణలో షర్మిల పోటీ చేసే విషయమై అధిష్ఠానం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. షర్మిల విషయంలో అధిష్ఠానం స్పష్టమైన నిర్ణయం తీసుకుంటుందని భావిస్తున్నట్లు చెప్పారు. పాలేరులో పోటీ చేయడానికి ఇంకా ఎవరైనా మిగిలి ఉన్నారా? అంటై సెటైర్లు వేశారు.

## అసెంబ్లీని సందర్శించిన యుపి స్పీకర్ సతీశ్‌మహాన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 3:** తెలంగాణ రాష్ట్ర శాసనసభను ఉత్తరప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ సతీశ్ మహాన్ ఆదివారంనాడు సందర్శించారు. ఆయనకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి స్వాగతం పలికారు. సతీష్ మహాన్‌కు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ నిర్వహణ, పనితీరును స్పీకర్ పోచారం వివరించారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ నిర్వహణ అత్యుత్తమంగా ఉన్నదని, ప్రజా సమస్యలపై చర్చలు అర్థవంతంగా జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. శాసనసభ సమావేశాల నిర్వహణ, పద్ధతులపై ఇరువురు స్పీకర్లు చర్చించారు. ఈ సందర్భంగా ఉత్తరప్రదేశ్ స్పీకర్ సతీష్ మహాన్‌ను శాలువాతో స్పీకర్ పోచారం, చైర్మన్ గుత్తా ఘనంగా సత్కరించారు. ఆయనకు మెమొంటో అందజేశారు. ఈ సందర్భంగా అసెంబ్లీ సెక్రటరీ డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులు పాల్గొన్నారు.

# అడుగంటిన మానవ సంబంధాలు..

## అక్రమ సంబంధాలు, శారీరక సుఖాల కోసం అయినవారినే కడతేరుస్తున్న కిరాతకులు



చందన (ఫైల్)

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో మానవ సంబంధాలు అడుగింటుతున్న ఘటనలు వరుసగా వెలుగు చూస్తుండడం అనేక కుటుంబాలను చి న్నాభిన్నం చేస్తున్నాయి. అక్రమ సంబంధాలు, శారీరక సుఖాల కోసం అయిన వారినే హత్య చేస్తున్న కిరాతకుల ఉదంతాలు తరచూ ఎక్కడో ఒకచోట జరుగుతుండడం, ఈ క్రమంలో నిందితులను పట్టుకోవడం పోలీసులకు సవాల్‌గా మారుతోంది. రాష్ట్రంలో సంచలనం రేపిన జగిత్యాల జిల్లాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని దీప్తి అనుమానాస్పద మరణం వెనుక వెలుగు చూసిన దారుణం సభ్య సమాజాన్ని తలవంచుకునేలా చేసింది. సొంత చెల్లి చందన, ఆమె ప్రియుడు సుల్తాన్‌తో పాటు అతని కుటుంబ సభ్యు ల చేతిలో దీప్తి దారుణ హత్యకు గురైనట్లు పోలీసులు తేల్చారు. దీప్తి అనుమానాస్పద మరణంపై మొదటి నుంచి అనుమానం చెందిన పోలీసులు ఆమెది హత్యగా భావి ంచగా, ఇందులో సోదరి పాత్ర వుందని కూడా వారు అంచనా వేయగా చివరకు పోలీసులు ఊహించినట్లుగానే జరగడం గమనార్హం. ఏడేళ్ల క్రితం నాగర్ కర్నూలు జిల్లాలో జరిగిన ఘటన అప్పట్లో తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపింది. స్వాతి, శ్రీనివాస్ రెడ్డి అనే దంపతుల జీవనం అన్యోనంగా సా గిపోతున్న వేళ వీరి జీవితంలోకి రాజేష్ అనే పిజియో థెరపిస్టు వచ్చాడు. శ్రీనివాస్ రెడ్డి, స్వాతిలకు అప్పటికే పెళ్లయి పదేళ్లు కావడం ఇద్దరు పిల్లలు వుండం, ఉన్నంత లో వారు బాగానే వుండడంతో వారికి ఆ ప్రాంతంలో మంచిపేరే వుంది. అయితే శ్రీనివాస్ రెడ్డి క్వారీ కాంట్రాక్ట్ పనుల నిమిత్తం తరచూ ఇతర ప్రాంతాలకు వెళుతుం డంతో ఈ సమయంలో పిజియో థెరపిస్టు రాజేష్‌తో స్వాతికి పరిచయం ఏర్పడి అదికాస్త అక్రమ సంబంధంగా మారింది. చివరకు స్వాతి, రాజేష్‌లు శ్రీనివాస్ రెడ్డిని హ త్యచేసి శవాన్ని అటవీ ప్రాంతంలో కాల్చివేశారు. అనంతరం రాజేష్ ముఖానికి ప్లాస్టిక్ సర్జరీ ద్వారా శ్రీనివాస్ రెడ్డి ముఖంలా మార్చేందుకు స్వాతి ప్రయత్నించి, అతని ముఖంపై యాసిడ్ చుక్కలు అద్దింది. దీని తరువాత జరిగిన పరిణామాలు శ్రీనివాస్ రెడ్డి హత్య జరిగినట్లు తేల్చగా స్వాతి, రాజేష్‌లు జైలు పాలై చివరకు జీవితఖైదు పడే వరకు వెళ్లింది. ఈ ఎపిసోడ్‌లో స్వాతిని ఎవరూ దగ్గరకు రానివ్వకపోగా ఇప్పటికీ జైల్లో మగ్గుతోంది. ఆమె ఇద్దరు పిల్లలను అమ్మమ్మ, తాతలు పెంచుకుంటు కూ తురు చేసిన సిగ్గుమాలిన పనికి ఊరువదిలి దూరంగా వెళ్లిపోయారు. ఇక మరో ఘటన హైదరాబాద్‌లోనే జరిగింది. శిరీషా అనే బ్యూటీషియన్ వివాహిత. ఆమెకు ఎది గిన కూతురు వుండగా ఒక ఫోటోగ్రాఫర్‌తో వివాహేతర సంబంధం వుంది. ఇదే సమయంలో ఫోటోగ్రాఫర్ మరో అమ్మాయిని పెళ్లి చేసుకోవాలని అనుకున్న సమయం లో శిరీష అడ్డుతగిలింది. దీంతో శిరీషను అడ్డుతొలగించుకునేందుకు సదరు ఫోటోగ్రాఫర్ తన స్నేహితుడైన అప్పటి మెదక్ జిల్లా కుక్కునూరుపల్లి ఎస్ఐ ప్రభాకర్ రెడ్డి వ ద్దకు శిరీషను తీసుకువెళ్లాడు. అక్కడ శిరీషతో ఎస్ఐ ప్రభాకర్ రెడ్డి అసభ్యంగా ప్రవర్తించగా చిన్న రగడ జరిగింది. దీని తరువాత ఫోటోగ్రాఫర్ శిరీషను తీవ్రంగా కొట్టడ ంతో హైదరాబాద్‌కు రాగానే ఆమె ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. దీని తరువాత ఈ వ్యవహారం తన మెడకు చుట్టుకుట్టుందేమోనని భయపడ్డ ఎస్ఐ ప్రభాకర్ రె డ్డి సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనలో శిరీష భర్త, కూతురు, ఎస్ఐ ప్రభాకర్ రెడ్డి భార్య ఏడాది బాలుడు బాధితులుగా మారారు. ఇక అక్రమ సంబంధాల కారణంగా తెలుగు రాష్ట్రాల్లో భార్యలను హత్య చేసిన భర్తలు, భర్తలను హత్య చేసిన భార్యల సంగతి అనేకం వున్నాయి. ఇదే సమయంలో అ డ్డువచ్చిన అత్తమామలు, తల్లిదండ్రులను చంపిన వారు కూడా వున్నారు. ఈ ఘటనల వల్ల వీరిని నమ్ముకున్న వారు, చిన్నారులు అనాథలవుతున్నారు. వీరికి దిక్కెవర న్నది ప్రశ్నార్థకంగా మారింది. ఇక ఈ ఘటనలకు భిన్నంగా జరిగిన ఘటన జగిత్యాలలో వెలుగుచూసిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని దీప్తి హత్య. గత నెల 29వ తేదీన తన ఇ ంట్లోనే దీప్తి మరణించి వుండగా ఇదే సమయంలో ఆమె సోదరి చందన అదృశ్యమయ్యింది. ఇదే సమయంలో ఇంట్లోని కోటిన్నర రూపాయల నగలు, నగదు కనిపించకు ండా పోవడం సంచలనం రేపింది. దీని తరువాత అక్క మద్యం తాగి పడిపోతే తాను ప్రియుడితో కలిసి వెళ్లిపోయినట్లు దీప్తి సోదరి చందన వాయిస్ మెసేజ్ పంపడం సంచలనం రేపింది. అయితే దీప్తికి హత్యగానే భావించిన పోలీసులు ఆ కోణంలోనే విచారణ చేబట్టారు. పరారీలో వున్న ఆమె సోదరి చందనను అతి కష్టం మీద మూ డు రోజుల తరువాత ఒంగోలులో పట్టుకుని హైదరాబాద్‌కు తరలించి విచారించగా తన సోదరిని తానే హత్య చేసినట్లు అంగీకరించింది. తాను ముస్లిం యువకుడైన సు ల్తాన్‌ను ప్రేమించగా తన ప్రేమను అక్కతో పాటు కుటుంబ సభ్యులు అంగీకరించలేదని, దీంతో తల్లిదండ్రులు లేని సమయంలో తన ప్రియుడు, అతని తల్లి, కుటుంబ సభ్యులతో కలిసి అక్కను చంపినట్లు అంగీకరించింది. అప్పటికే మద్యం తాగి మత్తులో వున్న సోదరి దీప్తి ముక్కు, నోటికి ప్లాస్టర్ వేసి, మెడకు చున్నితో బిగించి చంపి పట్లు చందన చెప్పడం పోలీసులకు షాక్‌కు గురిచేసింది. ఈ కేసులో చందన మేజర్. ఆమె తన ప్రియుడు సుల్తాన్‌ను పెళ్లి చేసుకోవాలని అనుకుంటే ఎవరూ అడ్డుచెప్ప రు. ఇందుకోసం అక్కను మద్యం మత్తులో దింపి హత్య చేయాల్సి న అవసరం లేదు. కేవలం ప్రియుడిని పెళ్లాడేందుకు, అతనితో శారీరక సుఖం పొందేందుకు, ఇంట్లోని నగదు, నగలతో ఉడాయించేందుకు చందనా ఒక క్రిమినల్ స్థాయిలో ఆలోచించి మరీ దారుణానికి ఒడిగట్టడం పోలీసులను సైతం ఆశ్చర్యానికి గురిచేసింది. దీప్తి హత్య కేసులో చందనతో పాటు ఆమె ప్రియుడు సుల్తాన్, అతని కుటుంబ సభ్యులు ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. వీరికి శిక్షలు పడేలా చేస్తామని పోలీసులు చెబుతునా న్నరు. కాగా ఈ కేసులో దీప్తి, చందనల తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతంగా వుంది, ఇద్దరు కూతుళ్లలో ఒకరు హత్యకు గురికాగా మరొకరు హత్య కేసులో అరెస్టయి జైలుపాలయ్యింది.

## 'ఇండియా' కూటమిలో మరో నాలుగు కమిటీలు


≫ చెందినసంజయ్‌ఝా, శివసేన అనిల్‌దేశాయి, ఆర్జేడి సంజయ్‌యాదవ్, ఎన్సీపీ పిసిచాకో, జెఎంఎంకు చెందిన చంపాయ్‌సోరెన్; జమాజ్‌వాదిపార్టీకి చెందిన కిరణ్మయి నందా, ఆప్ సంజయ్‌సింగ్; సిపిఐఎం అరుణ్‌కుమార్, సిపిఐ బినయ్ విశ్వమ్, నేషనల్ కాన్ఫరెన్స్ నుంచి హస్నైన్ మసూదీ, ఆరెల్డీనుంచి షాహిద్ సిద్ధిఖీ, ఆరెస్పీనుంచి ఎన్కే ప్రేమచంద్రన్, ఎఐఎఫ్‌బినుంచి జి.దేవరాజన్, సిపిఐఎంఎల్‌నుంచి రవిరాయ్, విసికెనుంచి తిరుమావలన్, ఐయుఎంఎల్‌నుంచి కెఎం కాదర్ మొయిద్దీన్, కెసిఎంనుంచి జోఎస్‌కెమణిలను నియమించారు. తృణమూల్ కాంగ్రెస్‌నుంచి ఈ కమిటీలోకి పేరును ఇంకా సూచించలేదు. డిఎంకెనుంచి తిరుచ్చిశివ, పిడిపినుంచి మెహబూబ్‌బేగ్‌లను కూడా ప్రచారకమిటీలో నియమించారు. కాంగ్రెస్‌నుంచి పవన్‌ఖేరా, డిఎంకె కణిమోజికరుణానిధిలపేర్లను మీడియా వర్కింగ్‌గ్రూప్‌లో జతచేసారు. డిఎంకె దయానిధి మారన్, ఆర్ఎల్‌డి రోహిత్‌జాఖడ్‌లకు సోషల్‌మీడియా వర్కింగ్‌గ్రూప్‌లో నియామకంజరిగింది. రీసెర్చి వర్కింగ్‌గ్రూప్‌లో డిఎంకె కేంద్ర మాజీ మంత్రి ఎ రాజా నియమితులయ్యారు. అలాగే సోషల్‌మీడియా విభాగంలో కాంగ్రెస్‌నుంచి సుప్రియా శ్రీనాతే, ఆర్జేడినుంచి సుమిత్‌శర్మ, ఎస్పీనుంచి ఆశిష్‌యాదవ్,రాజీవ్‌నగమ్, ఆప్‌నుంచి రాఘవ్‌చద్దా, జెఎంఎంనుంచి అవిదాని, పిడిపినుంచి ఇల్తిజా మెహబూబా, సిపిఎంనుంచి ప్రాంజాల్, సిపిఐనుంచి బాలచంద్రన్ కాంగో, ఎన్సీ నుంచి ఇఫ్రాజా, సిపిఐఎంఎల్‌నుంచి వి.అరుణ్‌కుమార్‌లు ఎన్నికయ్యారు. ఈప్యానెల్‌కు కూడా టిఎంసి పేరును ఇవ్వలేదు. ఇకమీడియా వర్కింగ్‌గ్రూప్‌లో కాంగ్రెస్‌నేత జైరామ్‌రమేష్; మనోజ్‌ఝా, శివసేన అరవింద్ సావంత్, ఎన్సీపి జితేంద్ర అవధ్, ఆప్ రాఘవ్‌చద్దా, జెడియునుంచి రాజీవ్‌రంజన్, సిపిఎంనుంచి ప్రాంజాల్, ఎస్పీనుంచి ఆశిష్ యాదవ్‌లున్నారు. జెఎంఎంనుంచి సుప్రియో భట్టాచార్య, అలోక్‌కుమార్; మనీష్‌కుమార్‌లు జెడియునుంచి ఎంపికయ్యారు. సిపిఐనుంచి బాలచంద్రన్ కాంగో, ఎస్పీనుంచి రాజీవ్‌నిగమ్, ఎన్సీ నుంచి తన్వీర్ పసాదిక్, ఆర్ఎల్డీనుంచి ప్రశాంత్ కనోజియా, ఎఐఎఫ్‌బినుంచి నరేన్ ఛటర్జీ, సిపిఐఎంఎల్‌నుంచి సుచేత దే, పిడిపినుంచి మోహిత్‌భాన్‌లు సభ్యులుగా ఎంపికయ్యారు. ఇక రీసెర్చి వర్కింగ్‌గ్రూప్‌లో కాంగ్రెస్‌నుంచి అమితాబ్ దూబే, ఆర్జేడినుంచి సుభోద్‌మెహతా, శివసేననుంచి ప్రియాంక చతుర్వేది, ఎన్సీపినుంచి వందనా చవాన్, జెడియునుంచి కెసి త్యాగి, జెఎంఎంనుంచి సుదివ్యకుమార్‌సోను, ఆప్‌నుంచి జాస్మిన్‌షా, ఎస్పీనుంచి అలోక్‌రంజన్; ఎన్సీ నుంచి ఇమ్రాన్‌నబీదర్, పిడిపినుంచి ఆదిత్యలు ఉన్నారు.

## నాణ్యమైన ఉత్పత్తులు ఉపయోగించి అధిక దిగుబడి సాధించాలి

### కేంద్ర మాజీమంత్రి వేణుగోపాలచారి

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** రైతులకు అధికదిగుబడితో సాగు లాభసాటిగా మార్చేందుకు నాణ్యమైన ఉత్పత్తులు ఉపయోగించాలని కేంద్ర మాజీ మంత్రి, రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ సముద్రాల వేణుగోపాలచారి అన్నారు. ఆదివారం నగరంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయ మాట్లాడుతూ అగ్రి ఇన్‌పుట్స్ మైక్రో న్యూట్రియన్స్ నీటిలో కరిగే ఎరువులు, బయోఫర్టిలైజర్లు, బయో పెస్టిసైడ్స్, బయో స్టిములెంట్లు, గ్రోత్ ప్రమోటర్లు, హెర్బిసైడ్లు, ఇన్సెక్టిసైడు అందుబాటులోకి రావడాన్ని అభినందించారు. ఆర్గానిక్, ఇనార్గానిక్ నాన్ కెమికల్, కెమికల్ ఇన్‌పుట్ అన్నింటిని రైతుకి అందుబాటులోకి తీసుకురావడమనేది చాలా అరుదుగా ఉందన్నారు. నాణ్యమైన ఉత్పత్తులను అతి తక్కువ ధరల్లో రైతులకు అందించాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వాతావరణం అనుకూలించకపోవడంతో పెట్టిన పెట్టుబడి రావడం లేదన్నారు. కూలీల కొరత, నకిలీ విత్తనాలు, నాణ్యతా లోపాలతో రైతలు నష్టపోతున్నారన్నారు. మద్దతు ధర అందక, కోల్డ్ స్టోరేజ్ గోదాములు లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

# భారీగా తగ్గిన కూరగాయల ధరలు



**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** గత కొన్ని నెలలుగా తెలంగాణలో కొండకెక్కిన కూరగాయల ధరలు తాజాగా తగ్గుముఖం పట్టాయి. టమాటా, పచ్చిమిర్చి భారీగా పెరగ్గా, మిగిలిన కూరగాయలు సైతం కిలోకు 60 రూపాయలకు పైగా ధర పలికాయి. వేసవిలో పడిన అకాల వర్షాలకు రైతులకు అధిక మొత్తంలో పంటలు దెబ్బతిని నష్టాలు వచ్చాయి. తదుపరి జూన్ నెలలో వర్షాభావ పరిస్థితుల వల్ల కూరగాయల తోటలు దెబ్బతిన్నాయి. దీనికి తగినట్లుగా రుతు పవనాల రాక తీవ్ర జాప్యం కావడంతో విత్తనాలు వేసినా అవి మొలకలు రాలేదు. దాని వల్ల కూరగాయల దిగుబడి తగ్గిపోయి రైతులు తీవ్ర నష్టాల్లో మునిగిపోయారు. దీంతో జూన్ రెండో వారం నుండి

## తోటల్లో అందుబాటులోకి దిగుబడులు

## మార్కెట్లలోకి పెద్దఎత్తున దిగుమతులు

తెలంగాణ వ్యాప్తంగా కూరగాయల ధరలు భారీగా పెరిగాయి. తొలుత టమాటా ధర ఒక్కటే పెరిగింది. తర్వాత ప్రతికూల పరిస్థితుల ప్రభావం మిగిలిన కూరగాయల మీద సైతం పడింది. జూన్ మూడో వారం నాటికి టమాటా ధర కిలో 100 రూపాయలు దాటింది. తర్వాత క్రమేపీ పెరుగుతూ వచ్చి 200 రూపాయలకు చేరింది. ఈ విధంగా కూరగాయల ధరలు ఒక లెక్కన పెరిగితే పచ్చిమిర్చి ధర కూడా భారీగా పెరిగిపోయింది. అగస్టు రెండో వారం వరకూ కూడా టమాటా ధర అలాగే ఉంది. అగస్టు తదుపరి రోజుల నుండి క్రమంగా టమాటా ధర తగ్గుదల మొదలైంది. దీంతో పేద, మధ్య తరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడటమే కాకుండా వాటి వాడకాన్ని తగ్గించివేశాయి.

అయితే పంట దిగుబడి అందుబాటులోకి వస్తుండటంతో కూరగాయల రేట్లు క్రమేపీ తగ్గుతూ వస్తున్నాయి. రాష్ట్రంలోని మహబూబ్‌నగర్, వికారాబాద్, రంగారెడ్డి, నల్లగొండ, సిద్దిపేట్, సంగారెడ్డి, నాగర్‌కర్నూలు, వనపర్తి, మెదక్, వరంగల్, సూర్యాపేట్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో పెద్ద ఎత్తున కూరగాయలను సాగు చేస్తున్నారు. ఆయా జిల్లాల నంఉడి హైదరాబాద్ మెహిదీపట్నం మార్కెట్‌కు ప్రతీ రోజూ 80 క్వింటాళ్ల టమాటా వస్తోంది. అలాగే ఎర్రగడ్డ మార్కెట్‌కు 110 క్వింటాళ్ల టమాటాలు, ఇతర కూరగాయలు రెండు మార్కెట్లకు 1,100 టన్నులకు పైగా వస్తున్నాయి. వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం, ఆదిలాబాద్ మార్కెట్లకు టమాటాల రవాణా పెరిగింది. దీంతో నెల క్రితం కిలో టమాటా ధర 180 రూపాయల నుండి 200 రూపాయల వరకూ పలికింది. ఇప్పుడు రైతు బజార్లలో కిలో టమాటా ధర 10 నుండి 15 రూపాయలుగా ఉంది, బహిరంగ మార్కెట్లలో అయితే కిలోకు 20 రూపాయల చొప్పున అమ్మకాలు జరుగుతున్నాయి. మాల్స్‌లో కిలోకు 25 రూపాయలకు విక్రయిస్తున్నారు. మిర్చి అయితే కిలో 25 రూపాయల చొప్పున అమ్మకాలు చేస్తున్నారు. మిగిలిన కూరగాయలు కిలో 60 రూపాయలకు పైబడి ధరలు పలుకగా, ఇప్పుడు ఇవి బాగా తగ్గాయి. రైతు బజార్లలో వంకాయలు కిలోకు 18 రూపాయలు, బెండకాయలు 23 రూపాయలు, బీరకాయలు 18 రూపాయలు, కాకరకాయలు 23 రూపాయలు, దొండకాయలు 18 రూపాయలు, బీన్స్ 35 రూపాయలు, కాలిఫ్లవర్ 18 రూపాయలు, క్యాబేజీ 13 రూపాయలు, బంగాళాదుంపలు 21 రూపాయలు, ఉల్లి 21 రూపాయలు చొప్పున ధర పలుకుతోంది.

## జోడోయాత్రకు యేడాది..

≫ జిల్లాల్లోను నిర్వహించాలని హైకమాండ్‌సూచించింది. తొలి విడత పాదయాత్రలో రాహుల్ మోడీ, ఎన్డీయే ప్రభుత్వంపై విమర్శలతో ధ్వజమెత్తారు. ప్రతిముఖ్యప్రాంతంలో మీడియా సమావేశాలు, కూడలి సభలు నిర్వహించిన రాహుల్ విభిన్న వర్గాలను కలిసి వారితో ముఖాముఃః కూడా నిర్వహించారు. స్థానిక కార్యకర్తలు, వాణిజ్యవేత్తలు, సామాన్యులతోకూడా తన వాకథాన్‌లో ఇష్టాగోష్టి నిర్వహించారు. మతపరమైన రాజకీయాలకు కీలకం ఆర్‌ఎస్ఎస్ అని పేర్కొన్న రాహుల్ విడి సావర్కర్‌పైనా వ్యాఖ్యలుచేయడం అప్పట్లో పెద్ద దుమారంరేపింది. తొలివిడత యాత్రలో 100 కూడలి సమావేశాలు, 13 మీడియా సమావేశాలు, 275 ప్రాంతాల్లో నడుస్తూనే ఇష్టాగోష్టిలను నిర్వహించారు. అలాగే 100 ప్రాంతాల్లో ముఖ్యులను కలిసి వారితో ముఖాముఃః నిర్వహించారు. కమల్‌హసన్; పూజాభట్,రియాసేన్, సుశాంత్‌సింగ్, స్వరభాస్కర్; రాష్మిదేశాయి, ఆకాంక్షపూరి, అమోల్‌పలేకర్ వంటిప్రముఖులు జోడోయాత్రలో పాల్గొని మద్దతు పలికారు. మిలిటరీ మాజీలు దీపక్ కపూర్, ఎల్ రామ్‌దాస్, ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్‌రాజన్, మాజీ ఆర్థిక శాఖ కార్యదర్శి అరవింద్ మాయారామ్‌లు కూడా యాత్రలోపాల్గొన్నారు. చివరకు జనవరి 30వ తేదీ కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో జోడోయాత్రను ముగించారు. రెండో విడత జోడోయాత్రను ఈసారి తూర్పునుంచి పశ్చిమానికి నిర్వహిస్తామని అరుణాచల్‌ప్రదేశ్‌లోని పాసిఘాట్‌నుంచి గుజరాత్‌లోని పోర్బందర్‌వరకూ ఈ యాత్ర ఉంటుందని కాంగ్రెస్ కార్యదర్శి జైరామ్‌రమేష్ తెలిపారు. రెండో విడత ప్రారంభానికి ముందు మొదటిసారి నిర్వహించిన జోడోయాత్ర తొలివార్షికోత్స వానికి గుర్తుగా అన్ని జిల్లాల్లోను ఈనెల ఏడవ తేదీ పాదయాత్రలుచేయాలని హైకమాండ్ ఆదేశాలు పంపించింది.



## 'హంగ్రీ చీతా' సాంగ్ రిలీజ్

పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్‌ను యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు సుజీత్ వేరేలెవల్‌లో ప్రెజెంట్ చేసిటాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారిపోయారు.. అదేవిధంగా తాజాగా గ్లింప్స్ వీడియోలో మ్యూజికల్ సెన్సేషన్ థమన్‌ఇచ్చిన బ్యాగ్రౌండ్ మ్యూజిక్ కూడ వేరేస్థాయిలో ఉంది.తాజాగా గ్లింప్స్‌లోని లిరిక్స్‌కు సంబంధించిన హంగ్రీ చీతా సాంగ్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ హంగ్రీ చీతా విశేషంగా ఆకట్టుకుంటోంది.. ఇంకా ఈచిత్రం నుంచి వరుస అప్‌డేట్స్ రానున్నట్టు తెలుస్తోంది.. ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రంలో బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ విలన్ పాత్రలో కన్పించనున్నారు. అర్జున్‌దాస్, శ్రియారెడ్డి తదితరులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈచిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి.



## కోటి వ్యూస్‌తో 'గణేష్ ఆంథెం'

టాలీవుడ్ అగ్రనటుడు నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో, దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్‌ఎంటర్‌టైనర్ 'భగవంత్ కేసరి'. ఈఏడాది అక్టోబర్ 19న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో రిలీజ్ కాబోతోంది.. ఈసినిమాపై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే రిలీజైన ప్రచార చిత్రాలు సినిమాపై మంచి హైప్‌ను క్రియేట్ చేశాయి. అయితే ఈసినిమా నుంచి గణేష్ ఆంథంను మేకర్స్ రిలీజ్ చేయగా, సూపర్ స్పందన రాబట్టింది. ఈపాట కోటికి పైగా వ్యూస్‌నుసొంతం చేసుకుంది. టాప్‌లోట్రెండ్ అవుతోంది.. థమన్ సంగీతం అందిస్తున్న ఈచిత్రంలో కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది. శ్రీలీల కీలకపాత్రలోకన్పించనుంది.. ఈచిత్రం కోసం ఫ్యాన్స్, ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే.

## 'సైమా' కోసం ఎదురుచూస్తున్నా: రానా

ప్రతిష్టాత్మక సైమా 2023 అవార్డుల వేడుక సెప్టెంబర్ 15,16 తేదీల్లో దుబాయ్‌లో అంగరంగ వైభవంగా జరగనుంది.. ఈవేడుకలకు సంబంధించిన ప్రెస్‌మీట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. హీరో రానా దగ్గుబాటి, హీరోయిన్లు నిధిఅగర్వాల్, మీనాక్షిచౌదరి, సైమా చైర్‌పర్సన్ బృందా ప్రసాద్, శశాంక్ శ్రీవాస్తవ్ పాల్గొన్నారు. రానా మాట్లాడుతూ, దక్షిణాది చిత్ర పరిశ్రమలన్నీ కలిసిఆనందంగా జరుపుకునే వేడుక సైమా అన్నారు. గత 11 ఏళ్లుగా ఈ వేడుకల్లో భాగమవుతున్నప్పటికీ ఇపుడు మొదలుపెట్టిన ఉత్సాహం ఆనందం ఉందన్నారు.. గ్లోబల్ ఫ్లాట్‌ఫామ్‌కి చేరుకోవటానికి సైమా గొప్ప వేదిక అన్నారు. ఈ వేడుకల్లో భాగం కావటం చాలా ఆనందంగా ఉందన్నారు.



అందరం దుబాయ్‌లో కలుద్దాం అన్నారు. నిధి అగర్వాల్ మాట్లాడుతూ, సౌత్‌లోపనిచేయటం మొదలుపెట్టినప్పటి నుంచి సైమాతో అసోసియేషన్ ఉందన్నారు. విష్ణు, బృందాగార్లకు థాంక్స్ అన్నారు. ఈ వేడుకల్లో లెజండరీ నటీనటులతో కలిసి వేదిక పంచుకోవటం గొప్ప ఆనందాన్ని ఇస్తుందన్నారు. సైమా చైర్‌పర్సన్ బృందా ప్రసాద్ మాట్లాడుతూ, సైమా వేడుక అన్ని చిత్ర పరిశ్రమలకు ఒక రీయూనియన్ అన్నారు. హోమ్ కమింగ్ లాంటిదన్నారు.. రానా గురించి మాటల్లో చెప్పలేమన్నారు. ఆయన లేకుండా సైమా వేడుక ఊహించలేమన్నారు.. నిధిఅగర్వాల్ ఇదివరకే వేడుకల్లో పాల్గొన్నారని తెలిపారు. మీనాక్షికి స్వాగతం అన్నారు. సైమా వేడుకలకు కౌంట్‌డౌన్ మొదలైందని, రాబోయే రెండు వారాలు ఎక్సయిటెడ్‌గా ఉంటుందన్నారు. సెప్టెంబర్ 15న దుబాయ్‌లో కలుద్దాం అని అన్నారు.

## యాదాద్రిని సందర్శించిన 'ఖుషి' టీం


టాలీవుడ్ రీసెంట్ సూపర్‌హిట్ ఖుషి మూవీ టీం యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామివారిని దర్శించుకుంది.. ఖుషి సినిమా ఘన విజయం సాధించిన నేపథ్యంలో స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. హీరోవిజయ్ దేవరకొండ, ఆయన పేరెంట్స్, తమ్ముడు ఆనంద్ దేవరకొండ, దర్శకుడు శివ నిర్వాణ, నిర్మాతలు నవీన్‌యెర్నేని, వై.రవిశంకర్‌తమ కుటుంబ సభ్యులతో కలిసి యాదాద్రి ఆలయాన్ని సందర్శించారు. హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, ఈ ఏడాది మాఫ్యామిలీకి చాలా కలిసొచ్చిందని, మా బ్రదర్ బేబీమూవీ, నేను నటించిన ఖుషి రెండు సినిమాలు సక్సెస్ అయ్యాయని అన్నారు. అందుకుదేవుడికి కృతజ్ఞతలు చెప్పటాఇనకి మా కుటుంబ సభ్యులతో కలిసి



ఆలయాన్ని సందర్శించటం జరిగిందన్నారు. కొన్నేళ్ల క్రితం నేను యాదాద్రికి వచ్చినపుడు గుడి ఇంత బాగా లేదని,పునర్నిర్మాణంలో యాదాద్రిని అద్భుత ఆలయంగా తీర్చిదిద్దారనిపేర్కొంటూ తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు అని అన్నారు. మైత్రీ సంస్థకు కూడ ఈ ఏడాది కలిసొచ్చిందనానరు. వాళ్ల రెండు సినిమాలకు నేషనల్ అవార్డులు వచ్చాయన్నారు. అలాగే ఇపుడు ఖుషి హిట్ అయ్యిందన్నారు. మాలాగే ప్రతిఒక్కరూ హ్యాపీగా ఉండాలని దేవుడిని కోరుకున్నా అని అన్నారు. చిత్ర దర్శకుడు,. నిర్మాతలు యాదాద్రి ఆలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు అని తెలిపారు.

## 'చంద్రముఖి-2' ట్రైలర్ రిలీజ్

రాజాధిరాజ , రాజ గంభీర, రాజ మార్తాండ, రాజ కులతిలక అంటూ వేట్టయ రాజా వేంచేయచున్నారు.. 17 సంవత్సరాల క్రితం చంద్రముఖి తన బందీగా ఉంటున్న తలుపులు తెరుచుకుని వేటట్టయ రాజాపై పగతీర్చుకోవటానికి ప్రయత్నించి విఫలమైంది.. ఇన్నేళ్ల తర్వాత మళ్లీఇపుడు తన పగ తీర్చుకోవటానికి వచ్చేస్తోంది అదెపుడు.ఎక్కడ.. ఎలా అనేది తెలుసుకోవాలంటే సెప్టెంబర్ 15 వరకు ఆగాల్సిందే అంటున్నారు మేకర్స్... రాఘవ లారెన్స్ హీరోగా బాలీవుడ్ స్టార్ హీరోయిన్





కంగనా రనౌత్ టైటిల్ పాత్రలో నటించిన భారీ బడ్జెట్ చిత్రం చంద్రముఖి2. అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించారు. ఈచిత్రాన్నిసీనియర్ డైరెక్టర్ పి.వాసు తెరకెక్కిస్తున్నారు. వినాయక చవితి సందర్భంగా తెలుగు, తమిళ భాషల్లో సెప్టెంబర్ 15న రిలీజ్ చేస్తున్నారు. ఆదివారం యూనిట్ ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేసింది.. ట్రైలర్‌లో రాఘవ లారెన్స్ రెండు షేడ్స్‌లో మెప్పిస్తున్నారు. ఒకటి స్టైలిష్ లుక్ కాగా, మరొకటి వేట్టయా రాజా లుక్.ఇక చంద్రముఖి పాత్రలోకంగనా రనౌత్ ఒదిగిపోయింది. ఇక బసవయ్య పాత్రలో స్టార్‌కమెడియన్ వడివేలు తనదైన శైలిలో కామెడీతో మెప్పించబోతున్నారు. ఆస్కార్ విన్నర్ ఎంఎం కీరవాణి అందిస్తున్నారు. ఈచిత్రం కోసం అందరూ ఆసక్తిగా ఎదురచూస్తున్నారు.



న్యూ ఫోటో షూట్
రాశీఖన్నా

## 'మిస్ శెట్టి-మిస్టర్ పోలిశెట్టి' యుఎస్ ప్రమోషనల్ టూర్




తన కొత్త సినిమా మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి కోసం అగ్రెసివ్ ప్రమోషన్స్ చేస్తున్నారు హీరో నవీన్ పోలిశెట్టి.. తెలుగు రాష్ట్రాల్లో మెయిన్ సిటీస్ అన్నింటికీ వెళ్లి ప్రమోషన్ టూర్ చేశారు. తిరుపతి, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, విజయవాడ, విశాఖ, కాకినాడ, రాజమండ్రి, కరీంనగర్, వరంగల్ వటి నగరాల్లో ప్రేక్షకుల దగ్గరకు వెళ్లి వాళ్లతో ఇంటరాక్ట్ అయ్యారు. మాటలు, పాటలతో, సినిమా విశేషాల తోఆడియెన్స్‌కు ఈచిత్రంపై ఇంట్రెస్ట్ క్రియేట్ చేశారు. ఇలాంటి ప్రమోషనల్ టూర్ కోసం ప్రస్తుతం అమెరికా వెళ్లేందుక నవీన్ పోలిశెట్టి సిద్ధమయ్యారు. అమెరికాలోని డల్లాస్‌లో ఈనెల 6న ఈచిత్రం ప్రీమియర్స్ జరగనున్నాయి. ఈసినిమా యుఎస్ బుకింగ్స్ ఇప్పటికే ఓపెన్ అయ్యాయి.. డల్లాస్‌లో ఈచిత్రం ప్రీమియర్‌కోసం ఆడియెన్స్‌తో కలిసి చూడబోతున్నారాయన.. ఆ తర్వాత చికాగో, వర్జీనియా, న్యూజెర్సీ, సియాటెల్, బే ఏరియా, అట్లాంట తదితర రాష్ట్రాల్లో నవీవ్ పర్యటిస్తారు. నవీన్ పోలి శెట్టి, అనుష్కశెట్టి జంటగా నటించిన ఈచిత్రాన్ని యూవీ క్రియేషన్స్ పతాకంపై దర్శకుడు పి.మహేష్ బాబు రూపొందించారు. ఈనెల 7న తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో ఈచిత్రం గ్రాండ్‌గా రిలీజ్‌కానుంది. ప్రత్యాంగిర సినిమాస్ యుఎస్‌లో ఈసినిమాను రిలీజ్ చేస్తోంది.

## సెవెన్ హిల్స్ నిర్మాణంలో నెక్స్ట్ మూవీ

గౌతమ్ కృష్ణ హీరోగా, శ్వేత అవాస్తి, రమ్య పసుపులేటి హీరోయిన్లుగా సెవెల్ హిల్స్ ప్రొడక్షన్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెంబ3గా ఓ చిత్రం రూపొందుతోంది.. పి.నవీన్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈచిత్రం ఇప్పటికే మూడు షెడ్యూ ల్స్‌ను పూర్తిచేసుకుంది.. సెవెల్ హిల్స్ సతీష్‌కుమార్ గతంలో బట్టల రామస్వామి బయోపిక్ చిత్రంతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తదుపరి ఆర్పీపట్నాయక్‌తో ఓ చిత్రం చేశారు. ప్రస్తుతం ఆయన నిర్మిస్తున్న మూడో చిత్ర మిది.. త్వరలో ఫస్ట్‌లుక్, టీజర్‌ను విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు. దర్శకుడు మాట్లాడుతూ ఒక స్టూడెంట్ నుంచి



కార్పొరేట్ స్థాయికి ఎదిగిన మధ్యతరగతి కుర్రాడి కథ అన్నారు. యూత్‌కు, ఫ్యామిలీ ఆడియెన్స్‌కు అన్ని వర్గాల ప్రేక్ష కులను ఈచిత్రం అలరిస్తుందన్నారు.. త్వరలో టైటిల్‌ను ప్రకటి స్తామని తెలిపారు. హీరో గౌతమ్ కృష్ణ ఆకాశ వీధుల్లో చిత్రంతో మంచి గుర్తింపు పొందారు. తదుపరి డిజిటల్ ఫ్లాట్‌ఫామ్‌లో కూడ ఆయనకు మంచిక్రేజ్ ఉంది. ఈచిత్రంలో స్టూడెంట్ పాత్రకు వంద శాతం న్యాయం చేశారని అన్నారు. నిర్మాత మాట్లాడుతూ, విజయవంతంగా మూడు షెడ్యూ ల్స్ పూర్తిచేశామని, త్వరలో టైటిల్, ఫస్ట్ లుక్‌ను విడుదల చేస్తామని అన్నారు. నిర్మాణానంతర కార్యక్రమాలు పూర్తిచేసి సినిమాను విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.

## అడ్వాన్స్ బుకింగ్స్‌లో రికార్డులు!

బాలీవుడ్ బాద్‌షా షారూఖ్‌ఖాన్ టైటిల్ పాత్రలో నటించిన చిత్రం జవాన్.. సెప్టెంబర్ 7న ప్రపంచ వ్యాప్తంగా హిందీ, తెలుగు, తమిళ భాషల్లో విడుదల కానుంది.. భారీ అంచనాలతో ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమైన ఈ మూవీ ట్రైలర్ రీసెంట్‌గా రిలీజైన సంగతి తెలిసిందే.. దీంతో సినిమాపై ఉన్న అంచనాలు ఆకాశాన్నంటాయి.. ఈ నేపథ్యంలో మేకర్స్ జవాన్ అడ్వాన్స్ బుకింగ్స్‌ను ఓపెన్ చేశారు. సినిమా కోసం ఎంత ఆతృతగా ఫ్యాన్స్ ,ఆడియెన్స్ ఎదురుచూస్తున్నారో అడ్వాన్స్ బుకింగ్స్‌కు వస్తున్న స్పందన చూస్తేనే తెలుస్తోంది.. అడ్వాన్స్ బుకింగ్స్ విషయంలో



జవాన్ సరికొత్త రికార్డులను క్రియేట్ చేస్తోంది.. ఓపెన్ చేసిన కొన్ని గంటల్లోనే టికెట్స్ హాట్ కేకుల్లా అమ్ముడుపోయాయి.. నేషనల్ వైడ్ ఉన్న ఎగ్జిబిటర్స్‌లో ఇదే హాట్ టాపిక్‌గా మారింది . పివిఆర్ పిక్చర్స్, సిఇఒ, చీఫ్ ప్లానంగ్, స్ట్రాటజీ ఆఫ్ పివిఆర్ లిమిటెడ్, ఎంఎఐ ప్రెసిడెంట్ గ్యాన్ చందాని మాట్లాడుతూ, జవాన్ సినిమాకు వస్తున్న స్పందన ఎంతో అద్భుతంగా ఉందన్నారు. షారూఖ్ గత చిత్రం పఠాన్ అడ్వాన్స్ బుకింగ్స్ కంటే జవాన్‌కు ఎక్కువ స్పందన వచ్చిందన్నారు. ఈసినిమాకు భారీ ఓపనింగ్స్ ఖాయమని తెలుస్తోందని తెలిపారు. కచ్చితంగా తొలిరోజు కలె క్షన్ పరంగా సినిమా హిస్టరీ క్రియేట్ చేయనుందని అన్నారు. కార్యక్రమంలో ఐనాక్స్ లీజర్ లిమిటెడ్, చీఫ్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్‌రాజేంద్ర సింగ్, డిలైట్ సినిమాస్ శశాంక్ రైజాదా, జైపూర్‌కు చెందిన ఐకానిక్ సింగల్ స్క్రీన్ థియేటర్ అధినేత కిశోర్ కాలా, దక్షిణాదికి చెందిన సీనియర్ మేనేజర్ ప్రసాద్ మాట్లాడారు. ఈచిత్రాన్ని రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అట్లీ దర్శకత్వంలో గౌరీఖాన్ నిర్మిస్తున్నారు.

## ఇంతకుమించిన అవార్డు ఏముంటుంది?



తమిళ యాక్షన్ హీరో విశాల్ అవార్డులపై తనకు ఎలాంటి నమ్మకం లేదని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆదిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో వఙవాల నటించిన కొత్తచిత్రం 'మార్క్ అంటోనీ' ఈనెల 15న రిలీజ్ కానుంది. ఈనేపథ్యంలో చెన్నైలోని ఓ కార్యక్ర మానికి హాజరైన విశాల్ జాతీయ అవార్డులపై ఒకింత ఆసక్తికర కామెంట్స్ చేశారు.. ఫలానాఅవార్డు నాకు రావాలని నేను ఎపుడూ కోరుకోనని, అసలు అవార్డు లపై నాకు మొదటి నుంచి నమ్మకం లేదనా న్నరు. అందుకే నేనుఎపుడూ నాకుఅవార్డు రావాలని అను కోనని అన్నారు. నా దృష్టిలో ప్రజలందరూ కలిసి ఇచ్చేదే నిజమైన అవార్డు అంటూ పేర్కొన్నారు. ప్రేక్షకుల ఆశీస్సులతో ఇన్నేళ్లపాటు పరిశ్రమలో నిలదొక్కుకునాననని, పలుచిత్రాల్లో నటిస్తున్నానని అన్నారు. ఇంతకుమించిన నిజమైన అవార్డు ఏముంటుందని అన్నారు. అందుకే నాకు పెద్ద అవార్డు ప్రేక్షకుల నంచే వస్తోంది అంటూ ఆయన కామెంట్స్ చేశారు. ఒకవేళ.. తన చిత్రాలకు అవార్డులు వచ్చినా, వాటినితాను చెత్తబుట్టలో పడేస్తానని అన్నారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.

## త్వరలో రాబోతున్న 'మా ఊరి సిన్మా'

శ్రీ మంజునాధ సినిమాస్ పతాకంపై పులివెందుల మహేష్, ప్రియపాల్ జంటగా శివరాం తేజ దర్శకత్వంలో జి.మంజునాథ్‌రెడ్డి నిర్మించిన యాక్షన్‌ఎంటర్‌టైనర్ 'మా ఊరి సిన్మా' . ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు పూర్తిచేసుకున్న ఈచిత్రం నవంబర్‌రెండో వారంలో ప్రేక్షకులముందుకు రానుంది.. ఈసందర్భంగా యూనిట్ ప్రసాద్ ల్యాబ్స్‌లో మీడియాతో మాట్లాడింది.. ముఖ్య అతిథులుగా పీపుల్ మీడియా ఎగ్జిక్యూటివ్‌ప్రొడ్యూసర్ కాసుల రామకృష్ణ (శ్రీధర్), ప్రముఖ నటుడు నాగమహేష్, బలగం సంజయ్ తదితరులు పాల్గొన్నారు.. చిత్ర నిర్మాత మంజునాధరెడ్డి మాట్లాడుతూ, మా ఊరి సినిమా బాగుందని, సినిమా చూసిన పెద్దలు అభినందిస్తూఉంటే ఆనందం గా ఉందన్నారు. మేం చేసిన ఈ ప్రయత్నం ప్రేక్షకులు కూడ మెచ్చుకుంటారని ఆశిస్తు న్నానని అన్నారు. ఇంత మంచి సినిమాను నిర్మించటానికి సహకరించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు అన్నారు. చిత్ర దర్శకుడు శివరామ్ తేజ మాట్లాడుతూ, మా సినిమా కోసం టీం చాలా కష్టపడిందన్నారు.



వాళ్ల పడ్డ కష్టం ఇవాళ స్క్రీన్‌పై కన్పిస్తుందన్నారు. నన్ను నమ్మి అవకాశం ఇచ్చిన మంజునాధరెడ్డిగారికి ప్రత్యేక కృతజ్ఞతలుఅని అన్నారు. కార్యక్రమంలో హీరో పులివెందుల మహేష్ మాట్లాడుతూ, ఈ సినిమాలో తండ్రీ కొడుకల మధ్య అనురాగం ఉంటుందన్నారు. బావ మరదళ్ల ఆప్యాయత ఉందన్నారు. అన్ని ఎమోషన్స్ మా చిత్రంలో ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుందని ఆశిస్తున్నామని అన్నారు.

## హీరో పరుచూరి సుదర్శన్ బర్త్‌డే గిఫ్ట్‌గా ఫస్ట్‌లుక్



పరుచూరి సుదర్శన్, శ్రీ హీరోహీరోయిన్లుగా ఆమని, రఘుబాబు, నాజర్, పృధ్వీరాజ్, సప్తగిరి కీలకపాత్రల్లో ఆర్‌పి సినిమాస్ బ్యారన్‌పై వై.రవికిశోర్‌బాబు చందిన దర్శకత్వంలో ఎన్.పాండు రంగారావు ,చిన్నరెడ్డయ్య కోయ నిర్మించిన ప్రొడక్షన్ నెం1 చిత్రం షూటింగ్ పూర్తిచేసుకుంది. రూమ ర్స్ డిస్ట్రాయ్ లైఫ్స్ అనే క్యాప్షన్‌తో టైటిల్ ఖరారు కాని ఈసినిమాకు సంబంధించిన అప్‌డేట్స్‌ను యూనిట్ తెలిపింది.. హీరో సుదర్శన్ పుట్టిన రోజు సందర్భంగా ఫస్ట్‌లుక్, బర్త్‌డే గ్లింప్స్‌ను విడుదల చేశారు. జైలు లోపలఫెరోషియస్ ఎక్స్‌ప్రెషన్స్‌తో ఉన్న హీరో సుదర్శన్ ఫస్ట్‌లుక్ ఆసక్తికరంగా ఉంది. కమెరా పట్టుకుని స్టైలిష్‌గా నడుస్తున్న హీరో సుదర్శన్ లుక్‌ను విడుదలచేశారు. డిఫరెంట్ లుక్స్‌తోఉన్న ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను పెంచేసిది. కామెడీథ్రిల్లర్ జానర్‌లోతెరకెక్కుతున్న ఈసినిమాకు పరుచూరి బ్రదర్స్ డైలాగులు అందించటం ప్లస్ పాయింట్‌గా పేర్కొంటున్నారు. యోగి,దొరబాబు, జబర్దస్త్ బాబి, సునీత మోహన్, రాజేశ్వరి నటిస్తున్నారు.

# జుట్టు పెరగడానికి మెలకువలు



**అందమంటే చర్మ సౌందర్యమే కాదు.. శిరోజాల సంరక్షణ కూడా. అయితే ఈ రోజుల్లో వాతావరణ కాలుష్యంతో పాటు మనం చేసే కొన్ని పొరపాట్లు జుట్టు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. ఫలితంగా కేశాలు ఎక్కువగా రాలిపోవడం, చిన్న వయసులోనే తెల్ల వెంట్రుకలు రావడం.. వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. అందుకే ఈ సమస్యలేవీ లేకుండా ఉండాలంటే జుట్టు ఆరోగ్యానికి ఈ చిట్కాలు పాటించడం మేలంటున్నారు నిపుణులు.**

- శరీరానికే కాదు. శిరోజాల సంరక్షణకు కూడా ఆరోగ్యకరమైన జీవనశైలి తప్పనిసరి ఇందులో భాగంగా మంచినీళ్ల ఎక్కువగా తీసుకోవాలి. దీనివల్ల ఆరీరంలో నీటి స్థాయులు పెరగడమే కాకుండా చర్మంలోని మలినాలు, వ్యర్థాలు బయటకు వెళ్లిపోతాయి. ఫలితంగా కుదుళ్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇది జుట్టు ఎదుగుదలకు, దృఢత్వానికి మేలు చేస్తుంది.
- విలమిన్ల లోపం కూడా జుట్టుపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అలా జరగకుండా ఉండాలంటే ప్రొటీన్లు, బయోటిన్.. వంటివి ఎక్కువగా లభించే గుడ్లు, ఆకుకూరలు, పెరుగు.. వంటివి ఆహారంలో చేర్చుకోవాలి. మరీ అత్యవసరమైతే.. నిపుణుల సలహా మేరకు ఆయా విటమిన్ సప్లిమెంట్స్, బయోటిన్, ఒమేగా-3 ఫిష్ ఆయిల్ ట్యాబ్లెట్స్ వాడాలి. ఇందులోని పోషకాలు జుట్టు ఆరోగ్యంగా ఎదిగేందుకు సహకరి స్తాయి. 3. జుట్టు ఆరోగ్యంగా పెరగాలంటే నిర్ణీత వ్యవధుల్లో చివర్లు కత్తిరించడం ముఖ్యం. 4. తల స్నానం చేసిన తర్వాత సాధ్యమైనంత వరకు జుట్టును సహజంగానే ఆర నివ్వాలి. అలా కాకుండా వేడి ఎక్కువగా ఉత్పత్తి చేసే హెయిర్ డ్రయర్స్ వాడితే కుదుళ్లలో దురద, అలర్జీలు, జుట్టు చివర్లు చిట్లడం.. వంటి సమస్యలు తలెత్తుతాయి. ఇవీ జుట్టు, కుదుళ్ల ఆరోగ్యానికి ప్రతిబంధకాలే!
- అలాగే తల స్నానం చేశాక జుట్టును తుడుచు కునేందుకు రెగ్యులర్ టవల్స్ బదులు మైక్రో ఫైబర్ ర్యాపర్స్‌ను వినియోగిస్తే మేలంటు న్నారు నిపుణులు.
- తలస్నానానికి బాగా వేడి ఉండే నీళ్ల ఉపయోగించడం వల్ల జుట్టు కుదుళ్లకు నష్టం కలుగుతుంది. కాబట్టి గోరువెచ్చని నీటినే తలస్నానానికి ఉపయోగించాలి. అలాగే గాఢత తక్కువగా ఉండే షాంపూలు మేలు చేస్తాయి. ఇక షాంపూ చేసుకున్నాక కండిషనర్‌ను రాసుకోవడం మర్చిపోవద్దు.
- తలస్నానం చేసిన వెంటనే జుట్టును దువ్వకూడదు. అలా చేస్తే వెంట్రుకలు తెగి పోవడం, ఎక్కువ జుట్టు రాలిపోవడం.. వంటి సమస్య లొస్తాయి. అలాగే జుట్టు దువ్వుకోవ డానికి కూడా మెత్తటి బ్రిజిల్స్ ఉండే చెక్క దువ్వెనను ఉప యోగించడం ఉత్తమం.
- చల్లటి ప్రదేశాలకు వెళ్లినప్పుడు ఉన్నితో తయారు చేసిన టోపీలతో జుట్టును కవర్ చేసుకోవాలి. లేకపోతే చల్ల గాలులు కురులకు నష్టం కలిగిస్తాయి.
- మసాజ్ కూడా కుదుళ్ల, జుట్టు ఆరోగ్యాన్ని పెంచుతుంది. కాబట్టి కనీసం వారానికోసారైన గోరువెచ్చటి నూనెతో మర్దన చేసుకోవడం/చేయించు కోవడం మంచిది. ❑

# నాణాల రూపశిల్పిగా వినూత్నమైన..

**చిన్నప్పుడు పలకపై వేసిన బొమ్మలే.. ఆమెని నాణాల రూపశిల్పిగా వినూత్నమైన కెరియర్‌వైపు అడుగులు వేయించాయి. ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా కేంద్ర ఆర్థికశాఖ రూపొందించిన వంద రూపాయల స్మారక నాణాన్ని చూసే ఉంటారు కదా! ఈ ప్రాజెక్టులో కీలకపాత్ర పోషించి తెలుగువారి మనసు దోచుకున్న ఆ అమ్మాయి మరెవరో కాదు పడాల నాగశైలరెడ్డి గూర్చి తెలుసుకుందాం.**



మా తాతమ్మ సావిత్రమ్మ సరదాగా వేసిన బొమ్మలే నాకు చిత్రకళలో ఓనమాలు నేర్పాయి. మాది తూర్పు గోదావరి జిల్లాలోని కొమరిపాలెం. నాన్న సతీష్‌రెడ్డి దేవాలయాలకు రంగులు వేసేవారు. అమ్మ శ్రీదేవి. చిన్నప్పుడు పలక, కాగితం ఏది దొరికినా బొమ్మలు గీయాల్సిందే. కాస్త పెద్దయ్యాక పేపర్‌లో వచ్చే 'చుక్కలు కలపండి. రంగులు వేయండి. వంటివి కనిపిస్తే వదిలేదాన్ని కాదు. ఏ రంగు వేస్తే బావుంటుందో ఆలోచించేదాన్ని. ఆ సమయంలోనే మా తాతమ్మ గీసిన బొమ్మలు చిరిగిపోయి కనిపించాయి. వాటిని తిరిగి మంచి కాగితాలపై వేయడం మొదలుపెట్టా. ఆ క్రమంలో తాతమ్మ కొన్ని మెలకువలు చెప్పి, ప్రోత్సహించింది. పదో తరగతి వరకూ రాయవరంలోని సాయితేజా విద్యానికేతన్‌లో చదివా. అక్కడ స్కూల్‌డేకి ఏటా ఎవరో ఒక అతిథిని ఆహ్వానించేవారు. అలా వచ్చిన ప్రముఖులకు నాతో బొమ్మలు వేయించి బహుమతులుగా అందించేవారు. సంగీత దర్శకుడు కోటి, కోట శ్రీనివాసరావు వంటివారికి బొమ్మలు వేసి ఇస్తే మెచ్చుకున్నారు. పదో తరగతి తర్వాత వేసవి సెలవుల్లో సత్యానందం మాస్టారు నెల రోజులు కోర్సు పెడితే అందులో చేరా. ఆంధ్రా యూనివర్సిటీలో ఫైన్ ఆర్ట్స్‌లో పిజి చేశా. నిజానికి ముంబయిలోని జెజె స్కూల్ ఆఫ్ ఆర్ట్స్‌లో పిజి చేయాలన్నది నా కల. కొవిడ్ కారణంగా అంతదూరం వెళ్లే అవకాశం రాలేదు.

**ఏంటీ పిచ్చి గీతలన్నారు.....** ఇంట్లో అమ్మానాన్న ప్రోత్సహించినా బయటి వాళ్లు మాత్రం ఏమిటీ పిచ్చిగీతలు అనే వారు. అవేమీ పట్టించుకోలేదు. ఫైన్ ఆర్ట్స్‌లో బొమ్మలు తయారు చేసే కోర్సును ఎంపిక చేసుకున్నా. మట్టి, పిఒపి, ఫైబర్, టెర్రాకోట వంటివాటితో బొమ్మలు తయారు చేస్తా. ఇత్తడి బొమ్మలు పోత పోయటం, వాటితో కళాఖండాలు చేయడం నా ప్రత్యేకత. యూనివర్సిటీలో చదివేటప్పుడే ఆర్‌కె బీచ్‌లో, హవామహల్‌లో ఎగ్జిబిషన్లు నిర్వహించా. ఆస్ట్రేలియా, సింగ్‌పూర్, కొలంబియా, పంజాబ్‌ల నుంచి వచ్చి నా చిత్రాలను కొనుగోలు చేసి తీసుకెళ్లేవారు. బియ్యం గింజల మీద పేర్లు, రెండు చేతులతోనూ రాయటం, మెహెందీ పెట్టడం వంటివీ సాధన చేశాను. పిజి చదువుతున్నప్పుడే నాణాల తయారీ సంస్థలో రూపశిల్పి (ఎంగ్రేవర్) పోస్టులు పడ్డాయి. కేవలం మూడు పోస్టులే. దరఖాస్తు చేస్తే చాలా వడపోతల తర్వాత ఉద్యోగం వచ్చింది. జాబ్‌లో చేరాక అధికారుల అనుమతి తీసుకుని పిజి పూర్తి చేశా. ఉద్యోగంలో చేరి 16 నెలలే అయ్యింది. ఈ కొద్దికాలంలోనే ప్రధాని ప్రారంభించిన టైగర్ ప్రాజెక్టు వంటి వాటిల్లో పాల్గొని బృందంతో కలిసి నాణాన్ని తయారుచేసే అవకాశం వచ్చింది. మరో అద్భుతమైన అవకాశం ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా రూపొందించిన స్మారక నాణెం.




**సమష్టి కృషితో...** ఈ నాణానికి మార్కెట్లో ఎంతో ఆదరణ వచ్చింది. ఇదంతా మా బృందం సమష్టి కృషితోనే సాధ్యమైంది. ఈ నాణెం తయారీకి సుమారుగా 30 నుంచి 40 రోజులు పట్టింది. తెలుగువారికి అత్యంత ఇష్టమైన వ్యక్తికి సంబంధించిన కాయిన్ తయారీ అంటే మామూలు బాధ్యత కాదు కదా! సవాల్‌తో కూడిన పని. ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాం. ఎక్కడా రాజీ పడకుండా చేశాం. అనుకున్నట్టుగానే నాణానికి మంచి ఆదరణ రావడంతో.. అందరి నుంచీ అభినందనలు అందుతుంటే పడ్డ శ్రమ అంతా మర్చిపోయా, చాలా సంతోషం అనిపించింది. ❑

**చెలి చిట్కా**

ఉడికించిన బంగాళదుంప పొట్టుతో అద్దాలను రుద్దితే వాటిపై మరకలు తొలగి స్పష్టంగా కనిపిస్తాయి. ❑

# మొక్క జొన్న పీచుతో టీ



**మొక్కజొన్న అంటే అందరికీ ఇష్టమే. ఈ కాలంలో విరివిగా దొరకే ఇవి రుచితోనే కాదు ఆరోగ్యంలోనూ ఎంతో ఉపయోగపడతాయి. మనకు తెలియని విషయం వాటిని ఒలిచిన తర్వాత వచ్చే పీచులో కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయట. మొక్కజొన్న పీచులో క్యాల్షియం, విటమిన్ బి2, సి, కేలు అధికంగా ఉంటాయి. ఈ పీచుతో టీ కాచుకుని కూడా తాగొచ్చు.**


- **కిడ్నీలను డిలాక్స్** చేస్తుంది. మొక్కజొన్న పీచు మూత్రపిండాలకు దివ్యౌషధంలా పని కేస్తుంది. ఇది కిడ్నీలో ఉండే ప్రమాదకరమైన టాక్సిన్లు తొలగించి, రాళ్ల తొలగించడానికి ఉపయోగపడతాయి. మొక్కజొన్న పీచుతో తయారు చేసిన టీ తాగితే మూత్రపిండాల్లో రాళ్ల ఏర్పడకుండా నియంత్రించవచ్చు.
- **యూరిన్ ఇన్‌ఫెక్షన్..** దీనిలో యాంటీఇన్‌ప్లెమేటరీ గుణాలు మెండుగా ఉంటాయి. ఇది మూత్రనాళంలో మంటను తగ్గిస్తుంది. అలాగే మూత్రంలో బ్యాక్టీరియాను నాశనం చేస్తుంది. శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపి ప్రోస్టేట్ గ్రంధిని ఆరోగ్యంగా ఉంచుతుంది.
- **ఘగర్..** మొక్కజొన్న పీచులో ఫైబర్, విటమిన్లు, మినరల్సు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల రక్తంలోని చక్కెర స్థాయిని పెరగనివ్వవు. అంతే కాదు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రణలో ఉంచే ఇన్సులిన్ హార్మోన్‌ను నియంత్రించే గుణాలు దీనిలో మెండుగా ఉన్నాయి. మధుమేహం ఉన్నవారు రోజూ ఈ పీచుతో టీ కాచుకుని తాగితే చెక్కర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి.
- బరువుకు.. దీనిలో ఉండే పీచు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. జీవక్రియను పెంచుతుంది. శరీరంలో ఉండే చెడుకొవ్వులను బయటకు పంపించి బరువు తగ్గడానికి సహాయ పడుతుంది. అదనపు కొవ్వును కరిగిస్తుంది కూడా. ❑








# కలువ అందాల బ్యాగులు



శ్రావణ మాసం.. అమ్మాయిలంతా పట్టుచీరలు, పరికిణిల్లో లక్ష్మీదేవిలా మెరిసిపోతుంటారు. ఆ వస్త్రధారణకు తగ్గట్టు బ్యాగులూ సంప్రదాయంగా ఉండాలిగా మరి? ఈ లోటస్ పోట్లీలు తెచ్చేసుకోండి. కమలాన్ని చేత ధరించిన అమ్మవారిలా మెరిసిపోవచ్చు. భిన్న రంగుల్లో, పసూసలతో ఎంత ముచ్చటగా ఉన్నాయో కదూ !













# తేన్పుల సమస్య తగ్గాలంటే..




చూడ్డానికి చిన్నది లానే ఉంటుంది కానీ.. ఒక్కోసారి ఏ పనీ చేయనీయకుండా, నలుగురిలో ఇబ్బంది పెడుతుంది తేన్పుల సమస్య. మరి దీనికి చెక్ పెట్టాలంటే ఎలాంటి చిట్కాలు పాటించాలో ఓసారి చూద్దామా..

**అల్లం..** జీర్ణ సంబంధింత సమస్యలను తగ్గించడంలో అల్లం ప్రముఖ పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా కడుపుబ్బరం, తేన్పులను ఇది తక్షణమే నివారిస్తుంది. ఇందులో శరీరంలోని విషయవాయువులను పోగొట్టే ఔషధ గుణాలు ఉండడమే దీనికి కారణం. రోజుకు రెండు లేదా మూడు సార్లు చిన్న అల్లం ముక్కను తీసుకోవడం వల్ల తేన్పుల సమస్య నుంచి ఉపశమనం పొందచ్చు. అల్లాన్ని ఇలా నేరుగా తీసుకునేందుకు ఇబ్బంది పడేవారు తేనె లేదా పంచదారతో కలిపి తీసుకోవచ్చు. మరో ప్రత్యామ్నాయ పద్ధతేంటంటే. ఒక టేబుల్ స్పూన్ అల్లం ముక్కలను తీసుకొని నీటిలో వేసి ఓ పదినిమిషాలు మరిగించాలి. ఈ మిశ్రమం గోరువెచ్చగా అయ్యేంతవరకు ఆగి, అందులో కొంచెం నిమ్మరసం లేదా తేనెను కలుపుకొని తీసుకోవాలి. ఇలా రోజుకు రెండు లేదా మూడు సార్లు చేస్తే తేన్పుల నుంచి త్వరగా ఉపశమనం పొందచ్చు.



**బొప్పాయి....** చర్మ ఆరోగ్యానికి, అందానికి చక్కటి ఔషధంలా పని చేయడమే కాకుండా తేన్పుల సమస్య నుంచి బయటపడేయడం లోనూ బొప్పాయి కీలకపాత్ర పోషిస్తుంది. ఇందులో ఉండే 'పపైన్' అనే ఎంజైమ్ జీర్ణవ్యవస్థ, గ్యాస్ సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది.




**పెరుగు...** పాలల్లో కంటే పెరుగులో ఔషధ గుణాలు ఎక్కువని ఇప్పటికే చాలా పరిశోధనల్లో రుజువైంది. ముఖ్యంగా మనం తీసుకున్న ఆహారం సులభంగా జీర్ణమై, కడుపుబ్బరం వంటి సమస్యలను దూరం చేసే బ్యాక్టీరియాను ఉత్పత్తి చేయడంలో పెరుగు సమర్థంగా పనిచేస్తుంది. నిత్యం మనకు అందుబాటులో ఉండే పెరుగుతో తేన్పుల సమస్యను కూడా ఇట్టే తగ్గించుకోవచ్చు. దీన్ని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల జీర్ణక్రియ సాఫీగా జరిగి, తేన్పులతో పాటు ఇతర ఉదర సంబంధిత సమస్యలను కూడా నయం చేసుకోవచ్చు. అదే విధంగా పాలు, పాల ఉత్పత్తులు పడనివారు పెరుగును తీసుకోవడం వల్ల పాల నుంచి అందాల్సిన పోషకాలు అందుతాయి.





**సోంపు గింజలు..** భోజనం తర్వాత సోంపు గింజలను తీసుకోవడం చాలా మందికి అలవాటే. దీనివల్ల తీసుకున్న ఆహారం త్వరగా, సులభంగా జీర్ణమవుతుందనే విషయం చాలామందికి తెలిసిందే. అయితే తేన్పుల సమస్యను తగ్గించడంలోనూ సోంపు గింజలు ప్రభావవంతంగా పనిచేస్తాయని చెబుతున్నారు నిపుణులు. ఈ గింజల్లో శరీరం నుంచి విషవాయువులను పోగొట్టే లోణాలు అధికంగా ఉంటాయి. దీనివల్ల జీర్ణక్రియ సాఫీగా జరిగి, కడుపుబ్బరం, తేన్పులు వంటి సమస్యలను నుంచి ఉపశమనం కలుగుతుంది. సోంపు గింజలను నేరుగా తీసుకోవడం మంచి పద్ధతి. ఇలా వీలుకాని వారు ఒక కప్పు నీళ్లలో బరకగా దంచుకున్న సోంపు గింజలను వేసి కాసేపు మరగనివ్వాలి. ఈ మిశ్రమం చల్లారిన తర్వాత తీసుకుంటే తేన్పుల సమస్య నుంచి విముక్తి పొందవచ్చు. ఇలా రోజూ రెండు సార్లు తీసు కోవచ్చు. ❑

# శివనామం పరమపద సోపానం !



శివమయం శివనామస్మరణతో ప్రతి నిత్యం ఓమ్ నమః శివాయ అంటూ సాగిపోయే శివ స్వరూపం పరమ శివుని అనుగ్రహం. ఈశ్వరతత్త్వం అనేది ఒక ఆధ్యాత్మిక చింతన, శివ స్వరూపం, శివలింగం అభిషేకం పరమశివునికి ప్రీతికరం. బిల్వ పత్రం మారేడుదళంతో ఆరాధించడం మోక్ష ప్రదం శివ నామస్మరణ అపురూపం. శివ తత్త్వం ముక్కంటే భోళాశంకరుడు, కో అని పిలిస్తే ఆ అని పలికే దైవం త్రినేత్రుడు కాల జ్ఞాని శివపంచాక్షరీ మంత్రంలో పరమ రహస్యం దాగి వుంది. భక్తి శ్రద్ధలతో కొలిచిన బాలుడు అయిన మార్కండేయుడిని ఈశ్వరుడు యమగండం నుండి కాపాడగలిగాడు. ముక్తి ప్రదాత పరమశివుడు, కాశీ విశ్వేశ్వరుడు, శ్రీకాళహస్తి పుణ్య క్షేత్రం, శ్రీశైలం, మహానంది ఇలా ఎన్నో పుణ్య క్షేత్రాలు మన ఆంధ్రావనిలో వున్నాయి. పరమ పద సోపానం శివ మార్గంగా భావిస్తారు. కైలాస గిరి వాసుడు పరమ శివుడు అందరికీ పరమాత్ముడు అయ్యాడు. దేవతలలో త్రిమూర్తులులో బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుడు ముగ్గురూ ప్రధాన దైవములు అందుకే ఈ ముగ్గురు నీ ప్రసన్నం చేసుకోవడానికి త్రినాధ స్వామి వ్రతం చేస్తారు. ఈ వ్రతం త్రిమూర్తులకు ఎంతో ఇష్టం. ఈ వ్రతం మహిమ కలదని, శివ పురాణంలో వుంది. ఈశ్వరుడికి ఎన్నో నామ ధేయాలు వున్నాయి. పార్వతి వల్లభ, నిశాచరుడు జటా జుటదారి, కైలాస నివాస, గౌరీ ప్రియుడు, గరళ కంటుడు, మల్లికార్జునుడు, ముక్తేశ్వరుడు, త్రియంబకేశ్వరుడు, ఇలా ఎన్నో నామములు పరమ శివునికి వున్నాయి. కోటి లింగాల దర్శనం పుణ్యం మనకు శివ లింగార్చానతో లభిస్తుంది అంటారు. శివతత్వంతో కూడిన పంచాంక్షరీ పఠనం ఇహ లోక మార్గం అనుసరనీయం. శివతతత్వం, శివనామం పరమపదసోపానంనకు మార్గ దర్శకాలు కాగలవు. ఓమ్ నమః శివాయ అన్న నామస్మరణ మానవుడికి ముక్తి ప్రదం కాగలదు.

- ఎల్.ప్రఫుల్ల చంద్ర.

ఆధ్యాత్మికం

# మరకలు పోగొట్టే గ్లిజరిన్ !



గ్లిజరిన్‌ని సౌందర్య ఉత్పత్తుల్లోనే వాడతారని తెలుసు? కానీ, దీంతో మరెన్నో ఇతర ప్రయోజనాలూ ఉన్నాయి.

- ఈ కాలంలో తాళాలు సరిగా పడవు. ఇలాంటప్పుడు తాళం చెవి రంధ్రంలో రెండు చుక్కల గ్లిజరిన్ వేస్తే సరి.
- వాజులోని పూలు ఎక్కువ కాలం తాజాగా, సువాసనతో ఉండాలంటే ఆ నీటిలో రెండు చుక్కల గ్లిజరిన్ కలిపి చూడండి.
- చెక్క కిటికీలపై దుమ్ము వల్ల మరకలు ఏర్పడతాయి. ఇలాంటప్పుడు పొడివస్త్రంపై కాస్త గ్లిజరిన్ వేసి తుడిస్తే త్వరగాపోతాయి.
- టైల్స్ మురికిగా, కళ తప్పినట్లు కనిపిస్తుంటే బకెట్ నీళ్లల్లో రెండు కప్పుల గ్లిజరిన్ వేసి తుడవాలి.
- లేదర్ వస్తువులు, బ్యాగులను దీంతో తుడిస్తే తేమను చేరనివ్వదు. పాడవకుండా కాపాడుతుంది. మరకలు పడితే గ్లిజరిన్‌తో రెండు మూడు సార్లు రుద్దితే త్వరగా పోతాయి.
- రిఫ్రిజిరేటర్‌లో తలుపు చుట్టూ ఉండే రబ్బరును గ్లిజరిన్ తుడవడం వల్ల సాగే గుణాన్ని కోల్పోకుండా ఉంటుంది.
- మిగిలిపోయిన సబ్బు ముక్కలన్నింటినీ ఓ సీసాలో వేయండి. దానిలో కాస్త నీళ్లు, కొద్దిగా గ్లిజరిన్ వేస్తే హ్యాండ్ వాష్‌లా కూడా వాడుకోవచ్చు. ఈ మిశ్రమాన్ని బాటిల్‌లో వేసి పిల్లలకు ఇస్తే చక్కగా గాలి బుడగలు ఊదుకుంటారు.
- దుస్తులపై మరకలను పోగొట్టడంలోనూ గ్లిజరిన్ సాధారణ డిటర్జెంట్లు కంటే ప్రభావవంతంగా పనిచేస్తుంది. ❑



# షాహిన్ బౌలింగ్ అంటే రోహిత్‌కు వణుకే!

## పాక్ దిగ్గజ మాజీ పేసర్ షోయబ్ అఖ్తర్

**కరాచి:** పాకిస్థాన్ స్టార్‌పేసర్ షాహిన్‌అఫ్రిది బౌలింగ్‌కు టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ భయపడిపోతున్నాడని దిగ్గజ పేసర్ షోయబ్ అక్తర్ అన్నాడు. రోహిత్ గొప్ప బ్యాటర్ అనిమెరుగ్గా బ్యాటింగ్‌చేయాల్సిందని అన్నాడు. ఆసియాకప్ 2023లో భాగంగా పాకిస్థాన్‌తోజరిగిన మ్యాచ్‌లో రోహిత్‌శర్మ 11 పరుగులకే ఔట్ అయ్యాడు. అఫ్రిది బౌలింగ్‌లోనే హిట్‌మ్యాన్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఆతని బౌలింగ్ ఆడేందుకు తీవ్రంగా ఇబ్బందిపడిన రోహిత్ చివరకు వికెట్ ఇచ్చుకుని నిరాశగా పెవిలియన్‌చేరాడు. వరుసగా రెండు బంతులను ఔట్‌సైడ్ ఆఫ్ స్టంప్‌దిశగా వేసిన షాహిన్‌మూడో బంతిని ఇన్‌స్వింగర్‌గా వేసి రోహిత్‌ను బోల్తా కొట్టించాడు. కాగా అఫ్రిది బౌలింగ్‌పై షోయబ్ అక్తర్‌ప్రశంసలు కురిపించాడు. ఆతని బౌలింగ్‌కు రోహిత్ చాలా ఇబ్బంది ఫీలయ్యాడన్నాడు. ఈమ్యాచ్‌లోరోహిత్‌ఔట్‌అయిన విధానం ఏమాత్రం బాగాలేదని, ఆతడు చాలా మెరుగైన ఆటగాడని, ఇలా ఔట్ కావాల్సింది కాదని, ఇంకాస్త మెరుగ్గా బ్యాటింగ్‌చేయాల్సి ఉందన్నారు. అఫ్రిది బౌలింగ్‌లో రోహిత్ అనవసర ఆందోళనకు గురవుతున్నాడని అక్తర్ తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా చెప్పాడు.

# ప్రీక్వార్టర్‌ఫైనల్స్‌కు టెన్నిస్‌స్టార్లు!



**న్యూయార్క్:** గ్రాండ్‌స్లామ్ టైటిల్‌లక్ష్యంగా యుఎస్ ఓపెన్ బరిలోకి దిగిన సెర్బియా టెన్నిస్ దిగ్గజం నొవాక్ జొకోవిచ్ ఆదిశగా మరో అడుగువేసాడు. తొలిరెండు రౌండ్లలో సులువుగా నెగ్గిన జొకోవిచ్ మూడో రౌండ్‌లో తనదేశానికే చెందిన లాస్లోజేరేనుంచి ప్రతిఘటన ఎదుర్కొన్నాడు. అయినా పట్టుదలతో పోరాడి తేరుకున్నాడు. వరుసగా మూడు సెట్లను సొంతంచేసకుని ఈ టోర్నీలో 16వ సారి ప్రీక్వార్టర్‌ఫైనల్‌లోకి దూసుకువెళ్లాడు. 3 గంటల 45 నిమిషాలుజరిగిన పురుషుల సింగిల్స్ మూడో రౌండ్‌లో రెండోసీడ్ జొకోవిచ్ 4-6, 4-6, 6-1, 6-3తోప్రపంచ 38వ ర్యాంకర్ లాస్లో జేరేపై గెలిచాడు. ఈపోరులో 12 ఏస్‌లు సంధించిన జొకోవిచ్ ప్రత్యర్థి సర్వీస్‌ను ఏడుసార్లు బ్రేక్‌చేసాడు. నెట్‌వద్దకు 32 సార్లు దూసుకొచ్చి 21సార్లు పాయింట్లు ఎగలిచాడు. 34 విన్నర్స్ కొట్టిన ఆతడు 36 తప్పిదాలుకూడాచేసాడు. మరోవైపు తొమ్మిదో సీడ్ అమెరికాటేలర్‌ఫ్రిట్జ్ పదోసీడ్ అమెరికా టియాఫో కూడా ప్రీక్వార్టర్‌ఫైనల్స్‌లోకి వచ్చారు. ఇక మహిళల సింగిల్స్‌లో కూడా సంచలనం నమోదయింది. వింబుల్డన్ ఛాంపియన్, ఆసీస్ ఓపెన్ రన్నరప్ కజకిస్థాన్ స్టార్ రిబాకినా మూడో రౌండ్‌లోనే వెనుదిరిగింది. 30వ సీడ్ రొమేనియా స్టార్ సొరానా క్రిస్టియా 2.48 నిమిషాల్లోప్రపంచ నాలుగో ర్యాంకర్ రిబాకినాను బోల్తాకొట్టించి 15వ ప్రయత్నంలో యుఎస్‌ఓపెన్‌లో తొలిసారి ప్రీక్వార్టర్‌ఫైనల్‌కు అర్హత సాధించింది. వైల్డ్‌కార్డ్‌తో బరిలోకి దిగిన ప్రపంచ మాజీ నంబర్‌వన్ డెన్మార్క్ స్టార్ వొజ్నియాకి కూడా తన జోరు కొనసాగిస్తోంది. మూడో రౌండ్‌లో వొజ్నియాకి అమెరికా టెన్నిస్‌స ట్టార్ జెన్నిఫర్ బ్రేడీని ఓడించింది. అమెరికా టీనేజ్‌స్టార్ ఆరోసీడ్ కోకోగాఫ్ రెండోసారి ఈ టోర్నీలో ప్రీక్వార్టర్‌ఫైనల్‌కు వచ్చింది. మూడోరౌండ్‌లో కోకోగాఫ్ బెల్జియం స్టార్ సీడ్ ఎలీజ్ మెర్‌టెన్స్‌పై గెలిచింది. కాగా గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్ మ్యాచ్‌ల్లో రెండు సెట్లు కోల్పోయాక వరుసగామూడుసెట్‌లు దక్కించుకుని విజయం అందుకోవడం జొకోవిచ్‌కు ఎనిమిదోసారి.



# 10న మరోసారి భారత్-పాక్ మ్యాచ్!

**న్యూఢిల్లీ :** ఆసియాకప్ 2023లో భాగంగా భారత్, పాకిస్థాన్‌లమధ్య జరిగిన గ్రూప్‌స్టేజిమ్యాచ్ వర్షం కారణంగా రద్దయిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో భారత్ ఇన్నింగ్స్ అనంతరం వర్షం ఎడతెరిపిలేకుండా కురిసింది. దీనితో మ్యాచ్‌ను రద్దుచేస్తున్నట్లు అంపైర్లుప్రకటించారు. చాలాకాలంగామ్యాచ్‌కోసం ఆతృతగా ఎదురుచూసిన ఫ్యాన్స్‌కు తీవ్ర నిరాశను మిగిల్చారు. ఇదే టోర్నీలో భారత్ పాక్‌లు మరోసారి తలపడే అవకాశం ఉంది. నాల్గవ తేదీ నేపాల్‌తోజరిగే మ్యాచ్‌లోభారత్ గెలిస్తే సూపర్‌ఫోర్‌కు చేరి సెప్టెంబరు పదిన పాక్‌తో మరోసారి తలపడుతుంది. రేపటిమ్యాచ్ వర్షంతో రద్దయినా భారత్‌పాక్‌లమ్యాచ్ జరుగుతుంది. ఏదైనా అద్భుతం జరిగి నేపాల్ గెలిస్తే తప్పఆసియాకప్‌లో మరోసారి భారత్‌పాక్ మ్యాచ్‌ను ఎవ్వరూ ఆపలేరు. మ్యాచ్ రద్దుకావడంతో రెండుజట్ల ఖాతాల్లోను ఒక్కోపాయింట్‌చేరింది. రేపటి మ్యాచ్‌రద్దయినా మరోపాయింట్ జతచేసుకుని రెండు పాయింట్లతో భారత్ సూపర్‌ఫోర్‌కు చేరుతుంది. ఒకవేళ నేపాల్ గెలిస్తే ఆజట్టు రెండుపాయింట్లతోపాక్‌తోపాటు సూపర్‌ఫోర్ దశలో ఉంటుంది. గ్రూప్‌ఏనుంచి ఇప్పటికే పాక్‌జట్టు సూపర్‌ఫోర్‌కు అర్హత సాధించింది. తొలిమ్యాచ్‌లోనేపాల్‌పై నెగ్గిన ఆ జట్టు నిన్నటి మ్యాచ్ రద్దుకావడంతో మొత్తంగా మూడు పాయింట్గ్లు ఖాతాలోవేసుకుని తదుపరి రౌండ్‌కు అర్హతసాధించింది. తొలిమ్యాచ్‌లో పాక్‌చేతిలో ఓడిన నేపాల్ పాయింట్లపరంగా భారత్ తర్వాత నిలిచింది. సూపర్‌ఫోర్ అర్హత సాధించే జట్లు తమ గ్రూప్‌లోని జట్టుతో మరోగ్రూప్‌లోని రెండుజట్లతో చెరొకమ్యాచ్ ఆడతాయి.గ్రూప్‌బిలో శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ జట్లు తొలిరెండుస్థానాలకోసం పోటీపడుతున్నాయి. తొలిమ్యాచ్‌లో బంగ్లాపై నెగ్గిన శ్రీలంక గ్రూప్‌బినుంచి సూపర్‌ఫోర్ బెర్త్ దాదాపుగా ఖరారుచేసుకుంది.

# బాహుబలి క్రికెటర్ భారీ సిక్స్!



**బ్రిడ్జిటౌన్:** సిపిఎల్ 2023 సీజన్‌లో సెయింట్ లూసియా కింగ్స్‌తో ఆదివారంజరిగినమ్యాచ్‌లో వెస్టిండీస్ బాహుబలి భారీ సిక్సర్ బాదాడు. బంతిని కొడితే స్టేడియం పైకప్పును తాకింది. వెస్టిండీస్ ఆల్‌రౌండర్ రకీం కార్న్‌వాల్ భారీకాయుడని అందరికి తెలిసిందే. క్రికెట్‌మిత్రులందరూ ఆతడిని బాహుబలి అని పిలుస్తారు. సీజన్‌ప్రారంభంలో పరుగులు తీయలేక రనౌట్ అయి నవ్వులపాలయ్యాడు. కానీ ఈసారి భారీ సిక్సర్ 101 మీటర్ల దూరం బాది అందరినీ ఆశ్చర్యపరిచాడు. మాథ్యూఫోర్ట్‌వేసిన ఇన్నింగ్స్ మూడో ఓవర్‌లో రెండో బంతి, ఐదో బంతిని కార్న్‌వాల్ సిక్స్‌గామార్చాడు. ఈరెండుకూడా భారీ సిక్సర్లే. బ్యాక్‌వర్డ్ స్క్వేర్‌దిశగా కొట్టిన ఐదో బంతి ప్రేక్షకుల గ్యాలరీ పైకప్పును తాకింది. ఈమ్యాచ్‌లో రకీమ్ టీమ్ బార్బడోస్ రాయల్స్ 90పరుగుల భారీ తేడాతో ఓటమి పాలయింది. కానీ భారీ సిక్సర్లతో అలరించిన రకీమ్ కార్న్‌వాల్18ని అల్జారీ జోసెఫ్ క్యాచౌట్‌గా పెవిలియన్‌కు పంపించాడు. ముందు బ్యాటింగ్‌చేసిన సెయింట్ లూసియా కింగ్స్ 20 ఓవర్లలో ఆరు వికెట్లకు 195 పరుగులుచేసింది. ఈటీమ్‌లో అల్జారీ జోసెఫ్ ఏడుపరుగులిచ్చి మూడు వికెట్లు తీసిబార్బడోస్‌జట్టు పతనం శాసించాడు.

# ఎలాంటి మార్పులు లేకుండానే బరిలోకి

## నేడు నేపాల్ వర్సెస్ భారత్ మ్యాచ్



**పల్లెకేలే:** వర్షంతో భారత్ పాకిస్థాన్ మ్యాచ్ రద్దయిన తర్వాత రెండో మ్యాచ్‌కు భారత్ సిద్ధం అవుతోంది. పసికూన నేపాల్‌పై పల్లెకేలె మైదానంలోనే పోటీపడుతుంది. పసికూన సంచలనవిజయం సాధిస్తే భారత్ ఇంటిదారి పట్టకతప్పదు. ఈమ్యాచ్‌కు టీమిండియా ఎలాంటి మార్పులు లేకుండానే వస్తోంది. మార్పులు చేయాలనుకుంటే లెఫ్టాండర్ అయిన తిలక్‌వర్మను తుదిజట్టులోకి తీసుకోవచ్చు. శార్దూల్‌ఠాకూర్‌కు బదులు మహ్మద్‌షమీని ఆడించవచ్చు.సూర్యకుమార్‌ను కూడా లోయరార్డర్‌లో పంపించవచ్చు. మార్పులకు ద్రవిడ్ ఆసక్తిచూపిస్తే రోహిత్‌శర్మ మార్పులులేకుండా బరిలోకి దిగేందుకు మొగ్గుచూపిస్తాడు. పసికూనగా నేపాల్‌ను భావిస్తేనే ప్రయోగాలకు ఒకే చెపుతాడు. పాకిస్థాన్‌తో క్లిష్టపరిస్థితుల్లో ఇషాన్‌కిషన్, హార్దిక్ పాండ్యా అసాధారణ ఇన్నింగ్స్ ఆడారు. టాపార్డర్ దారుణంగా విఫలం అయింది. ఈమ్యాచ్‌లో రోహిత్,గిల్, కోహ్లీ, శ్రేయస్ అయ్యర్లు నేపాల్‌పై చెలరేగే ఛాన్స్‌ఉంది. బౌలింగ్‌లో శార్దూల్ ప్లేస్‌లో షమీని ఆడించవచ్చు. బ్యాటింగ్‌కోసమని ఠాకూర్‌ను తెస్తే తొలి మ్యాచ్‌లో తీవ్రంగా నిరాశకుగురిచేసాడు. స్పెషలిస్టు స్పిన్నర్‌గాకుల్దీప్‌యాదవ్ బరిలో ఉంటాడు. తోడుగా ఆల్‌రౌండర్ రవీంద్రజడేజా స్పిన్‌బాధ్యతలు పంచుకుంటాడు. మార్పులు లేకుంటే తుదిజట్టులో రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, ఇషాన్‌కిషన్, హార్దిక్ పాండ్యా, రవీంద్రజడేజా, శార్దూల్‌ఠాకూర్/మహ్మద్‌షమీ, కుల్దీప్‌యాదవ్, జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్‌సిరాజ్‌లు ఉంటారు.

# జింబాబ్వే దిగ్గజం హీత్‌స్ట్రీక్ కన్నుమూత




**హరారే:** జింబాబ్వే క్రికెట్ దిగ్గజం హీత్‌స్ట్రీక్ కన్నుమూసాడు. 49 ఏళ్లస్ట్రీక్ క్యాన్సర్‌తోపోరాడుతూ ఆదివారం వేకువజామున తుదిస్వాస విడిచాడని ఆతడి కుటుంబసభ్యులు తెలిపారు. ఫ్లవర్ సోదరులతోపాటు జింబాబ్వే క్రికెట్‌ను ఉన్నతస్థాయికిచ ఏర్పడంలో హీత్‌స్ట్రీక్ కీలకపాత్రపోషించాడు. ఆల్‌రౌండర్‌గా జింబాబ్వే జట్టుకు వన్నెతెచ్చాడు.

జింబాబ్వే తరపున 1993నుంచి 2005 వరకూ 65 టెస్టులు, 189 వన్డేలు ఆడాడు. కెప్టెన్‌గా కూడా పనిచేసిన స్ట్రీక్ రెండు ఫార్మాట్లలోను 4933 పరుగులు, 455 వికెట్లుతీసాడు. ఇప్పటికీ జింబాబ్వే తరపున టెస్టుల్లో వెయ్యిపరుగులు, 100 వికెట్లు, టెస్టుల్లో రెండువేల పరుగులు 200కిపైగా వికెట్లు తీసిన ఆటగాడిగా రికార్డు ఉంది. ఆటగాడిగానేకాకుండా 2016 నుంచి 2018వరకూ జింబాబ్వేతోపాటు దేశవాళీ లీగ్‌లలోని జట్లకు కోచ్‌గాకూడా కొనసాగాడు. బంగ్లాదేశ్‌క్రికెట్ జట్టుకు బౌలింగ్ కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తించాడు.

# బిజినెస్ టైకూన్, ఫోర్బ్స్ బిలియనీర్ కన్నుమూత

**లండన్, సెప్టెంబరు 3:** ప్రముఖ వ్యాపారవేత్త, బిలియనీర్, ఫుల్‌హామ్ ఫుట్‌బాల్ క్లబ్ మాజీ యజమాని హమ్మద్ అల్ ఫయెద్ (94) ఇక లేరు. ప్రిన్సెస్ దయానాతో ప్రిన్సెస్ దయానాతో కారు ప్రమాదంలో మరణించిన డోడి అల్ ఫయెద్ పెద్ద కుమారుడు. హారోడ్స్ మాజీ ఓనర్



అయిన ఫయెద్ మరణాన్ని ఆయన కుటుంబ సభ్యులు ధృవీకరించారు. అటు బ్రిటన్‌లోని ఫుల్‌హామ్ ఫుట్‌బాల్ క్లబ్ కూడా ఒక ప్రకటన ధృవీకరించింది. సామాన్య జీవితం నుంచి బిజినెస్ టైకూన్‌గా ఎదిగినా అతని మరణంపై పలువురి సంతాపం ప్రకటించారు. అతని మరణంతో ఒక శకం ముగిసిందనీ, బ్రిటీష్ఫుట్‌బాల్, వ్యాపారం, దాతృత్వం కార్యక్రమాల్లో ఆయన చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందంటూ ఆయనకు నివాళులు అర్పించారు. 1929 జనవరిలో ఈజిప్టులోని అలెగ్జాండ్రియాలో జన్మించాడు. వీధుల్లో ఫిజీ డ్రింక్స్ అమ్మకాలతో మొదలైన అల్-ఫయేద్ కరియర్ కుట్టు యంత్రాల విక్రయదారుడిగాను, ఆ తర్వాత రియల్ ఎస్టేట్, షిప్పింగ్ తదితర వ్యాపారాల్లో మధ్య ప్రాచ్య, ఐరోపాలలో దిగ్గజ పారిశ్రామిక వేత్త, అంతర్జాతీయ ఆయుధ వ్యాపారి అద్నాన్ ఖషోగ్గి సోదరి సమీరా ఖషోగ్గిని వివాహం చేసుకున్నాడు. 1960ల మధ్యలో బ్రూనై సుల్తాన్‌కు సలహాదారు అయ్యాడు. 1958లో ఇటలీలోని జెనోవాకు, ఆ తర్వాత 1970లలో యుకెకు వెళ్లాడు. కానీ బ్రిటిష్ పౌరసత్వం పొందాలనే అల్ ఫయెద్ దీర్ఘకాల ఆకాంక్ష నెరవేరలేదు. పారిస్‌లోని రిట్జ్ హోటల్, లండన్‌లోని హారోడ్స్ డిపార్ట్‌మెంట్ స్టోర్‌తో సహా తన కెరీర్‌లో అనేక ప్రతిష్టాత్మక హోల్డింగ్‌లను సంపాదించి ఈజిప్షియన్ వ్యాపారవేత్తగా రాణించాడు. 1972లో అతను దుబాయ్‌లో మెరైన్ రిపేర్ యార్డ్ ఇంటర్నేషనల్ మెరైన్ సర్వీసెస్‌ని, స్వంత షిప్పింగ్ కంపెనీ అయిన జెనీవాకోను స్థాపించాడు. గొప్ప పరోపకారి కూడా. ముఖ్యంగా పేద, అనారోగ్యంతో ఉన్న పిల్లలపై ఎక్కువగా కృషి చేశాడు. అలాగే 1987లో వెనకబడిన యువకుల జీవితాలను మెరుగుపరిచే లక్ష్యంతో అల్ ఫయెద్ చారిటబుల్ ఫౌండేషన్‌ను స్థాపించాడు. ఫోర్బ్స్ ప్రపంచ బిలియనీర్ల జాబితా ప్రకారం, నవంబర్ 2022లో ఫాయెద్ విలువ 1.9 బిలియన్ డాలర్లుగా ఉంది. అల్ ఫయెద్ కుమారుడు డోడి, వేల్స్ యువరాణి దయానా 1997లో కారు ప్రమాదంలో మరణించడంతో ఆయన జీవితంలో పెద్ద విషాదాన్ని నింపింది. వీరి ఆకస్మిక మరణం రాజకుటుంబం ఉందని ఆరోపించాడు. దీనికోసం పెద్ద న్యాయపోరాటమేచేశాడు. అలాగే దయానా, డోడీకి హారోడ్స్‌లో 1998లో రెండు స్మారక చిహ్నాలను ఏర్పాటు చేశాడు. దయానా, డోడీల ఫోటోలతో పిరమిడ్-ఆకారంలో ఒక కట్టడాన్ని నిర్మించాడు. ఇందులో వారి ఆఖరి డిన్నర్ లోని వైన్ గ్లాస్, యువరాణి కోసం తన కొడుకు కొనుగోలు చేసినట్లు పేర్కొన్న ఉంగరంతో దీన్ని ఏర్పాటుచేశాడు. అంతేకాకుండా హారోడ్స్ పైకప్పు పై ఉన్న గాజు సమాధిలో తన మృత దేహాన్ని ప్రదర్శనకు ఉంచాలని కోరుకున్నాడు.

# ఐపిఒకు జుపిటర్ హాస్పిటల్స్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** మల్టీస్పెషాలిటీ ఆసుపత్రుల నిర్వహణ సంస్థ జుపిటర్ లైఫ్‌లైన్ హాస్పిటల్స్ సెప్టెంబరు 6న ఐపిఒకి రానుంది. షేర్ల సబ్‌స్క్రిప్షన్ ప్రక్రియ 8న ముగుస్తుంది. యాంకర్ ఇన్వెస్టర్లకు ఒక రోజు ముందే షేర్లు అందుబాటులో ఉంటాయి. ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.695-735గా నిర్ణయించినట్లు శుక్రవారం ప్రకటించింది. గరిష్ట ధర వద్ద రూ.869 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఐపిఒలో జుపిటల్ హాస్పిటల్స్ రూ.542 కోట్ల విలువ చేసే తాజా షేర్లను విక్రయించనుంది. మరో 44.5 లక్షల ఈక్విటీ షేర్లను ప్రమోటర్ గ్రూప్ సంస్థలు ఆఫర్ ఫర్ సేల్ కింద ఐపిఒలో ఉంచుతున్నాయి. ఈ పబ్లిక్ ఇష్యూ ద్వారా సమీకరించిన నిధులను రుణభారాన్ని తగ్గించుకోవడంతో పాటు సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగిస్తామని కంపెనీ తెలిపింది. ఐపిఒలో పాల్గొనాలనుకునేవారు కనీసం 20 షేర్లకు బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఐసిఐసిఐ సెక్యూరిటీస్, ఎడెల్వీస్ ఫైనాన్షియల్ సర్వీసెస్, జెఎం ఫైనాన్షియల్ ఈ ఐపిఒకి లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. జుపిటర్ లైఫ్‌లైన్ 'జుపిటర్' పేరిట ఠాణె, పుణె, ఇందౌర్‌లో హాస్పిటల్‌లు నిర్వహిస్తోంది. 2022 డిసెంబరు నాటికి 1,194 పడకల సామర్థ్యం ఉంది. తాజాగా 500 పడకల సామర్థ్యంతో మహారాష్ట్రలోని డొంబివిలీలో మరో మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ నిర్మిస్తోంది. ఏప్రిల్‌లో దీని నిర్మాణం ప్రారంభమైంది. 2020-21లో ఈ సంస్థ నష్టాలు నమోదుచేసింది. 2021-22 నాటికి రూ.51.13కోట్ల లాభాల్లోకి పెరిగింది. ఆదాయం 51శాతం పెరిగిరూ.733.12 కోట్లకు చేరింది. 2022 డిసెంబరు 31తో ముగిసిన తొమ్మిది నెలల వ్యవధిలో పన్నుల తర్వాతలాభం రూ.57.15 కోట్లుగా నమోదైంది. ఆదాయం రూ.650.24 కోట్లకు చేరింది.



# ఆఫీస్ స్పేస్‌కు భారీ డిమాండ్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** ఈ యేడాది దేశంలోని ఆరు ప్రధాన నగరాలలో 4నుంచి 4.5 కోట్ల చదరపు అడుగుల కార్యాలయ స్థల లావాదేవీలు జరుగుతాయని ఒక నివేదిక అంచనా



వేసింది. స్థిరమైన ఆర్థిక దృక్పథంతో పాటు అమెరికా, యుకె, యూరప్ దేశాలకు ప్రధాన వ్యాపార వనరు ఇండియా కావడంతో ఇక్కడి ఆఫీసు స్పేస్‌పై సానుకూల ప్రభావం ఉంటుందని తెలిపింది. మరోవైపు రెపోరేట్లు స్థిరమైన దశలోకి చేరుకున్నప్పటికీ జిఎస్‌టి వసూళ్లు, తయారీ, సేవా రంగాలు, ఈక్విటీ మార్కెట్ల వేగంతో ఈ వృద్ధి అవకాశాలున్నాయని కూడా నివేదిక వెల్లడించింది. ఆరు నగరాలలో ఈ యేడాది మొదటి త్రైమాసికంలో 1.01 కోట్ల చదరపు అడుగుల స్థూల ఆఫీసు స్పేస్ లావాదేవీలు జరిగాయి. రెండో త్రైమాసికం నాటికి 46శాతం వృద్ధి రేటుతో 1.46 కోట్ల చదరపు అడుగుల లీజు కార్యకలాపాలు జరిగాయి. ఈ యేడాది మొదటి త్రైమాసికంలోని ఆఫీసు స్పేస్ లావాదేవీలలో టెక్నాలజీ రంగం వాటా 24శాతంగా ఉండగా, 18శాతం ఫ్లెక్సిబుల్ స్పేస్, 17శాతం ఇంజినీరింగ్, తయారీ రంగం వాటాలున్నాయి. రెండవ త్రైమాసికం నాటికి టెక్నాలజీ, బిఎఫ్ఎస్ఐ రంగాలు 5శాతం వృద్ధిని సాధించాయి. ఇంజినీరింగ్, తయారీ రంగాలు మొదటి త్రైమాసికంతో పోలిస్తే రెండు రెట్లు పెరిగాయి. కీలక రంగాలలో ఆరోగ్యకరమైన వృద్ధి, లీజుదారులకు విశ్వాసం పెరగడం వంటి కారణంగా ఈ వృద్ధి కొనసాగే అవకాశం ఉంది.

# ఐడిబిఐ బ్యాంకు వాటా విక్రయానికి కసరత్తులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** ప్రభుత్వ రంగ ఐడిబిఐ బ్యాంకు లో మెజారిటీ వాటాను విక్రయించే ప్రక్రియ ఎట్టకేలకు ప్రభుత్వం ప్రారంభించింది. అసెట్ వాల్యూయర్ నియామకానికి బిడ్‌లను ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించింది. బ్యాంకు ఆస్తులను మూల్యాంకనం చేసేందుకు, విక్రయ ప్రక్రియ ముగిసే వరకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు ఈ అసెట్ వాల్యూయర్ బాధ్యత వహిస్తారు. ఈ ప్రక్రియ కోసం బిడ్ వేసేందుకు అక్టోబరు 9వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్‌మెంట్ ఈ వ్యూహాత్మక విక్రయ ప్రక్రియను పర్యవేక్షిస్తున్న విషయం విదితమే. ఐడిబిఐ బ్యాంకులో ప్రభుత్వానికి 49.24శాతం, ఎల్ఐసికి 45.48శాతం వాటాలున్నాయి. ప్రైవేటీకరణలో భాగంగా 30.48శాతం, ఎల్ఐసికి చెందిన 30.24శాతం వాటాను విక్రయించనున్నారు. అలాగే యాజమాన్య హక్కులను కూడా బదిలీ చేయనున్నారు.





## వాణిజ్యం

# అమెరికాను పట్టించుకోని భారత్ టెక్కీలు!

**వాషింగ్టన్, సెప్టెంబరు 3:** భారత్ నుంచి వలస వెళ్లే వారి సంఖ్య యేటా పెరుగుతోంది. వారిలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు పెద్ద మొత్తంలో ఉంటారు. గతంలో ఎక్కువగా అమెరికాకు వెళ్లి సెటిల్ అయ్యేవారు. కానీ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఇప్పుడు టెక్కీల ఆలోచనా ధోరణిలో మార్పువచ్చింది. అగ్రరాజ్యం అమెరికా ను కాదని మరో దేశానికి మకాం మార్చేందుకు ఇండియన్స్ ప్రయత్నిస్తున్నారు. ఉన్నత చదువులు, ఐటి ఉద్యోగాల కోసం ఎక్కువ మంది భారతీయులు అమెరికా, ఆస్ట్రేలియా, యుకే వంటి దేశాలకు వలస వెళ్తుంటారు. ఈ మధ్యకాలంలో కెనడాకువెళ్తున్న ఇండియన్స్ సంఖ్య పెరుగుతున్నట్లు పలు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ముఖ్యంగా టెక్కీలకు కెనడా స్వర్గ ధామంగా మారుతున్నట్లు పేర్కొంటున్నాయి. గత యేడాది కాలంగా 15వేల మంది కంటే ఎక్కువ మంది భారత ఐటి నిపుణులు కెనడాకు వలస వెళ్లినట్లుకూడా గణాంకాలు చెబుతున్నాయి. ఇక మొత్తం విదేశాలకు వెళ్లిన వారి సంఖ్య అయితే 32 వేలకుపైమాటే. కెనడాలో పెద్ద మొత్తంలో టెక్ కంపెనీలు విస్తరిస్తుండగా, ఐటి ఉద్యోగులకు భారీగా జీతాలు ఆఫర్ చేస్తున్నాయి. దేశీయ ఐటి రంగం మంచి వృద్ధితో దూసుకుపోతుండడంతో ఇక్కడ టెక్ పరిశ్రమలో నిపుణులకు కొరత లేదు. ఈ నైపుణ్యాన్ని మెచ్చిన పలు కంట్రీస్, తమ దేశానికి రారమ్మంటూ గ్రీన్ కార్పెట్ పరిచి మరీ





ఆహ్వానం పలుకుతున్నాయి. మంచి జీతంతో పాటు లగ్జరీ లైఫ్ మీద ఆశతో టెక్కీలు కూడా ఆ దిశగా ఆసక్తి చూపిస్తున్నారు.

# ల్యాప్‌టాప్, కంప్యూటర్ దిగుమతులపై కేంద్రం సడలింపులు!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** ల్యాప్‌టాప్, కంప్యూటర్ దిగుమతుల విషయంలో వాణిజ్య మంత్రిత్వ శాఖ ఒక అడుగు ముందుకేసింది. దిగుమతిదారులకు లైసెన్సులను సజావుగా అందించడానికి కావాల్సిన ప్రమాణాల రూపకల్పనలో డైరెక్టరేట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డిజిఎఫ్‌టి) నిమగ్నమైంది. ల్యాప్‌టాప్, కంప్యూటర్లపై ప్రభుత్వం దిగుమతి ఆంక్షలు విధించడంతో దిగుమతిదారులు నవంబర్ 1 నుంచి డిజిఎఫ్‌టి నుంచి లైసెన్స్ పొందాల్సి ఉంటుంది. తయారీ కంపెనీ గత పనితీరును ప్రామాణికంగా తీసుకుని గతంలో లైసెన్సు జారీచేసే వారు. దిగుమతుల ఆంక్షల కారణంగా భారత్‌కు ఉత్పత్తులు ఎక్కడి నుంచి వస్తున్నాయనే అంశంపై నిశితంగా నిఘా ఉంచేందుకు దోహదపడతాయి. భవిష్యత్ వృద్ధి ఆశయాల కోసం ఎలక్ట్రానిక్స్ తయారీని కీలక ప్రాధాన్యతగా భారత్ గుర్తించింది. చైనా వెలుపల తమ కార్యకలాపాలను విస్తరించాలని యోచిస్తున్న ప్రపంచ దిగ్గజ కంపెనీల నుంచి పెట్టుబడులను ఆకర్షించాలని భావిస్తున్న తరుణంలో ఈ నిర్ణయం దేశీయ తయారీని ప్రోత్సహిస్తుంది. ల్యాప్‌టాప్‌లు, పిసిలు, సర్వర్స్ తయారీ కోసం ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాల పథకం కింద ఫాక్స్‌కాన్ గ్రూప్, హెచ్‌పి, డెల్, లెనోవోతో సహా



38 కంపెనీలు దరఖాస్తు చేసుకున్నాయి. భారత్‌లో ఐటి హార్డ్‌వేర్ ఉత్పత్తుల దిగుమతుల విలువ 2022-23లో 8.8 బిలియన్ డాలర్లు. ఇందులో పిసిలు/ల్యాప్‌టాప్‌ల వాటా 5.3 బిలియన్ డాలర్లుగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా పిసిలు/ల్యాప్‌టాప్‌ల ఎగుమతులు 163 బిలియన్ డాలర్లు. ఇందులో చైనా ఏకంగా 81శాతం వాటా దక్కించుకుంది. లెనోవో, ఆపిల్, డెల్, హెచ్‌పి అత్యధికంగా చైనాలో తయారు చేస్తున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.